

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-8-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 205, పేజీలు : 10+4 వెల : 6.50



ఢిల్లీ ఎయిమ్స్ ఉద్యోగులపై మనీలాండరింగ్ కేసు 5లో

సిసోడియాపై బిగుస్తున్న ఇడి ఉచ్చు 7లో


# రాజాసింగ్ అరెస్టు

## బెయిలుపై విడుదల



మంగళవారం హైదరాబాద్‌లో రాజాసింగ్‌ను అరెస్టు చేస్తున్న పోలీసులు

### నాంపల్లి కోర్టులో నాటకీయ పరిణామాలు

### సిఆర్‌పిసి 41 సెక్షన్‌పై సుదీర్ఘ వాదనల అనంతరం బెయిలు మంజూరు

### వివాదానికి దారితీసిన గోషామహల్ ఎమ్మెల్యే వ్యాఖ్యలు

### మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు

### మజ్లిస్ కార్యకర్తల ఆందోళనలు... పాతబస్తీలో తీవ్ర ఉద్రిక్తత

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలపై నగరంలోని గోషామహల్ బిజెపి ఎంఎల్‌ఎ రాజాసింగ్‌ను పోలీ సులు మంగళవారం ఉదయం నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేయగా అనంతరం నాంపల్లి కోర్టులో అంతకుమించి చోటుచేసుకున్న పరిణామాల తరువాత బెయిలుపై విడుదలయ్యారు. మహమ్మద్ ప్రవక్తపై రాజాసింగ్ చేసినట్లుగా వున్న వ్యాఖ్యలు సోమవారం ≫2

## రాజాసింగ్‌పై సస్పెన్షన్ వేటు

### షోకాజ్ జారీ చేసిన బిజెపి

**హైదరాబాద్, ఆగస్టు 23 ప్రభాతవార్త:** హైదరాబాద్ నగరానికి చెందిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై అధిష్టానం వేటు వేసింది. రాజాసింగ్‌కు ఊహించని దెబ్బ తగిలింది. భారతీయ జనత పార్టీ ఆయన్ను పార్టీ నుంచి సస్పెండ్ ≫2



మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో బండిసంజయ్ పాదయాత్రను అడ్డుకుని అరెస్టు చేస్తున్న పోలీసులు

## పోలీసుల అదుపులో బండి సంజయ్

### పాదయాత్రను భగ్నం చేసిన పోలీసులు

### కరీంనగర్ నివాసానికి తరలింపు

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు23, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ మాఫియాతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సంబంధాలు ఉన్నాయనే ఆరోపణలు రావడంతో ఆమె అవినీతికి పాల్పడుతున్నదని కవితను అరెస్టు చేయాలని డిమాండ్‌చేస్తూ బీజేపీ కార్యకర్తలు సోమవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత ఇంటిముందు ధర్నాచేశారు. ఈ క్రమంలో పోలీసులు వారిని చితకబాది 26మంది బీజేపీ కార్యకర్తలపై హత్యాప్రయత్నం కేసునమోదు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ కవితపై తగువిచారణ జరిపి అరెస్టుచేయాలని డిమాండ్‌చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండిసంజయ్‌కుమార్ మంగళవారం ≫2

## 'ఫీనిక్స్'లో ఐటి సోదాలు

### 30కి పైగా బృందాలు ఏకకాలంలో దాడులు

### దాదాపు రూ.150 కోట్లు అకౌంట్లలో తేడా వచ్చినట్లు సమాచారం!




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** హైదరాబాద్‌లోని ఫీనిక్స్ రియల్ ఎస్టేట్ గ్రూపు సంస్థ కార్యాలయాలపై ఆదాయ పన్ను శాఖ అధికారులు దాడులు చేశారు. ఆదాయపు పన్ను చెల్లింపుల్లో తేడా ఉందన్న ఆరోపణలపై జూబ్లీహిల్స్ రోడ్ నెం.45లోని సంస్థ ప్రధాన కార్యాలయాల్లో సోదాలు చేపట్టారు. మాదాపూర్‌లోని ఫీనిక్స్ ఐటీ సెజ్‌లోనూ, మూసాపేటలోనూ సోదాలు కొనసాగాయి. దీంతో పాటు నగరంలోని గ్రూపు కార్యాలయాలు, డైరెక్టర్ ఇళ్లలోనూ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ముంబాయికి చెందిన ఐటీ అధికారులు 30కి పైగా బృందాలుగా ఏర్పడి సోదాల్లో పాల్గొన్నట్లు సమాచారం. దాదాపు 20 చోట్ల సోదాలు చేసినట్లు సమాచారం. సంస్థ ఆదాయం, పన్ను చెల్లింపుల్లో వ్యత్యాసం ఉన్నట్లు ఐటీ అధికారులు గుర్తించారు. కాగా, ఫీనిక్స్ సంస్థ హైదరాబాద్ కేంద్రంగా వెంచర్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. హైదరాబాద్‌లో పలు చోట్ల ఏకకాలంలో ఐటీ అధికారులు సోదాలు చేశారు. దాదాపుగా రూ.150కోట్లు అక్కౌంట్స్‌లో తేడా వచ్చినట్లు సమాచారం.

## బాసర ట్రిపుల్‌ఐటిలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

### అందుబాటులో లేని అంబులెన్స్

### నిర్వహణలోపం వల్లే విద్యార్థి మృతి!



సురేష్ (ఫైల్)

**ప్రభాతవార్త బ్యూరో,ఉమ్మడి ఆదిలాబాద్:** నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో మరో దారునం జరిగింది. మంగళవారం నిజామాబాద్ జిల్లా డిచ్పల్లికి చెందిన సివిల్ ఇంజనీయర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తున్న రాథోడ్ సురేష్ (18) అనే విద్యార్థి హాస్టల్‌లోని గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆతన్మత్య చేసుకున్నాడు. మధ్యాహ్నం సమయంలో తోటి విద్యార్థులు హాస్టల్ గదికి వెళ్లగా సురేష్ విగత జీవిగా ఫ్యాన్‌కు వేలాడుతూ కన్పించాడు. ఆయన స్నేహితులు వెంటనే ట్రిపుల్ ఐటీ అధికారులకు సమాచారం అందించారు. అయినప్పటికి దాదపాఉ గంటన్నర వరకు ఎవరు కూడా అక్కడి రాలేదు. క్యాంపస్‌లో అంబులెన్స్ కూడా అందుబాటులో లేదు. ఈ సమాచారం అప్పటికే వర్సిటిలో దావలంలా వ్యాపించడంతో విద్యార్థులందరూ హాస్టల్ గదికి తరలివచ్చారు. ఆలస్యంగా సమాచారం తెలుసుకున్న పోలీసులు హాస్టల్‌కు చేరుకొని విగత జీవిగా పడి ఉన్న సురేష్‌ను క్యాంపస్‌లోని హాస్పిటల్‌కు తరలించారు. అయితే పరిస్థితి విషమించిన సంగతి తెలుసుకున్న ఆసుపత్రి సిబ్బంది వెంటనే భైంసా హాస్పటల్, అప్పటికే క్యాంపస్‌లో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆఫీసర్ల తీరు, నిర్లక్ష్య ధోరణికి పోలీసుల ≫2

## కెసిఆర్‌ది కక్ష సాధింపు



### ప్రజాసంగ్రామయాత్రను అడ్డుకోవడం అక్రమం

### గవర్నర్‌కు బిజెపి నేతల విజ్ఞాపన పత్రం

### సంజయ్ యాత్రకొనసాగేట్లు చేయాలని వినతి

7లో

## 33 జిల్లా కోర్టుల్లో పరువు నష్టం దావా

### బిజెపి నేతలపై కేసులు వేసిన కవిత



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** ఢిల్లీలిక్కర్ స్కామ్ ఇప్పుడు తెలంగాణ రాజకీయాలను ఊపేస్తోంది. ఈ స్కామ్ దెబ్బకు మునుగోడు ఎన్నికల అంశం కూడా పక్కకు పోయింది. పశ్చిమ ఢిల్లీ బిజెపి ఎంపీ పర్వేశ్ సాహిబ్ సింగ్ శర్మ, మాజీ ఎమ్మెల్యే మజుందార్ సింగ్ కెసిఆర్ కుటుంబంపై చేసిన ఆరోపణలు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ ఆరోపణలపై కవిత సీరియస్ అయ్యారు. తనపై ఆరోపణలు చేసిన బిజెపి నేతలపై టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత పరువు నష్టం దావా వేశారు. తెలంగాణలోని 33 జిల్లా కోర్టులలో ఆమె పరువు నష్టం దావా వేశారు. ఢిల్లీ బిజెపి ఎంపీ పర్వేశ్ వర్మ, మాజీ ఎమ్మెల్యే మజుంరా్ సిస్రా చేసిన ఆరోపణలపై కవిత సీరియస్ అయ్యారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కు,తనకు ≫2





E-book today at www.marutisuzuki.com or visit your nearest Maruti Suzuki dealership. | Maruti Suzuki vehicles are now available under CSD & CPC* | For bulk order, mail at: nishant.vijayvergia@maruti.co.in.

AUTHORISED DEALERS: TELANGANA STATE: ADARSHA: (KARIMNAGAR) CALL: 9133308022, (WARANGAL) CALL: 7799790501. VARUN: (NIZAMBAD) CALL: 8462236236, (KARIMNAGAR) CALL: 0878- 2950555. PAVAN: (NALGONDA) CALL: 8790902131. SRI JAYARAMA: (MEHABUBNAGAR) CALL: 8096998841. WIN MOTORS: (WARANGAL) CALL: 8688828002. E-OUTLETS: ADARSHA: (MANCHERIAL) CALL: 8886006633, (NIRMAL) CALL: 9133307720, (JAGITYAL) CALL: 8886776633, (GODAVARIKHANI) CALL: 8886556633, (ADILABAD) CALL: 7799784536, (JANGAON) CALL: 8886256633, (SIDDIPET) CALL: 9581656633. VARUN: (KAMAREDDY) CALL: 9966111132, (ARMUR) CALL: 9052022990, (KOTTAGUDEM) CALL: 9885260333. PAVAN: (MIRYALAGUDA) CALL: 8790902154, (KODADA) CALL: 8790902135. SRI JAYARAMA: (SHADNAGAR) CALL: 8096998841, (WANAPARTHY) CALL: 8096998841. MITHRA AUTO: (KHAMMAM) CALL: 8886063524. SAI SERVICE: (ZAHEERABAD) CALL: 7331168888. HYDERABAD: ADARSHA: (ATTAPUR) CALL: 8897973366, (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157, (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 8100823456. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 040-44607676, (BANJARA HILLS) CALL: 040-44887676, (KUKATPALLY) CALL: 040-44587676, (VANASTHALIPURAM) CALL: 040-24029979, (GACHIBOWLI) CALL: 040-49497676. RKS: (SOMAJIGUDA) CALL: 9848898488, (MALAKPET) CALL: 9848898488, (SECUNDERABAD) CALL: 9848898488, (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444, (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888, (MIYAPUR) CALL: 7331168888. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

**Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on S.Presso (MT Petrol- V & V+ variants only). ^Gold coin offer up to ₹5000 is Applicable on select Models/ variants of S.Presso and value of coin may vary depending on variant. Gold coin offer is valid on Invoicing till 31st August 2022. ***Terms & Conditions apply. Finance scheme details mentioned in the Advertisement are at the sole discretion of the financier and terms and conditions as specified by the financier shall apply. Credit at the sole discretion of the bank. ^^Up to 100% on-road funding is provided by select financiers only. The terms and conditions are subject to change without any prior notice. Accessories and features shown in the pictures may not be a part of the standard equipment and may vary according to the variant. #As certified by Test Agency Under Rule 115 (G) of CMVR 1989. (CMVR is an Acronym for Central Motor Vehicles rules, 1989). Mileage Mentioned is for VXI(O) AGS & VXI+(O) AGS. *For details on functioning of safety features, including airbags, kindly refer to the owner's manual. Creative Visualization. The black glass is the vehicle is due to the lightning effect. Images used are for illustration purposes only. Colors shown may vary from actual body colors due to printing on paper. All offers are brought to you by Maruti Suzuki dealers only. Offers may vary from variant to variant. All offers shown are valid for limited period & for limited stock only. For more details, please contact your nearest ARENA dealership. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. Above offer is valid till 31st August 2022.

# రాజాసింగ్ అరెస్టు

≫ రాత్రి యూట్యూబ్‌లో ప్రసారం కావడం, వెనువెంటనే మజ్లిస్ శ్రే ణులు ఆందోళనకు దిగడం, దీని తరువాత ఆయనపై పోలీసులు వేగంగా పలుచోట్ల కేసులు నమోదు చేసి అరెస్టు చేసినా ఎంఎల్‌ఏగా వున్న వ్యక్తిని సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారన్న డిఫెన్స్ న్యాయవాదుల వాదనలతో ఏకీభవించిన న్యాయమూర్తి రాత్రి ఏడు గంటల సమయంలో రిమాండు రిపో ర్టును తిరస్కరిస్తూ ఎంఎల్ఏకు బెయిలు మంజూరు చేశారు. కాగా నేపథ్యంలో హైదరాబాద్‌లోని పాతబస్తీ సహా పలుచోట్ల ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనగా ముందు జా గ్రత్త చర్యగా పోలీసులు కీలక ప్రాంతాలలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

నిత్యం వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో వుండే హైదరాబాద్‌లోని గోషామహల్ నియోజకవర్గం బిజెపి ఎంఎల్ఏ రాజాసింగ్ ఈసారి మహమ్మద్ ప్రవక్తపై అను చిత వ్యాఖ్యలు చేసినట్లు యూట్యూబ్‌లో వచ్చిన వీడియో దేశ వ్యాప్తంగా కలకలం రేపింది. ఇప్పటికే అనేకసార్లు అనేక అంశాలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి పోలీసు కేసుల్లో ఇరుక్కున రాజాసింగ్ ఇటీవల శిల్పారామంలో జరిగిన మునవర్ పారుఖీ కామెడి షోను రద్దు చేయాలని కోరడం తెలిసిందే. అయితే దీనికి పోలీసులు అనుమ తించడంతో పాటు రాజాసింగ్‌ను ముందస్తు అరెస్టు చేయడం విదితమే. దీని తరువాత మునవర్ పారుఖీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజాసింగ్ తాను మరింత పదు నైన వ్యాఖ్యలు చేస్తానని ప్రకటించారు. అయితే ఈ వ్యాఖ్యలు సాదాసీదాగా వుంటాయని పోలీసులు భావించారు. అయితే రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తను కించపరుస్తూ అనుచితంగా వ్యాఖ్యలు చేసినట్లుగా సోమవారం రాత్రి యూట్యూబ్‌లో ప్రసారం కావడంతో హైదరాబాద్‌లో పరిస్థితులు ఒక్కసారిగా వేడెక్కాయి. యూట్యూబ్‌లో వచ్చిన వీడియో వైరల్‌గా మారడంతో పాతబస్తీలో సోమవారం రాత్రి నుంచి ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మంగళవారం ఉదయం దీనిపై మజ్లిస్ శ్రేణులు ఆ ందోళనకు దిగాయి, బషీర్‌బాగ్‌లోని సిటీ పోలీసు కమిషనరేట్ కార్యాలయం ఎదుట కొద్దిసేపు బైఠాయించగా ఇదే సమయంలో ఆ పార్టీ నేతలు నగరంలోని పలు పోలీ సు స్టేషన్లలో రాజాసింగ్‌పై ఫిర్యాదు చేశాయి. ఈ ఫిర్యాదుల నేపథ్యంలో రాజాసింగ్‌పై ఐపిసి 153 (ఎ), 295, 505, 506 సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. దీ ని తరువాత రాజాసింగ్‌ను మంగల్‌హాట్‌లోని ఆయన ఇంట్లో పోలీసులు అరెస్టు చేశారు. ఇదే సమయంలో రాజాసింగ్ అరెస్టును అడ్డుకునేందుకు ఆయన అనుచరులు ప్ర యత్నించగా పోలీసులు వారిని చెదరగొట్టి నేరుగా బొల్లారం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఓవైపు రాజాసింగ్‌ను పోలీసులు అరెస్టు చేసిన పోలీసు స్టేషన్‌కు తరలించిన సమయంలోనే మరోవైపు మజ్లిస్ పార్టీ పాతబస్తీతో పాటు పశ్చిమ మండల పరిధిలోని కొన్నిచోట్ల ఆందోళనకు దిగి దుకాణాలు, వ్యాపార సంస్థలను మూయించాయి. దీ ంతో ఆ ప్రాంతమంతా బంద్ వాతావరణం నెలకొంది. పలుచోట్ల రాజాసింగ్‌కు వ్యతిరేకంగా మజ్లిస్ శ్రేణులు ఆందోళనకు దిగడంతో పరిస్థితులు అదుపుతప్పకుండా పో లీసులు బందోబస్తు చేబట్టారు.

**భారీ భద్రత మధ్య నాంపల్లి కోర్టుకు తరలింపు...రాజాసింగ్‌కు బెయిలు మంజూరు**

ఇదిలావుండగా ఓవైపు రాజాసింగ్‌కు వ్యతిరేకంగా మజ్లిస్ శ్రేణులు ఆందోళన చేస్తుండగానే పోలీసులు భారీ భద్రత మధ్య ఎంఎల్ఏను సాయంత్రం ఐదు గంటల స మయంలో నాంపల్లి క్రిమినల్ కోర్టుకు తరలించారు. రాజాసింగ్‌ను కోర్టుకు తరలించే క్రమంలో, కోర్టు హాల్‌లో ప్రవేశ పెట్టిన సమయంలో కోర్టు ప్రాంగణంలో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఒక దశలో కోర్టు ప్రాంగణంలో రాజాసింగ్ అనుచరులు, మజ్లిస్ శ్రేణులు పోటాపోటీ నినాదాలు చేయడంతో వారిని చెదరగొట్టేందుకు పోలీసులు పలుమార్లు లాఠీఛార్జి చేయాల్సి వచ్చింది. అనంతరం భారీ భద్రత మధ్య రాజాసింగ్‌ను పోలీసులు కోర్టు హాల్‌లో ప్రవేశపెట్టగా ఈ కేసుపై పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో పాటు రాజాసింగ్ తరపు న్యాయవాదుల మధ్య తీవ్రంగా వాదోపవాదాలు జరిగాయి. రాజాసింగ్ మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వల్ల ఇరు వర్గాల మధ్య గొడవలు జరిగే వీలుండడంతో కేసులు నమోదు చేయాల్సి వచ్చిందని ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్ న్యాయమూర్తిని కోరారు.

అయితే ఈ వాదనలపై రాజాసింగ్ తరపు న్యాయవాదులు ఏకీభవించలేదు. తమ క్లయింట్ ఎలాంటి తప్పిదాలకు పాల్పడలేదని, ఇదంతా పోలీసుల కట్టుకథగా వారు అభివర్ణించారు. ఎంఎల్ఏగా వున్న వ్యక్తికి కనీసం సిఆర్‌పిసి 41 సెక్షన్ కింద నోటీసు ఇవ్వకుండా ఎలా అరెస్టు చేస్తారని రాజాసింగ్ తరపు న్యాయవాదులు ప్రశ్నించారు. పోలీసులు కచ్చితంగా నిబంధనలను అతిక్రమించి ప్రవర్తించారని వారు కోర్టుకు విన్నవించారు. పోలీసులు ముందుగా ఎలాంటి నోటీసులు ఇవ్వలేదని, ఇదే సమయంలో రాజాసింగ్ వాదనలు వినలేదని, తాను ఎలాంటి తప్పుచేయలేదని, ఎవరిని ఉద్దేశించి ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఆయన చెబుతున్నా పోలీసులు పట్టించుకోకుండా ఏకపక్షంగా అరెస్టు చేయడం చట్టాన్ని ఉల్లంఘించడమేనని వారు వాదించారు. ఇదే అంశంపై దాదాపు 45 నిమిషాల వరకు కోర్టులో ఇరువర్గాల మధ్య వాదనలు జరిగా యి. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి రాజాసింగ్‌కు రిమాండు విధించాలన్న పోలీసుల వాదనలను తోసిపుచ్చుతూ, రిమాండు రిపోర్టును కొట్టివేస్తూ ఆయనకు బెయిలు మంజూరు చేశారు. దీని తరువాత రాజాసింగ్ నాంపల్లి కోర్టు నుంచి తన అనుచరులతో కలిసి మంగల్‌హాట్‌లోని ఇంటికి చేరుకున్నారు. కాగా ఈ ఘటనల అ నంతరం రాజాసింగ్ ఇంటి వద్ద పోలీసులు మరింత భద్రతను పెంచారు. రాజాసింగ్‌కు ఇప్పటికే పోలీసు ఎస్కార్ట్ వున్నా అదనంగా మరింత భద్రతను పెంచారు.



మంగళవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో భేటీ అయిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ

## రాష్ట్రపతిని కలిసిన సోనియా గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** భారత నూతన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ మర్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన సోనియా రాష్ట్రపతితో భేటీ అయ్యారు. వీరు భేటీ అయిన అంశాన్ని రాష్ట్రపతిభవన్ తన అధికారిక ట్విట్టర్‌ద్వారా వెల్లడించింది. రాష్ట్రపతి తో సోనియా సమావేశం అయినట్లు వెల్లడించింది. అంతర్గత విభేదాలతో పార్టీ అట్టుడుకుతున్నవేళ రాష్ట్రపతిని సోనియా కలవడం చర్చనీయాంశం అయింది. ఇటీవలే హిమాచల్ స్టీరింగ్‌కమిటీ అధ్యక్షపదవికి ఆనంద్‌శర్మ రాజీనామా చేసారు. ఆయనకు నచ్చచెప్పేందుకు సీనియర్‌నాయకుడు రాజీవ్‌శుక్లాను కాం గ్రెస్ హైకమాండ్‌పంపించింది. ఆనంద్‌శర్మతో భేటీ అనంతరం సోనియాను కలిసేందుకు శుక్లా ఢిల్లీకి వెళ్లారు.

## రాష్ట్రంలో తాజా కేసులు 376

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు23:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 376 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,32,595 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 26,558మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,72,28,279మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,25,762మంది కోలుకోగా (99.18శాతం) మంగళవారం 406 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2722కు చేరింది.

## ఈటల రాజేందర్‌కు పితృవియోగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు23:** ఎమ్మెల్యే ఈటల రాజేందర్‌కు పితృవియోగం జరిగింది. ఈటల ఎల్లయ్య(104) హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మల్లయ్య భౌతిక కాయాన్ని బుధవారం ఉదయం హనుమకొండ జిల్లా కమలాపూర్‌లోని స్వగృహానికి తరలించనున్నారు. అక్కడే అంత్యక్రియలు జరగనున్నాయి.

## రాజాసింగ్‌పై సస్పెన్షన్ వేటు

≫ చేసింది. రాజాసింగ్ వ్యవహారశైలి పార్టీ నిబంధనలకు విరుద్ధంగా ఉందనే కారణంతోనే సస్పెండ్ చేస్తున్నట్లు బిజెపి హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించింది. సోమవారం రాత్రి మహమ్మద్ ప్రవక్తపై అభ్యంతకర వ్యాఖ్యలు చేశారు. ప్రవక్తను కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన బిజెపి ఎమ్మెల్యేలను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన కారులు సోమవాంం రాత్రి నగరంలో ముస్లింలు నిరసన తెలిపారు. సమాజం మనోభావాలను కించపరిచిన రాజాసింగ్ అరెస్టు చేయాలని, ఆందోళన కారులు డిమాండ్ చేశారు. మహమ్మద్ ప్రవక్తను కించపరిచేలా వ్యాఖ్యలు చేసినందుకు బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్‌పై మంగళవారం కేసుకూడా నమోదు అయింది.

మరోవైపు వివాదాస్పద వ్యాఖ్యలపై పార్టీ అధిష్టానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆయన చేసిన వ్యాఖ్యలు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని పార్టీ క్రమశిక్షణ సంఘం భావించింది. ఈ మేరకు రాజాసింగ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి సంబంధించిన రాజాసింగ్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి సంబంధించిన బాధ్యతల నుంచి రాజాసింగ్‌ను తక్షణమే తప్పిస్తున్నట్లు ప్రకటించింది. పార్టీ నుంచి ఎందుకు బహిస్కరించకూడదో 10 రోజల్లో సమాధానం చెప్పాలని షోకాజ్ నోటీసు జారీ చేసింది. వచ్చే నెల 2వ తేదిలోగా వివరణ ఇవ్వాలని కోరింది.



మంగళవారం బాసర ట్రిపుల్ ఐటి వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు

## ట్రిపుల్ఐటిలో ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య

≫ వైఖరికి నిరసనగా విద్యార్థులు నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. ఒక విద్యార్థి ప్రాణం పోయిన పట్టించుకునే వారు కరువయ్యారంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆఫీసర్ల తీరును ఎండగట్టారు. అక్కడికి చేరుకున్న పోలీస్ వాహనాన్ని కూడా విద్యార్థులు ఆగ్రహంతో ధ్వంసం చేశారు. ఆయనకు ఎలాంటి సమస్య లేవని, ఆత్మహత్యకు కారణాలు తెలియవంటూ వారు పేర్కొన్నారు. కాగా ఈ సంఘటనపై పోలీసులు మాత్రం మృతుడు సురేష్ వ్యక్తిగత కారాణాలతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు వెల్లడించారు. మృతుడి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నామని, పూర్తి ఆధారాలు సేకరించి ఆత్మహత్యకు స్పష్టమైన కారణాలు వెల్లడిస్తామని వారు తెలిపారు. కాగా సురేష్ ప్రాణాలతో ఉన్నాడంటూ క్యాంపస్‌లోని హాస్పిటల్ సిబ్బంది ఆయనకు సెలైన్ ఎంకించి భైంసాకు తరలించడం పట్ల విద్యార్థులు మండి పడ్డారు. అప్పటికే ప్రాణాలు కోల్పోయిన సురేష్‌కు ప్రాణం ఉన్నట్లుగా చిత్రీకరించి తామదరికి తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారంటూ విద్యార్థులు ఆరోపించారు. ట్రిపుల్ఐటి నిర్వాహణ లోపం కారణంగానే సురేష్ ఆత్మహత్యకు పాల్పడాల్సి న పరిస్థితులు ఏర్పడ్డాయంటు విద్యార్థులు ఆరోపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఆత్మహత్యకు గల కారణాలను మృతుడు సురేష్ సెల్‌ఫోన్ డాటా ద్వారా విచారించి వివరాలు వెల్లడిస్తామని అన్నారు.

## పోలీసుల అదుపులో బండి సంజయ్

≫ ఉదయం 10గంటలకు జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పామునూరు గ్రామశివారున గల తన విడిదివద్ద ధర్మదీక్ష చేయడానికి సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్ గ్రామంలో బండిసంజయ్‌కుమార్ ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకోడానికి స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి, వర్ధన్నపేట నియోజకవర్గాల నుంచి టీఆర్ఎస్ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈక్రమంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా ముందస్తుగా బండిసంజయ్‌కుమార్ విడిదివద్ద పోలీసులు భారీగా మోహరించారు. శాంతిభద్రతల దృష్ట్యా గొడవలు కాకుండా ఉండడానికి పోలీసు ఉన్నతాధికారులు బండిసం జయ్‌ని ధర్నా విరమించాలని కోరారు. ధర్మదీక్ష చేయడానికి బస్సు దిగుతున్న క్రమంలో సంజయ్‌కుమార్‌ను పోలీసులు అరెస్టు చేశారు. బండి సంజయ్ అరెస్టును నిరసిస్తూ పోలీసు జులుం నశించాలి, కేసీఆర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున బండి కాన్వాయ్‌కి అడ్డుపడ్డారు. ఈసంఘటనతో అరగంటపాటు ఉద్రిక్తత నెలకొంది. ఎట్టకేలకు తోపులాటలు, తోసివేతల మధ్య పోలీసులు బండిసంజయ్‌కుమార్‌ను అరెస్టుచేసి ధర్మదీక్షను భగ్నంచేశారు. అనంతరం బండిసంజయ్‌ని పోలీసులు సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌కు తరలించి అక్కడినుంచి కరీంనగర్‌లోని బండిసంజయ్ నివాసానికి తరలించి హౌజ్ అరెస్టు చేశారు.

**ప్రజాసంగ్రామయాత్రను ఆపే ప్రసక్తే లేదు**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** లిక్కర్ స్కాం వ్యవహారంలో ఎమ్మెల్సీ కవితపై వస్తున్న ఆరోపణలు వెలుగులోకి రావడంతో దృష్టి మరల్చడానికే సీఎం కెసిఆర్ కుట్రపూరితంగా ప్రజాసంగ్రామ యాత్రను అడ్డుకుని అరెస్ట్ చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. ప్రజాసంగ్రామ యాత్ర ఎట్టి పరిస్థితుల్లో ఆపే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కరీంనగర్‌లోని ఆయన నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. దేవరుప్పల, అలంపూర్‌లో యాత్రను అడ్డుకుంటే స్థానిక యువత తిరగబడ్డ సంగతి గుర్తుంచుకోవాలన్నారు. మహిళలని కూడా చూడకుండా టీఆర్ఎస్ గుండాలు దాడి చేసి గాయపరిచారని ఆరోపించారు. ప్రజాసంగ్రామ యత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా పోలీసుల అనుమతితో ప్రజాసంగ్రామ యాత్రలో ప్రజల వద్దకు వెళ్తున్నానని తెలిపారు. ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ ఇచ్చిన హామీలెందుకు అమలు చేయడం లేదని ప్రశ్నిస్తే తప్పా అని నిలదీశారు. గత 21 రోజులుగా ప్రశాంతంగా పాదయాత్ర కొనసాగిస్తుంటే లేని అరెస్టులు ఇప్పుడెందుకు చేశారో స్పష్టం చేయాలన్నారు. టిఆర్ఎస్ రాళ్ల దాడి చేసినా పూలు అనుకుంటూ మౌనంగా ముందుకు సాగుతున్నామన్నారు. టిఆర్ఎస్ గుండాలను అరెస్టు చేయాల్సింది పోయి బిజెపి నాయకులను అరెస్టు చేయడమేమిటని ప్రశ్నించారు. ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్లుగా సీఎం వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. భయపెడితే బిజెపి బెదిరిపోదని, పాదయాత్ర ఎక్కడ అడ్డుకున్నారో అక్కడి నుంచే తిరిగి మొదలుపెడతానని స్పష్టం చేశారు. ప్రజాసంగ్రామ యాత్ర యథావిధిగా భద్రకాళి ఆలయం వరకు కొనసాగుతుందని, ఇందులో ఎటువంటి మార్పు లేదని ఆయన తెలిపారు. పాదయాత్రకు భద్రత ఇవ్వాల్సి న బాధ్యత పోలీసులదేనన్నారు. పాదయాత్రను అడ్డుకుని ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని, భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. యుద్ధం మొదలైన తరుణంలో రాష్ట్రంలోని బిజెపి కార్యకర్తలు, యువత పాదయాత్రకు తరలిరావాలని, కేసులు, అరెస్టులకు భయపడవద్దన్నారు. లిక్కర్ స్కాంలో కాంగ్రెస్ ప్రమేయం కూడా ఉందని, ఈ అక్రమ వ్యవహారంతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని విచారణ చేయాలన్నారు. తన పాదయాత్రకు కేంద్ర బలగాలను పంపించాలని లేఖ రాసినట్లుగా జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని కొట్టిపారేశారు. బిజెపి కార్యకర్తలే బలగాలని పేర్కొన్నారు.

### వారం - వర్జ్యం

**24-8-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి మఖ

ద్వాదశి ఉ.7-27; పునర్వసు మ.1-50

వర్జ్యం రా.10-40 ల 12-26

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

### వార్తాఫలం

**మేషం:** ముఖ్య నిర్ణయాలు తీసుకునేటప్పుడు అనుభవజ్ఞులను సంప్రదించటం మంచిది.

**వృషభం:** ఖర్చులు అధికమవుతాయి. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మిథునం:** అనాథాశ్రమాలకు ఇతోధికంగా సహాయం చేస్తారు. ఉద్యోగం లభిస్తుంది.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆలోచనలు అస్థిరం.

**సింహం:** చిరు వ్యాపారులకు లాభాలుంటాయి. శత్రువులు మిత్రులవుతారు.

**కన్య:** దేవాలయాలు సందర్శిస్తారు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృశ్చికం:** ప్రముఖులతో పరిచయం. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

**ధనుస్సు :** బాల్య మిత్రులను కలుస్తారు. వ్యవసాయదారులకు బాగుంటుంది.

**మకరం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**కుంభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మీనం:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## పరువు నష్టం దావా

≫ ఏ విధమైన సంబంధం లేదని స్పష్టం చేశారు. దీనిపై న్యాయ స్థానంలో తేల్చుకుంటా నన్నారు. ఏ విచారణకైనా తాను సిద్ధమని, దర్యాప్తు సంస్థలకు సహకరిస్తానని కవిత అన్నారు. అయితే సిఎం కెసిఆర్‌ను బిజెపి టార్గెట్ చేసిందని, జాతీయ స్థాయిలో రాజకీయాల్లోకి వెళుతున్న నేపథ్యంలో ఫోకస్ పెట్టిందని ఆమె అన్నారు. కెసిఆర్ ఆత్మస్థయిర్యాన్ని దెబ్బ కొట్ట డానికి... ఆయన కుమార్తెనైన తనపై ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కవిత విమర్శించారు. హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు 9వ చీఫ్ జడ్జ్ ముందు కవిత ఇంజక్షన్ పిటీషన్ దాఖలు చేశారు. ఉద్దేశపూర్వకంగానే నిరాధార ఆరోపణలతో ప్రజా జీవితంలో ఉన్న తన పరువుకు భంగం కలిగించే ప్రకటనలు చేశారు. ప్రజల్లో తనకు ఉన్న మంచి పేరును,ప్రతిష్టను చెడగొట్టడానికి అక్రమ పద్ధతులను వారు ఎంచుకున్నారని, వారు చేసిన ప్రకటనల్లో ఏ ఒక్కటి కూడా నిజం కాదన్నారు. తనకు వారు బేషరతుగా క్షమాపణలు చెప్పాలంటూ ఆదేశాలు జారీ చేయాలని ఆమె కోర్టును కోరారు.

**కవిత ఇంటిపై దాడి హేయమైన చర్య: తలసాని**

కాగా, ఎమ్మెల్సీ కవితను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,సత్యవతి రాథోడ్ మంగళవారం ఉదయం కలిశారు. కవిత ఇంటిపై బిజెపి కార్యకర్తలు దాడికి దిగడంపై దాడిని ఖండిస్తూ కవితకు వారు సంఘీభావం తెలిపారు. మంత్రులతో పాటు ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, దానం నాగేందర్, కాలేరు వెంకటేశ్,ముఠాగోపాల్‌తో పాటు కార్పొరేటర్లు, భారీగా కార్యకర్తలు చేరుకున్నారు. ఆమెను పరామర్శించిన అనంతరం, తలసాని మీడియాతో మాట్లాడారు.వజ్రోత్సవాల ముగింపు వేడుకలు జరుగుతున్న సమయంలో బిజెపి నేతలు కవిత ఇంటిపైకి దాడికి రావడం దుర్మార్గమని, హేయమైన చర్యని మండిపడ్డారు. బిజెపి నేతలు, జిల్లా పార్టీ అధ్యక్షుడు రావడం సిగ్గుచేటన్నారు. మీ ఇంట్ల మీదికి రావాలంటే పెద్ద విషయం కాదని, మా టిఆర్ఎస్ సైన్యం ఎంతో తెలుసా? అన్న ఆయన ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

**సమాజం యావత్తుయ కవితకు సంఘీభావం**

కవిత ఇంటికి వెళ్లిన మంత్రి గంగుల కమలాకర్ ఆమెను పరామర్శించి,సంఘీభావం తెలియజేశారు.ప్రధాని,బిజెపి వైఫల్యాలను బలంగా ఎండగడుతున్నందుకే మహిళా అని కూడా చూడకుండా కక్ష కట్టారని, ప్రణాళికా బద్ధంగా దాడులు చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి ఘటనలకు ఆస్కారం లేదని, బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజాస్వామ్యంపై,మహిళలపై గౌరవం లేకుండా ప్రవర్తిస్తున్నారన్నారు. సుస్థిర సంక్షేమ పాలన అందిస్తున్న తెలంగాణ ప్రభుత్వంపై, నాయకత్వంపై అసత్య ఆరోపణలు, అభూత కల్పనలు చేస్తున్నారని,మత రాజకీయాలు చేస్తూ ప్రజల్లో తీవ్ర విద్వేశాలు కలిగేలా చేస్తున్న కుట్ర ల్ని తెలంగాణ సమాజం ముక్త కంఠంతో ఖండిస్తుందన్నారు.తెలంగాణ సమాజం యావత్తు కవితకు సంఘీభావంగా ఉంటుందన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవితకు సంబంధాలు ఉన్నాయని పేర్కొంటూ బిజెపి ఎంపీ, మాజీ ఎమ్మెల్యే ఆరోపణలు చేసిన తర్వాత తెలంగాణలో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:23/08/22

DAY - SINGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 272846
2nd Prize Rs.7000/- 16037
3rd Prize Rs.3500/-
43281 45784 45910 45919 46105
47554 51154 72070 79540 96581
4th Prize Rs.200/-
0231 1560 1780 3311 3856 4538 7894
8168 9571 9867
5th Prize Rs.100/-
1468 4795 5429 5458 5876 6380 6795
7337 8823 9616
6th Prize Rs.50/-
0091 1260 2961 4385 5648 7190 8973
0146 1269 3045 4680 5656 7217 9037
0201 1403 3078 4705 5719 7268 9136
0202 1434 3275 4748 5976 7697 9440
0422 1437 3588 4890 6008 7860 9451
0506 1446 3620 4895 6110 7869 9487
0582 1557 3644 4930 6159 7926 9744
0586 1786 3726 4935 6259 7983 9810
0594 1921 3793 4948 6397 8063 9965
0634 1989 3946 5075 6463 8164 9996
0715 2175 3996 5099 6484 8370
0746 2367 4068 5178 6666 8463
0947 2446 4099 5446 6944 8686
0962 2472 4163 5578 7020 8711
1009 2532 4323 5615 7027 8840

DAY - KUIL SERIES Dr No:149
1st Prize Rs.100000/- 958431
2nd Prize Rs.7000/- 73566
3rd Prize Rs.3500/-
01021 11686 39993 55455 67791
71922 76097 81047 85983 96836
4th Prize Rs.200/-
0966 1187 1479 2171 2346 2842 2874
6443 8007 8320
5th Prize Rs.100/-
0007 0234 0618 1004 3151 3504 4169
5847 6435 9018
6th Prize Rs.50/-
0009 1208 2932 5076 6574 7805 9212
0037 1433 3168 5155 6577 7938 9240
0057 1434 3424 5410 6581 8165 9385
0064 1543 3528 5446 6865 8193 9617
0094 1631 3582 5456 6914 8246 9635
0124 1841 3635 5521 6936 8377 9687
0150 1894 3678 5634 7061 8653 9783
0160 2031 3853 5825 7114 8659 9795
0177 2354 4229 6172 7277 8688 9917
0398 2499 4329 6189 7293 8797 9995
0452 2532 4470 6204 7333 8827
0529 2646 4655 6291 7409 8839
0880 2673 4745 6396 7471 8855
1011 2735 4811 6399 7683 8888
1055 2785 5060 6541 7736 9157

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:23/08/22

DAY - ROSA SERIES Dr No:149
1st Prize Rs.100000/- 423909
2nd Prize Rs.7000/- 64540
3rd Prize Rs.3500/-
16997 29623 30786 46076 68307
69778 76476 82987 83663 84275
4th Prize Rs.200/-
0645 1105 2787 2866 5006 6545 6857
7661 9390 9481
5th Prize Rs.100/-
0455 2769 3125 3285 4782 6474 6502
8072 8266 8519
6th Prize Rs.50/-
0184 1831 3190 4521 6433 7573 9138
0210 1948 3239 4525 6564 7611 9238
0220 2043 3268 4529 6833 7749 9270
0432 2112 3504 4614 6840 7752 9341
0511 2126 3687 4771 6842 7798 9368
0604 2204 3708 4838 6845 7819 9425
0654 2232 4016 4917 6987 7899 9672
0661 2310 4034 4923 6988 7975 9684
0677 2350 4057 4945 7063 8069 9945
1147 2490 4099 5110 7207 8183 9961
1314 2513 4101 5267 7221 8579
1370 2695 4301 5326 7239 8646
1492 2962 4343 5642 7269 8926
1533 3045 4428 5644 7552 9046
1740 3176 4432 6365 7562 9108

DAY - DEER SERIES Dr No:149
1st Prize Rs.100000/- 334657
2nd Prize Rs.7000/- 11890
3rd Prize Rs.3500/-
11974 26964 39593 50898 52084
74300 77276 77622 77916 95245
4th Prize Rs.200/-
0218 0442 0528 1213 1335 2602 5681
5821 8973 9790
5th Prize Rs.100/-
2827 4136 4445 4801 6027 6395 6430
6815 7532 8355
6th Prize Rs.50/-
0052 1598 2815 4312 5639 7764 9272
0202 1621 3167 4384 5771 7770 9323
0451 1677 3195 4394 6015 7867 9331
0474 1768 3235 4417 6332 8081 9406
0485 1865 3260 4483 6434 8098 9489
0529 1918 3304 4662 6464 8203 9644
0669 2052 3486 4902 6544 8330 9647
0753 2058 3731 5077 6768 8611 9778
0801 2098 3850 5127 6959 8654 9797
0862 2099 4073 5262 7039 8710 9959
0872 2344 4086 5430 7310 9117
1382 2579 4169 5517 7351 9131
1504 2660 4173 5522 7371 9142
1551 2732 4204 5525 7402 9218
1593 2755 4280 5548 7465 9222

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:23/08/22

DAY - THANGAM SERIES Dr No:149
1st Prize Rs.100000/- 574568
2nd Prize Rs.7000/- 24825
3rd Prize Rs.3500/-
15887 26128 36838 42623 45631
51188 53151 57768 61179 98112
4th Prize Rs.200/-
2360 3794 5527 5652 5681 8219 8473
8669 8676 9569
5th Prize Rs.100/-
3162 3908 4151 4305 5116 8381 8481
8736 9537 9603
6th Prize Rs.50/-
0197 1489 3262 4997 6376 7924 9392
0277 1556 3395 5012 6408 7947 9680
0354 1563 3546 5105 6461 7952 9785
0400 1580 3734 5288 6524 7953 9805
0426 1597 3869 5371 6585 7963 9810
0601 1888 3920 5594 6821 8180 9832
0777 1962 4150 5611 6901 8302 9898
0873 2017 4179 5630 7148 8312 9917
0985 2033 4354 5706 7361 8363 9923
1259 2519 4414 5845 7417 8602 9935
1270 2594 4621 5941 7423 8638
1280 2760 4690 6102 7450 8966
1308 2810 4700 6125 7599 9142
1461 3085 4732 6323 7648 9151
1477 3251 4838 6340 7859 9296

DAY - VAIRAM SERIES Dr No:8
1st Prize Rs.50000/- 152753
2nd Prize Rs.7000/- 64728
3rd Prize Rs.3500/-
09742 24027 25815 30641 36808
64207 73755 76341 81802 94311
4th Prize Rs.200/-
0756 1246 1951 2475 3366 3388 5335
5646 5737 5906
5th Prize Rs.100/-
0035 1276 3002 3044 4137 4417 4746
5211 7993 8971
6th Prize Rs.50/-
0146 1785 3581 4642 6637 7519 9069
0269 1940 3678 4680 6726 7532 9117
0326 2015 3872 4715 6945 7553 9218
0494 2247 3873 4914 7020 8099 9260
0563 2250 4054 4970 7069 8267 9362
0564 2517 4140 5200 7138 8278 9415
0647 2548 4157 5679 7156 8307 9442
0808 2604 4165 5959 7168 8433 9582
1045 2787 4178 6084 7172 8483 9698
1232 2872 4263 6189 7188 8604 9704
1505 2885 4299 6239 7211 8694
1564 2981 4304 6317 7244 8744
1585 3082 4515 6327 7366 8786
1628 3469 4586 6550 7423 8896
1671 3566 4615 6585 7452 8942

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:23/08/22

DAY - NALLANERAM SERIES Dr No:149
1st Prize Rs.50000/- 368432
2nd Prize Rs.7000/- 01231
3rd Prize Rs.3500/-
16279 27973 40042 48691 54377
55320 63211 67954 77304 94100
4th Prize Rs.200/-
0178 0460 6747 7097 7348 7750 9529
9542 9882 9900
5th Prize Rs.100/-
0403 0592 0806 4343 5045 5642 7395
8931 9564 9980
6th Prize Rs.50/-
0011 2068 3384 4643 6195 7805 9197
0129 2092 3397 4729 6200 7853 9329
0760 2146 3407 4821 6209 7874 9526
0797 2302 3933 4892 6268 7929 9692
1105 2451 3945 4924 6638 7960 9723
1196 2627 4134 5132 6702 8140 9769
1248 2675 4234 5180 6773 8378 9808
1360 2765 4273 5492 6809 8394 9923
1754 2981 4282 5684 6902 8455 9939
1810 3017 4290 5748 6906 8468 9981
1851 3027 4336 5890 6920 8698
1899 3028 4375 5907 7057 8763
1981 3099 4535 6016 7339 8767
2017 3281 4582 6061 7480 9172
2057 3327 4638 6121 7629 9179

DAY - MANI SERIES Dr No:8
1st Prize Rs.50000/- 277994
2nd Prize Rs.7000/- 74158
3rd Prize Rs.3500/-
02808 09213 31524 41700 45919
58692 63036 80120 82134 93728
4th Prize Rs.200/-
0265 1096 2646 4085 5482 6280 7246
7247 8205 9466
5th Prize Rs.100/-
0026 1225 1936 2392 3792 4496 4587
5013 7209 9010
6th Prize Rs.50/-
0151 1349 2615 3956 6474 7624 9141
0230 1418 2768 3968 6508 8084 9256
0293 1516 2919 4089 6574 8131 9369
0454 1642 3031 4318 6625 8213 9381
0585 1738 3089 4665 6689 8228 9483
0627 1755 3219 4710 6750 8435 9640
0719 1759 3307 4931 6882 8490 9817
0723 1800 3351 4954 7063 8521 9821
0818 1946 3361 5641 7130 8592 9843
0836 1969 3429 5785 7202 8595 9881
0918 2138 3482 5874 7321 8667
0987 2252 3484 5990 7429 8701
1150 2354 3485 6100 7484 8903
1208 2410 3537 6217 7502 9005
1243 2452 3581 6458 7513 9104

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:23/08/22

DAY - KUMARAN SERIES Dr No:149
1st Prize Rs.50000/- 844274
2nd Prize Rs.7000/- 22362
3rd Prize Rs.3500/-
11732 23450 33872 62524 64795
71446 71914 72115 77246 88931
4th Prize Rs.200/-
0569 2083 3763 4337 4388 5118 5146
8603 8741 9108
5th Prize Rs.100/-
0674 1875 2442 5054 7787 7963 9355
9480 9899 9966
6th Prize Rs.50/-
0052 1157 3371 4406 6364 7544 9196
0057 1214 3377 4514 6628 7594 9207
0072 1345 3473 4672 6730 7793 9269
0205 1426 3499 4991 6737 7950 9298
0375 1509 3500 5343 6739 8042 9515
0521 1995 3665 5610 6800 8175 9521
0553 2243 3755 5778 6827 8276 9664
0644 2424 3949 5906 6873 8369 9699
0824 2658 4005 6022 6952 8486 9718
0855 2693 4080 6177 6967 8550 9810
0968 2771 4155 6196 7157 8566
0993 3043 4180 6200 7224 8799
1067 3292 4225 6205 7351 8974
1081 3309 4333 6305 7455 9076
1153 3344 4361 6360 7539 9181

DAY - VISHNU SERIES Dr No:149
1st Prize Rs.50000/- 136898
2nd Prize Rs.7000/- 56539
3rd Prize Rs.3500/-
03681 24157 24511 30705 38189
50107 51606 76691 78815 96416
4th Prize Rs.200/-
0274 2086 2584 4388 6035 7943 8032
8034 8939 9605
5th Prize Rs.100/-
0248 1709 2102 2168 4513 5428 5525
6219 9462 9996
6th Prize Rs.50/-
0267 1618 2700 4078 5492 6494 7855
0390 1630 2772 4154 5553 6562 7997
0444 1687 2953 4170 5585 6767 8139
0466 1725 3216 4219 5655 6773 8241
0514 1818 3269 4301 5701 6930 8347
0653 1823 3337 4369 5728 7103 8540
0682 1864 3395 4401 5729 7121 8690
0807 2090 3409 4436 5802 7153 9258
0925 2091 3417 4467 5846 7161 9527
1019 2265 3587 4535 5944 7167 9861
1298 2269 3690 4904 6036 7413
1448 2393 3693 5010 6042 7450
1475 2612 3759 5027 6113 7505
1561 2629 3774 5175 6166 7511
1580 2684 3899 5380 6334 7780

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:23/08/22

SWARNALAXMI SERIES Dr No:149
1st Prize Rs.50000/- 527321
2nd Prize Rs.7000/- 38865
3rd Prize Rs.3500/-
16614 27478 38254 49458 51387
62221 73746 84401 84973 95435
4th Prize Rs.200/-
1444 3319 4215 4420 5742 7677 7690
9224 9712 9814
5th Prize Rs.100/-
0345 0886 2253 2909 3206 3808 5329
6147 6828 7822
6th Prize Rs.50/-
0055 1985 3733 4771 6434 7738 8917
0142 1995 3818 4976 6500 7781 8925
0282 2227 3846 5216 6593 7933 9197
0404 2237 3899 5341 6623 7964 9292
0456 2434 3907 5462 6858 8051 9384
0587 2534 4057 5474 6989 8130 9534
0707 2544 4287 5577 7067 8186 9556
1135 2904 4305 5868 7269 8297 9612
1193 3081 4319 5938 7329 8305 9692
1388 3235 4449 5975 7427 8358 9928
1666 3353 4524 5983 7518 8383
1668 3466 4543 6098 7540 8453
1940 3629 4616 6199 7563 8553
1962 3681 4720 6276 7582 8581
1965 3715 4734 6333 7663 8860

DAY - LION SERIES Dr No:8
1st Prize Rs.50000/- 859373
2nd Prize Rs.7000/- 72980
3rd Prize Rs.3500/-
15434 26522 37639 48600 59491
61817 72498 83734 83919 94819
4th Prize Rs.200/-
0358 0745 0859 1013 1438 3528 4766
7091 8844 8881
5th Prize Rs.100/-
0520 1643 2709 4871 4912 4947 5649
6401 7630 8281
6th Prize Rs.50/-
0069 1159 3314 4667 5653 7775 9226
0092 1253 3470 4671 5661 7832 9228
0376 1293 3535 4696 5809 7875 9239
0377 1295 3650 4754 5854 7878 9271
0462 1602 3722 4948 5941 8004 9288
0463 2011 3913 5050 6427 8174 9467
0577 2099 3917 5108 6662 8327 9655
0609 2142 3956 5187 6888 8438 9840
0632 2145 4049 5189 7057 8472 9900
0807 2299 4244 5194 7226 8490 9926
0880 2671 4320 5262 7257 8500
0934 2680 4321 5307 7262 8712
0987 2708 4338 5327 7472 8727
1044 3016 4348 5365 7663 8781
1104 3154 4524 5405 7730 9032

# బిజెపికి పెరుగుతున్న ఆదరణ.. కెసిఆర్‌లో ఆందోళన

- జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా
- బండి సంజయ్ అరెస్టును ఖండించిన తరుణ్‌చుగ్, కిషన్‌రెడ్డి, లక్ష్మణ్, డికె అరుణ

**హైదరాబాద్ ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో బిజెపికి లభిస్తున్న మద్దతు చూసి సిఎం కెసిఆర్ ఆందోళనకు గురౌతున్నారని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా అన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. బండి సంజయ్‌ను అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. టిఆర్ఎస్ అవినీతి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా రాష్ట్ర నలుమూలల నుంచి బిజెపికి వస్తున్న మద్దతు చూసి కెసిఆర్‌కు గుబులు పట్టుకుందన్నారు. మేం ప్రజాస్వామ్య యుతంగా పోరాడి వచ్చే ఎన్నికల్లో ప్రజాస్వామ్యయుతంగా పోరాడి వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్, కెసిఆర్‌కు చరమగీతం పాడుతామన్నారు. కాగా రాష్ట్రంలో పరిస్థితులపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి జాతీయ అధ్యక్షులు నడ్డా ఫోన్ చేశారు. తెలంగాణాలో జరుగుతున్న పరిణామాలపై ఆరా తీశారు. ఎమ్మెల్సీ కవిత ఇంటి వద్ద జరిగిన నిరసన కార్యక్రమం, మంగళవారం బండి సంజయ్ హౌజ్ అరెస్టు ప్రస్తుత పరిణామాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపి బండి సంజయ్ హక్కులను రాష్ట్ర ప్రభుత్వం హరిస్తుందని బిజెపి అధికార ప్రతినిధి సుదాన్షు త్రివేది మండిపడ్డారు.

**కెసిఆర్ రాజ్యాంగాన్ని కాలరాస్తున్నాడు: తరుణ్‌చుగ్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అరెస్టును ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్‌చుగ్ ఖండించారు. సంజయ్ పాదయాత్రకు ప్రజల్లో వస్తున్న మద్దతును చూసి ఓర్వలేని సిఎం కెసిఆర్ పాదయాత్రను అడ్డుకున్నారన్నారు. కెసిఆర్‌కు ప్రజల్లో ఆదరణ తగ్గుతుందన్నారు. పాదయాత్రకు ప్రజల మద్దతు పెరిగిందన్నారు. ప్రజా సమస్యలపై సంజయ్ శాంతియుతంగా పాదయాత్ర చేస్తున్నాడని, సమస్యలు బయటకు రాకుండా కెసిఆర్ అణగదొక్కు తున్నారన్నారు. ప్రజాసంగ్రామ యాత్రతో కెసిఆర్ పతనం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగాన్ని కాలరాస్తున్నాడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**బిజెపి బలపడుతుంటే కెసిఆర్ జీర్ణించుకోలేకపోతున్నారు: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

సిఎం కెసిఆర్ నయా నిజాం అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. బండి సంజయ్ హౌజ్ అరెస్టు చేయడాన్ని ఖండించారు. బండి సంజయ్ పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. రాష్ట్రంలో బిజెపి బలపడుతుందని బిజెపి బలపడటాన్ని కెసిఆర్ జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. కెసిఆర్ భాష దారుణంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చే విధంగా కెసిఆర్ వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ప్రధాని మోడి కెసిఆర్‌ను ఎప్పుడు వ్యక్తిగతంగా విమర్శించలేదన్నారు. కానీ కెసిఆర్ ప్రధానిపై వ్యక్తిగత విమర్శలు చేయడ్డం సరికాదన్నారు. దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ప్రజలు కెసిఆర్‌ను ఓడించినా బుద్ధిరావడం లేదని కిషన్‌రెడ్డి అన్నారు. హుజురాబాద్ ఉప ఎన్నికల సమయంలో కెసిఆర్ దళితబంధుతో ఓట్లను కొనే ప్రయత్నం చేశారన్నారు. కెసిఆర్ అహంకారాన్ని ప్రజలు ఓడించారన్నారు. కెసిఆర్ డబ్బు రాజకీయలను ఓడించారన్నారు. తెలంగాణలో సూర్యుడు ఉదయిస్తాడు, కమలం వికసిస్తుందన్నారు.

**ప్రజాసంగ్రామ యాత్రతో టిఆర్ఎస్ పునాదులు కదులుతాయి: ఎంపి లక్ష్మణ్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపడుతున్న ప్రజాసంగ్రామ యాత్రతో టిఆర్ఎస్ పునాదులు కదులుతాయని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. పోలీసుల అనుమతి తీసుకున్న యాత్రను ఎట్లా ఆపుతారన్నారు. బండి సంజయ్ అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. కాగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ హౌస్ అరెస్టు చేయడం, పాదయాత్ర చేయకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై బిజెపి నేతలు మండిపడ్డారు. రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని, టిఆర్ఎస్ ప్రభుత్వానికి నూకలు చెల్లాయని, బండి సంజయ్ అరెస్టును ఎంపిలు ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే రఘునందన్‌రావు, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, సీనియర్ నేతలు విజయశాంతి, వివేక్, కొండావిశ్వేశ్వర్‌రెడ్డి, మురళీధర్‌రావు, వివేక్, గూడూరునారాయణరెడ్డి, దాసోజుశ్రవణ్‌తో పాటు పలువురు నేతలు ఖండించారు.. ఎట్టి పరిస్థితుల్లోనే ప్రజాసంగ్రామ యాత్రను ఆపే ప్రసక్తి లేదని బిజెపి నేతలు మనోహర్‌రెడ్డి, ప్రేమేందర్‌రెడ్డి, ప్రదీప్‌కుమార్‌లు పేర్కొన్నారు.

పోలీసులు అనుమతితోనే మూడు విడతలుగా పాదయాత్రను కొనసాగిస్తున్నాడన్నారు. అప్పుడు లేని అభ్యంతరాలు ఇప్పుడు ఎందుకు అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎన్ని ఆంక్షలు పెట్టినా అనుకున్న షెడ్యూల్ ప్రకారం భద్రకాళి అమ్మవారి ఆలయం వరకు పాదయాత్ర కొనసాగిస్తామన్నారు. ఈనెల 27న హన్మకొండలో నిర్వహిస్తామన్నారు.

# 2023లో హైదరాబాద్ వేదికగా బయోఆసియా సదస్సు

## లోగోను ఆవిష్కరించిన మంత్రి కెటిఆర్




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 23:** 2023లో హైదరాబాద్ వేదికగా బయో ఆసియా సదస్సు జరగనుంది. ఫిబ్రవరి 24 నుంచి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సును నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు సంబంధించిన లోగోను రాష్ట్ర ఐటీ,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు,పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్,లైఫ్ సైన్సెస్ డైరెక్టర్,బయో ఆసియా సీఈవో శక్తి నాగప్పన్ కలిసి ఆవిష్కరించారు. ీ అడ్వాన్సింగ్ ఫర్ వన్-షేపింగ్ ది నెక్స్ట్ జనరేషన్ ఆఫ్ హ్యుమనైజ్డ్ హెల్త్ కేర్' అనే థీమ్‌తో బయో ఆసియా సదస్సు 20వ ఎడిషన్ జరగనుంది. కోవిడ్ కారణంగా 2022 బయో ఆసియా సదస్సు వర్చువల్ విధానంలో జరిగింది. 70 దేశాలకు చెందిన ప్రముఖులు, దాదాపు 37,500 మంది ప్రతినిధులు హాజరయ్యారు. సాధారణ పరిస్థితులు నెలకొన్న తరుణంలో ఈ ఏడాది సదస్సును భౌతికంగా నిర్వహించనున్నారు. ఆసియాలోనే అతిపెద్ద లైఫ్ సెన్సెస్,హెల్త్ కేర్ టెక్ ఫోరం అయిన బయో ఆసియా సదస్సుకు తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం ఇవ్వనుంది. ప్రభుత్వాల ప్రముఖులు,పరిశ్రమల అధిపతులు,పరిశోధకులు,వివిధ సంస్థల వ్యవస్థాపకులు,ఇతర ప్రతినిధులు సదస్సులో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ ప్రపంచం సాధారణ స్థితిలోకి వచ్చిన పరిస్థితుల్లో ప్రపంచ స్థాయి ప్రముఖుల సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. సమష్టి అవకాశాలపై పరిశోధనలు, విద్యాసంస్థలు, పరిశ్రమలు,ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు,విధాన నిర్ణేతలు చర్చించే ప్రపంచ స్థాయి సదస్సుగా కొన్నేళ్లుగా బయో ఆసియా గుర్తింపు పొందిందని తెలిపారు.

# బిజెపి, టిఆర్ఎస్‌లు రాజకీయ డ్రామా కంపెనీలు

## పిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** బిజెపి, టిఆర్ఎస్‌లు రాజకీయ డ్రామ కంపెనీలు అంటూ టిపిసిసి ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టుసాయికుమార్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మట్లాడారు. బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజకీయాలకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. రాజాసింగ్ చిల్లర రాజకీయ నాయకుడు అన్నారు. ఆయన టైంపాస్ లీడర్ అన్నారు. ఎనిమది సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుంచి గోషామహల్‌కి ఎన్ని నిధులు తీసుకొచ్చారు. అభివృద్ధిపై మాట్లాడకుండా ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. రాజకీయ పబ్బం గడుపుకోవడానికి రాజాసింగ్ ఆడుతున్న రాజకీయ డ్రామా అన్నారు. బిజెపి ఎప్పుడైనా తాను ఇబ్బందులు ఉన్నప్పుడు ఇలాంటి కొట్లాటల ప్రజల మధ్యపెడతారన్నారు. ప్రజల్ని విడగొట్టడంలో సిద్ధహస్తులు అన్నారు.

# కేంద్రం చేతిలో కీలుబొమ్మలుగా దర్యాప్తు సంస్థలు

## రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామోదర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 23:** సిబిఐ,ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి స్వంతత్ర దర్యాప్తు సంస్థలు... కేంద్ర ప్రభుత్వంలో కీలు బొమ్మలుగా మారాయని తెలంగాణ రాష్ట్ర పోలీసు గృహ నిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామోదర్ ధ్వజమెత్తారు. రాజకీయ ప్రత్యర్థులే లక్ష్యంగా స్వతంత్ర సంస్థల ప్రతిష్టను ప్రధాని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మసకబారుస్తోందని ఆయన విమర్శించారు. దర్యాప్తు పేరుతో రాజకీయ ప్రత్యర్థులను వేధించటడం బిజెపి దివాళకోరు రాజకీయాలకు పరాకాష్ట అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే ఎమ్మెల్సీ కవితపై బిజెపి నాయకులు నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కవిత ఇంటిపై బిజెపి శ్రేణులు దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. కేంద్రంపై పోరాడుతున్న సిఎం కెసిఆర్‌ను లక్ష్యంగా చేసుకుని కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత తెలంగాణలో బిజెపి అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.

# టిఎస్ ట్రాన్స్‌కోలో ఐదుగురు ఎఇల నియామకాల రద్దు

## విధుల్లో చేరకపోవడంతో నిర్ణయం తీసుకున్న అధికారులు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ ట్రాన్స్‌కోలో 5గురు అసిస్టెంట్ ఇంజినీర్లుకు (ఏఈ) సంబంధించిన నియామకాలను రద్దు చేస్తూ ఆ సంస్థ అధికారులు నిర్ణయించారు. ట్రాన్స్‌కోలో ఏఈలుగా ఎంపికైనా తదుపరి విధుల్లో చేరకపోవడంతో వారి నియామకాలను రద్దు చేశారు. ట్రాన్స్‌కోలో ఎంతో క్రేజ్ ఉన్న ఇంజినీర్ ఉద్యోగాన్ని వదులు కోవడం విద్యుత్ సంస్థల్లో చర్చనీయాంశమైంది. ఇటీవల 42 ఏఈ ఎలక్ట్రికల్, 26 ఏఈ సివిల్‌కు చెందిన అసిస్టెంట్ ఇంజినీర్ల ఉద్యోగాల భర్తీకి ట్రాన్స్‌కో నోటిఫికేషన్ విడుదల చేసి తదుపరి ఎంపిక ప్రక్రియను పూర్తి చేసింది. ఆయా పోస్టులకు అవసరైన అభ్యర్థులను ఎంపిక చేసింది. అయితే ఎంపికైన వారిలో ఐదుగురు ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన ఏఈలు పులవర్తి రఘుఆదిత్య, కాపర్తి ప్రపుల్ల, పెద్దెల్లి శేఖర్, ఏఈ సివిల్‌కు ఎంపికైన సయ్యద్ జాబేర్, పత్రిపాక రజనీకాంత్‌లు ఉద్యోగాల్లో చేరలేదు. వీరి కోసం ఎన్ని రోజులు ఎదురు చూసినా, ఎంతకీ విధుల్లోకిన చేరేందుకు వారు ఆసక్తి చూప లేదు. వీరికి అసిస్టెంట్ ఇంజినీర్ కన్నా మెరుగైన జీతం ఉన్న ఉద్యోగాలు వచ్చినందువల్లే విద్యుత్ శాఖ విధుల్లో చేరలేదని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వారి నియామకాలను రద్దు చేస్తూ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకార్‌రావు నిర్ణయం తీసుకున్నారు.

# సిఎం కెసిఆర్ చొరవ.. తెలంగాణలో చారిత్రక కట్టడాలకు అంతర్జాతీయ గుర్తింపు

## పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** సీఎం కేసీఆర్ విశేష కృషితో తెలంగాణ రాష్ట్రంలో చారిత్రక కట్టడాలకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. యునెస్కో, కాకతీయ హెరిటేజ్ ట్రస్టు ఆధ్వర్యంలో యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం వద్ద సెప్టెంబర్ 19 నుంచి 30 వరకు నిర్వహించనున్న యునెస్కో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంపెయిన్ బ్రోచర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యునెస్కో గుర్తింపులో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్టీలు పాపారావు, పాండురంగారావు తమ జీవితాన్ని అంకితం చేసి విజయవంతం చేశారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో ఉన్న చారిత్రక, వారసత్వ సంపద పట్ల అప్పటి పాలకులు నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో రామప్పకు తగిన గుర్తింపు దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యునెస్కో గుర్తింపు లభించే అరుదైన కట్టడాలు మరో 10 వరకు ఉన్నాయన్నారు. యునెస్కో గుర్తింపు కోసం రాష్ట్రంలో ఉన్న వారసత్వ సంపద రక్షణ కోసం కృషి చేస్తున్నామనీ, వచ్చే నెల 19 నుంచి 30 వరకు జరిగే యునెస్కో రామప్ప దేవాలయం అభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. యునెస్కో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ 2022 క్యాంపెయిన్‌లో 10 మంది వివిధ దేశాలకు చెందిన వాలంటీర్లు మన దేశం నుంచి వివిధ రాష్ట్రాలకు చెందిన 40 మంది చరిత్ర, కళలు, ఆర్కిటెక్చర్, ఆర్కియాలజి, సివిల్ ఇంజనీరింగ్ లాంటి రంగాలలో నిష్ణాతులైన వాలంటీర్లు పాల్గొంటారని ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసగౌడ్ వెల్లడించారు.

# రామ్‌దేవ్‌బాబాపై సుప్రీంకోర్టు అసహనం

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** అల్లోపతిలాంటి ఆదునిక వైద్యవిధానాలను విమర్శిస్తూ ప్రముఖ యోగా గురువు రామ్‌దేవ్ బాబా అనుచిత వ్యాఖ్యలుచేయడంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తంచేసింది. ఆయన అనుసరించే విధానాలు అన్నిరోగాలు నయంచేస్తాయన్న గ్యారంటీ ఏమైనా ఉందా అని ప్రశ్నించింది. అల్లోపతి వైద్యులు, ఔషధాలు, కొవిడ్ వ్యాక్సినేషన్‌కు వ్యతిరేకంగా జరుగుతున్న విస్తృత ప్రచారాలపై భారతీయ వైద్యమండలి సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌పై విచారణచేసిన చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ నేతృత్వంలోని ధర్మాసనం అల్లోపతిపై రామ్‌దేవ్‌బాబా విమర్శలను ప్రస్తావిం చింది. అల్లోపతి వైద్యులపై రామ్‌దేవ్ ఎందుకు ఆరోపణలుచేస్తున్నారు. ఆయన యోగాకు ప్రాచుర్యం కల్పించారు మంచిదే కానీ ఇతర వ్యవస్థలను ఆయన



విమర్శించకూడదు. ఆయన అనుసరిస్తున్న విధానాలు అన్నింటినీ నయంచేస్తాయన్న గ్యారంటీ ఏంటీ అని జస్టిస్ ఎన్వీరమణ ప్రశ్నించారు. ఐఎంఎ పిటిషన్‌పై స్పందన తెలియజేయాలని కేంద్రానికి నోటీసులు జారీచేసింది. కొవిడ్ రెండోదశ విజృంభణపై అల్లోపతి వైద్యంపై రామ్‌దేవ్‌బాబాచేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారానికి దారితీసాయి. అల్లోపతి పనికిమాలిన వైద్యం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలతో ఓ విడియో అప్పట్లో సోషల్‌మీడియాలో హాల్‌చల్‌చేసింది. దీనితో భారత వైద్యమండలితోపాటు అప్పటి కేంద్ర మంత్రి హార్షవర్ధన్‌కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. తన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో రామ్‌దేవ్‌బాబా ఆ వ్యాఖ్యలు ఉపసంహరించుకున్నారు. మరోవైపు రాందేవ్‌కు వ్యతిరేకంగా పలు న్యాయస్థానాల్లో పిటిషన్లు దాఖలయ్యాయి.

# మొబైల్‌లో ఇక సులభంగా రైల్వే టిక్కెట్ల బుకింగ్!

## ఆన్‌లైన్‌లోకి మారితే సరి

**హైదరాబాద్ ఆగస్టు 23, ప్రభాతవార్త:** మీరు రైల్వేలో ప్రయాణాలు చేయాలనుకుంటున్నారా? భారీ లైన్‌లలో క్యూలో నిలబడి ప్రయాస పడుతున్నారా? అయితే ఇకపై టిక్కెట్ల బుకింగ్‌కు ఇబ్బంది అవసరం లేదంటోంది దక్షిణ మధ్య రైల్వే . మొబైల్‌లో ఇక సులభంగా రైల్వే టిక్కెట్ల బుకింగ్ కు అవకాశం కల్పిస్తోంది. మరీ ముఖ్యంగా కుటుంబ సభ్యులందరితో కలిసి స్టేషన్‌కు వచ్చి టిక్కెట్ల కొనుగోళ్లకు ఇబ్బంది పడటాన్ని దక్షిణ మధ్య రైల్వే అధికారులు గుర్తించారు. ఇందుకోసం ప్రయాణికుల ఇబ్బందులను తీర్చే దిశగా యూటిఎఫ్ యాప్‌ను వినియోగంలోకి తేవడం ద్వారా రైల్వే బుకింగ్ కౌంటర్లలో క్యూ లైన్ల నివారణకు చర్యలు చేపట్టింది.

**ఆన్‌లైన్‌లోకి మారితే సరి!**

ఇక మీరు క్యూలో నిలబడే అవసరం లేకుండా కేవలం కొన్ని క్షణాలలోనే మీ మొబైల్ ఫోన్లో అన్ రిజర్వ్‌డ్ రైలు టిక్కెట్‌లు బుక్ చేసుకునేందుకు దక్షిణ మధ్య రైల్వే నూతన విధానాలను ప్రయాణికుల కోసం తీసుకొచ్చింది. క్యూ లైన్లో వేచి ఉండకండి..ీ ం ఆన్‌లైన్ లోకి మారండి అని చెబుతోంది. ఇందుకోసం ప్లే స్టోర్ నుండిీ యూటిఎస్ మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. డౌన్ లోడ్ కాగానే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు ఇందుకు ముందుగా లాగిన్ అవ్వడంతో పాటు మి టిక్కెట్‌ను బుక్‌చేసుకునే అవకాశాన్ని దమ రైల్వే కల్పిస్తోంది. ట్రైన్ టిక్కెట్ కొనుగోళ్ల బుకింగ్ కోసం ఆర్ వ్యాలెట్ లేదా డెబిట్, క్రెడిట్‌కార్డులు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా పేమెంట్ చేసుకునేందుకు అవకాశం కల్పించింది. ఫోన్‌లో బుక్ అయిన టిక్కెట్ వివరాలు ట్రావెలింగ్ టిక్కెట్ ఎగ్జామినర్‌కు చూపి ప్రయాణాలు చేసుకోవచ్చు. కాగా పది రోజుల అడ్వాన్స్‌గా సీజన్ టిక్కెట్లను

# చెరకుకు అత్యధిక ఎఫ్ఆర్‌పి రూ.305కు ఆమోదం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** చెరకుకు అత్యధిక అత్యధిక న్యాయమైన, లాభదాయక ధర (ఎఫ్ఆర్‌పీ)కి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సిసిఇఎ) ఆమోదం తెలిపింది. 2022-23 చక్కెర సీజనులో చెరకు ఉత్పత్తి ఖర్చు క్వింటాల్‌కు 162 రూపాయల ఉంటుందని గమనించిన మంత్రిత్వ వాఖ, ఉత్పత్తి వ్యయం కంటే 305 రూపాయల న్యాయమైన, లాభదాయకమైన ధర 88 శాతం ఎక్కువ పేర్కొంది. ప్రస్తుతం కొనసాగుతున్న 2021-22 చక్కెర సీజనులో ఎఫ్ఆర్‌పి క్వింటాలుకు 290 రూపాయలుగా ఉంది. చెరకు క్వింటాల్‌కు 10.25 శాతం చొప్పున 305 రూపాయల మేరకు రికవరీ రేటుకు క్యాబినెట్ కమిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందరని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వల్ల దేశంలోని 50 మిలియన్ల చెరకు రైతులు, వారిపై ఆధారపడిన వారికి, చక్కెర మిల్లుల్లో పనిచేస్తున్న 5 లక్షల మంది కార్మికులకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలియచేశాయి. ఎఫ్ఆర్‌పీ పెరుగుదల ప్రాథమికంగా 10.25 శాతం కంటే ఎక్కువ, రికవరీ రేటులో ప్రతీ 0.1 శాతం పెరుగుదలతో, ప్రతీ క్వింటాలుకు 3.05 రూపాయల చొప్పున ప్రీమియంను అంద చేస్తుందని తెలిపాయి. కాగా 2022-23 చక్కెర సీజనులో చెరకు విస్తీర్ణం, ఆశించిన ఉత్పత్తి పెరుగుదల కారణంగా చక్కెర మిల్లుల ద్వారా 360 మిలియన్ టన్నుల కంటే ఎక్కువ చెరకును కొనుగోలు చేసే అవకాశం ఉందని అంచనా.

# కెసిఆర్‌ను ఎదుర్కోలేక.. కవితపై బిజెపి నిరాధార ఆరోపణలు: విప్ బాల్క సుమన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 23:** కేంద్రాన్ని స్పష్టంగా,సూటిగా ప్రశ్నిస్తున్న నేత దేశంలో ఒకే ఒక్కరు సిఎం కెసిఆర్ అనీ,బిజెపి మోసాలను అన్ని వేదికల్లోనూ ప్రశ్నిస్తున్నారని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. కెసిఆర్ ప్రశ్నలకు మోడీ,అమిత్‌షాలకు వణుకుపుడుతోందని వ్యాఖ్యానించారు. మంగళవారంనాడు టిఆర్ఎసెల్పీ కార్యాలయంలో ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి, ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, గణేశ్ గుప్తాలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కేంద్రంలో నడుస్తున్నది మోదీ ప్రభుత్వం కాదని, ఏడీ(అటెన్షన్ డైవర్షన్) ప్రభుత్వం నడుస్తోందని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ ఉద్యమ పార్టీ అనీ, కెసిఆర్ ఉద్యమ బెబ్బులి అని చెప్పారు. కెసిఆర్‌ను ఎదుర్కోలేక ఎమ్మెల్సీ కవితపై బిజెపి నిరాధారమైన ఆరోపణలు చేస్తుందని మండిపడ్డారు.


తెలంగాణ ప్రభుత్వం
కమిషనర్ కార్యాలయం, దేవాదాయ శాఖ, హైదరాబాద్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నం.01/2022/స్టేషనరీ తేది: 22.08.2022
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా 2 సంవత్సరముల కాలానికి కమిషనర్, దేవాదాయ శాఖ, బొగ్గులకుంట, హైదరాబాద్ కార్యాలయానికి స్టేషనరీ ఐటమ్‌ల సరఫరాకు టెండర్ కోరబడుతున్నది. మరింత సమాచారానికి https://tender.telangana.gov.in ను దర్శించండి. బిడ్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది: 24.08.2022, బిడ్ (దాఖలు) డౌన్‌లోడ్ ముగింపు తేది: 07.09.2022.
సం/- డిప్యూటీ కమిషనర్ (సర్వీస్‌లు), ఎండోమెంట్స్ డిపార్టుమెంట్, హైదరాబాద్.
DIPR.No.1372-DP/CL/Advt/1/2022-23, తేది: 23.08.2022



తెలంగాణ ప్రభుత్వం
నాగారం మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం. E1/09/2022-23 తేది: 24.08.2022
2. పనుల సంఖ్య : 01 నం. (సివిల్ పనులు). 3. అంచనా ధర : రూ. 3.00 లక్షలు. 4. బిడ్స్ దాఖలు ప్రారంభ తేది: 24.08.2022 ఉ.11.00గం. వద్ద. 5. బిడ్స్ దాఖలు ముగింపు తేది: 29.08.2022 ఉ.11.00గం. వద్ద. 6. బిడ్స్ తెరచుట : 29.08.2022 ఉ.11.30గం. వద్ద. 7. తదుపరి వివరాలకు : 6302503323, 9701358580 సంప్రదించండి మరియు http://tender.eprocurement.gov.in చూడండి.
సం/-. కమిషనర్, నాగారం మునిసిపాలిటీ.
DIPR.No.5911-PP/CL/Advt/1/2022-23 తేది: 23.08.2022


# ఒయు క్యాంపుల్లో విద్యుత్ నిలిపివేయడంతో రోడ్డెక్కిన బస్తీవాసులు



రోడ్డుపై బైటాలయించిన ఒయు క్యాంప్‌ల బస్తీవాసులు

## రోడ్డుపై వందలాదిగా బైఠాయించడంతో ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్ (తార్నాక), ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని 9 క్యాంపు బస్తీవాసులు మంగళవారం రాత్రి అకస్మాత్తుగా రోడెక్కారు. ఓ.యూ అధికారులు బస్తీల్లో విద్యుత్‌ను నిలిపివేయడంతో ఆగ్రహానికి గురైన వందలాది మంది బస్తీవాసులు రోడ్డుపై బైటాయించి వైస్ చాన్సలర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రధాన రోడ్డు కావడంతో గంటల తరబడి భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. తార్నాక నుంచి అడిక్‌మెట్ ఫ్లైఓవర్ వరకు నల్లకుంట నుంచి అడిక్‌మెట్ వరకు భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు భారీగా చేరి ఆందోళన చేస్తున్న వారిని సముదాయించేందుకు ప్రయత్నించినా వారు వినలేదు. ఒక్కో ఇంటికి అధిక మొత్తంలో విద్యుత్ బకాయిలు రెండు నెలలుగా రావడంతో ఓ.యూ సిబ్బంది విద్యుత్‌ను నిలిపివేయించారు. 9 క్యాంపుల బస్తిలకు సంభందించి లక్షలాదిగా బిల్లులు బకాయిలు వస్తే తాము ఎలా చెల్లించాలని పలువురు వాపోయారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యుత్‌ను పునరుద్దరించాలని బస్తీవాసులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీవాసులు ఖాజతో పాటు పలువురు పాల్గొన్నారు.


CSB Bank

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders in general are hereby informed that on account of non-repayment of Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non- recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 29th August, 2022 at 03:00 p.m . The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed off by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 20-08-2022 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | Secunderabad | KONDAPURAM SATYANARAYANA | 3896423 | 1 | 182428.71 | 46 |
| 2 | Secunderabad | KASULA VASANTA | 4157587 | 1 | 283256.23 | 70.9 |
| 3 | Secunderabad | RACHCHA RAJESH | 4238546 | 1 | 42692.33 | 10.4 |
| 4 | Secunderabad | DESIBOYINA SUBBA RAO | 7045255 | 3 | 1307487.88 | 264.6 |
| 5 | Secunderabad | GARIPALLY KIRAN KUMAR | 7318453 | 1 | 239955.75 | 60 |
| 6 | Secunderabad | SHAIK NADEEM | 7396067 | 1 | 318819.45 | 80.2 |
| 7 | Secunderabad | SAIRA BANU | 7396202 | 1 | 325912.56 | 82 |
| 8 | Secunderabad | SHAHNAZ BEGUM | 7396385 | 1 | 306271.25 | 77 |
| 9 | Secunderabad | MOHAMMED SHAREEF | 7396435 | 1 | 257715.64 | 64.6 |
| 10 | Secunderabad | SYED ABDUL MUQEET QUADRI | 7396459 | 1 | 319034.43 | 80.7 |
| 11 | Kukatpally | PATTELA MURALIDHAR | 4138478 | 1 | 803952.38 | 190.2 |
| 12 | Kukatpally | DANDU UMADEVI | 4165890 | 1 | 443265.77 | 83 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net

Authorised Officer
CSB Bank

Hyderabad I 23rd August 2022

వార్త

నిలబడిగడగడా మాట్లాడేందుకు కాదు,
కూర్చొని వినేందుకు కూడా
ధైర్యం కావాలి.
-క్వింటన్

# విశృంఖల విద్యావ్యాపారం!

ఊరి దురుగొట్టం వాడు ఉదూతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థలు, పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ఈ రాష్ట్రం, ఆ రాష్ట్రం అనికాదు. అన్ని రాష్ట్రాల్లోనూ ఇదే తంతు కొనసాగుతున్నది. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటే ఎక్కువ వసూలు చేయరాదని, అలా చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. ఎన్నో రాష్ట్రాల్లో విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో విద్యావ్యాపారం అదుపు తప్పిపోతున్నదేమోననిపిస్తున్నది. ప్రభుత్వ ఆదేశాలను కానీ, నిబంధనలను కానీ ఏమాత్రం పట్టించుకోకుండా కొన్ని యాజమాన్యాలు ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రెట్టింపు చేస్తే, మరికొన్ని చోట్ల మూడునాలుగు రెట్లు పెంచిన యాజమాన్యాలు కూడా ఉన్నాయి. తెలంగాణలో కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టి అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేస్తూ ఎబీవీపి ఎమ్మార్పిఎస్ వాటి అనుబంధ సంఘాలు మంగళవారం విద్యాసంస్థల బంద్ నిర్వహించాయి. కార్పొరేట్ కళాశాలలు అధిక ఫీజుల కోసం విద్యార్థులను వేధిస్తున్నాయని, అనుమతిలేకుండా కాలేజీలు నిర్వహిస్తున్నాయని, ఆసంఘాలు ఆరోపించాయి. విద్యాసంవత్సరం పూర్తి అయినా సర్టిఫికేట్లు ఇవ్వకుండా అధికఫీజుల కోసం వేధింపులకు గురిచేస్తుండడంతో విద్యార్థులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని వివరించాయి. వాస్తవంగా ప్రభుత్వరంగంలో విద్యానాణ్యత తగ్గేకొద్దీ ప్రైవేట్ రంగంలో దోపిడీకి అదుపు లేకుండాపోతున్నది. ఈ దోపిడీ ఎల్‌కేజి నుంచి ఆరంభమవుతున్నది. ఎల్‌కెజికి లక్షలాదిరూపాయలు వసూలు చేసే పాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమతను అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు ఇస్తున్నట్లు నామమాత్రపు రసీదులు ఇస్తున్నారు. ఈ దోపిడీని భరించలేక వారు అడిగిన ఫీజులు కట్టలేక తల్లిదండ్రులు రోడ్లపైకి వచ్చి ఆందోళనలు కూడా చేస్తున్నారు. ఏయే యాజమాన్యాలు ఇలా అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయో కొన్ని నిర్దిష్టమైన ఆరోపణలతో ఫిర్యాదులు కూడా చేస్తున్నారు. తల్లిదండ్రులతో అధికారులు, మంత్రులు చర్చలు కూడా గతంలో జరిపారు. కానీ యాజమాన్యాలు మాత్రం ఈ ఫీజుల దోపిడీని తగ్గించడం లేదు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఈ ఫీజులను రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీనితో ప్రభుత్వం రూపొందించిన చట్టం కానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుండో ఉన్నా రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ, ప్రైవేట్ బడులు లేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిల్లో కూడా ఆనాడు వ్యాపార ధోరణి కన్పించేదికాదు. లాభనష్టాలతో సంబంధం లేకుండాకేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు, సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాడు లేకుండాపోయింది. అందుకే చట్టాల అవసరం అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్‌కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతిదాంట్లో వ్యాపారధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం. పోనీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అది కూడాలేదు. తనిఖీలు కరవైపోయాయి. సైన్స్‌లాబ్, ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా, లేకపోయినా పట్టించుకోవడం లేదు. ఇదంతా ఒక ఎత్తుఅయితే అసలు ఏ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలల సంఖ్య తక్కువేమీకాదు. వాటిలో చదివే విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరంగా ఉంటుంది. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బాహాటంగా, పెద్దపెద్ద బోర్డులు పెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను ఒప్పించి మెప్పించి తమ పాఠశాల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటు న్నారు. ఇక ఇంటర్ విద్య పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామాన్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు పది, పన్నెండు లక్షలరూపాయలు వసూలు చేసుకుంటున్నారు. ఇక ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. ఎన్నోకాలేజీలు విద్యార్థులు లేక మూతపడుతున్నాయి. మరొకపక్క కొత్త కాలేజీలు పుట్టుకొస్తున్నాయి. ఇంకొకపక్క పదిలక్షలవరకు డొనేషన్లు వసూలు చేసే కాలేజీలున్నాయి. ఇక మెడికల్ విద్య అనేది సామాన్యులకు, మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షపండుగా తయారైంది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే లభ్యమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మెడికల్ సీటు దాదాపు కోటిరూపాయలకు పైనే పలుకుతున్నది. ఈ విద్యావ్యాపారం గూర్చి పాలకులకు తెలియందికాదు. అంతా బహిరంగమే. చదివినవారు, చదువుకుంటున్న వారిని ఎవరిని అడిగినా కథలుకథలుగా చెప్తారు. బాల బాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థ ను ఇంతటి దారుణపరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం. మారిన పరిస్థితులకు అనుగుణంగా పటిష్టమైన చట్టాలను రూపొందించాలి. విద్యను వ్యాపారంగా చూసేవారిపై ఉక్కుపాదం మోపాలి.

జ్ఞానం వంశపారంపర్య హక్కుకాదు,
ఎవరికి వారు కష్టపడి
ఆర్జించుకోవల్సిందే.



స్వామి వివేకానంద

జీవితం అంటే ఒక సమస్య
నుంచి మరొక సమస్యకు
ప్రయాణం మాత్రమే. ఏ
సమస్యలూ లేని జీవితం
ఉండదు.



వాల్టర్ స్కాట్

## ప్రజావాక్కు



### పెరుగుతున్న నిరుద్యోగం

దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతూ ప్రస్తుతం గత 40 ఏళ్లలో కెల్లా గరిష్టస్థాయికి చేరుకుందన్న సెంటర్ ఫర్ మానిటరింగ్ ఫర్ మానిటరింగ్ ఎకనమీ వారి వార్షిక నివేదిక ఆందోళన కలిగిస్తోంది. దేశంలో 2022 జులై 25 నాటికి 6.56 శాతమున్న నిరుద్యోగ రేటు ఆగస్టు 10 నాటికి 7.7 శాతానికి పెరిగింది. ఇది పట్టణాల్లో జులై నాటికి 8.03 నుంచి ఆగస్టు నాటికి 9.4 శాతానికి, గ్రామీణ ప్రాంతంలో5.9నుండి ఏడుశాతానికి పెరిగింది. అలాగే కరోనా సమయంలో మూతబడిన అయిదు లక్షల చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఇంతవరకు తెరుచుకోకపోవడం కూడా నిరుద్యోగం పెరిగిపోవడానికి ఒక కారణం. పట్టణాలు, నగరాల్లో నిరుద్యోగ శాతంలో పెరుగుదల కనిపించింది. ఈ తరహా పరిణామాలు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, తక్షణమే నివారణ చర్యలను తీసుకోవాల్సి ఉంటుందన్న నిపుణుల హెచ్చరికలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ధరల పెరుగుదల కూడా నిరుద్యోగం పెరగడానికి కారణమని నివేదికల్లో హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం ప్రజలపై ఆర్థికభారం తగ్గించడానికి, ఉపాధి అవకాశాల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేయడం ఎంతో అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### అనుత్పాదక ఖర్చు తగ్గించాలి!

రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖలు చెల్లించవలసిన బిల్లుల బకాయిలలో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్వయంగా మంత్రులే రహదారుల మరమ్మతులకే డబ్బు లేదంటున్నారు. మరో వైపు అప్పు తీసుకురావడానికి కూడా అవకాశాలు తగ్గిపోతున్నాయి. అటు వ్యవసాయానికి, ఇంటి ఖర్చులకు కూడా రైతాంగం దగ్గర చిల్లిగవ్వ లేక గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ప్రమాద ఘంటికలు మోగిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ ఆదాయం పెరిగే అవకాశమే లేదు. ఈ నేపథ్యంలోప్రభుత్వం ఖర్చు గణనీయంగా తగ్గించుకోకతప్పదు. వలంటీర్ల వ్యవస్థ రద్దు, పత్రికలకుభారీప్రకటనలువంటి అనుత్పాదకఖర్చులపై దృష్టి పెట్టాలి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### గుంతలను పూడ్చాలి

గ్రామాల్లో, పట్టణాల్లో ఎక్కడ చూసినా రహదారులు గుంతలమయంగా ఉంటున్నాయి. గుంతలను పూడ్చేందుకు చాలా తగిన చర్యలు తీసుకోవడంలేదు. గుంతలమయమైన రోడ్లపై వాహనాలను డ్రైవింగ్ చేయడం అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంది. వాహనాల విడిభాగాలు దెబ్బతింటున్నాయి. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి గుంతలను పూడ్చేలా చర్యలు చేపట్టాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### ప్రత్యేక నిధులు విడుదల చేయాలి

ఇటీవలి వర్షాల కారణంగా గోదావరి పరివాహక ప్రాంతం పొడవునా కొన్నివందల బడులు మునిగిపోయాయి. వాటి మరమ్మతులకు ప్రత్యేక నిధులు విడుదల చేయడం లేదు. ఆ గోడలన్నీ నానిపోయి ఉన్నాయి. రేపు బడులు తెరిచాక పిల్లల మీద ఇటుకలు పడే అవకాశం ఉంది. అన్ని పాఠశాలల్లో పెను పాములు చుట్టుకుపోయి ఉన్నాయి. ఈప్రాంతాల్లో పాఠశాలల్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. పాఠశాలల క్రమబద్ధీకరణ పేరిట వేల పాఠశాలలను మూసివేసే ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఇందువలన మూతబడిన గ్రామాలలోని విద్యార్థులు మైళ్ల కొలదీ నడిచి వెళ్లి ఇతర పాఠశాలలో చదువుకునే దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. కాబట్టి గ్రామాల్లోని పాఠశాలలు రద్దు చేయడంవిస్మరించాలి. ఉపాధ్యాయ నియామకాలను విద్యా ర్థుల నిష్పత్తికి అనుగుణంగా పూర్తి చేయాలి.

- ఎం.కనకదుర్గ, తెనాలి, గుంటూరుజిల్లా

### తూకాల్లో మోసాలు అరికట్టాలి

వ్యాపారస్తులు చేస్తున్న తూకపురాళ్ల మోసాలతో వినియోగదారులునిత్యంనష్టపోతున్నారు. ఏవ్యాపారుస్తులైనా తూనికలు, కొలతల శాఖ అధికారులు ముద్రించిన రాళ్లు, ఎలక్ట్రికల్ త్రాసులలోనే విక్రయాలుజరపాలి. కానీ క్షేత్రస్థాయిలో పలుచోట్ల తూకపురాళ్లకు బదులుగా బండరాళ్లు, డబ్బాపాత్రలు తూకానికి వినియోగిస్తున్నారు. ప్రశ్నిస్తే నికరమైనతూకం రాళ్లతో సమానంగా ఉన్నాయని నమ్మబలికి మోసం చేస్తున్నారు. గత్యంతరం లేక వినియోగ దారులు తక్కువ తూకం వేసిన వాటినే తీసుకెళ్తున్నారు. ఇలా కిలోకు 200 గ్రాముల వరకు నష్టపోతున్నారు. కూరగాయలు, పండ్ల దుకాణాల వద్ద ఈ రకమైన మోసాలు ఎక్కువగాజరుగుతున్నాయి. రైతులుపండించిన ధాన్యాన్ని పొలాల్లోనే విక్రయించేటప్పుడు కూడా దళారులు బస్తాకు మూడు నుంచి ఐదు కిలోల వరకు మోసం చేస్తున్నారు. ఈ రకమైన మోసాలను అరికట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### లైబ్రేరియన్ పోస్టులు భర్తీ చేయాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డిజిటల్‌లైబ్రరీలు ఏర్పాటుచేసే ముందు రాష్ట్రంలో ఖాళీగాఉన్న లైబ్రేరియన్ పోస్టులు భర్తీచేయాలి. అలాగే రాష్ట్రంలో లైబ్రరీలను ఆధునీకరించి సౌకర్యా లు కల్పించాలి. విద్యార్థులు, నిరుద్యోగులకు ఉద్యోగాలు తెచ్చేలా లైబ్రరీలను ప్రభుత్వంతీర్చిదిద్దాలి. విద్యార్థులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అన్ని పుస్తకాలు ఒకే చోట దొరకుతాయి.

-డి.చాంద్‌బాషా, కర్నూలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మద్యం మత్తులో యువత చిత్తు!

*దేశవ్యాప్తంగా 15ఏళ్లకు పైబడిన స్త్రీ,పురుషుల్లో 20శాతం దాకా మద్యానికి బానిసలైనట్లు నిర్ధారిస్తున్న అయిదో జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఫలితాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాగుడుతో కుటుంబాల వైద్యవ్యయ భారం ఇబ్బడిముబ్బడై, ఉత్పాదకత కోల్పోయి 2011-50 మధ్య ఇండియా రూ.97.89 లక్షల కోట్లను కోల్పోనుందని అంతర్జాతీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. సరదాగా అలవాటై వ్యసనంగా పరిణమిస్తున్న మద్యపానం యువశక్తులను నిర్వీర్యంచేస్తోంది. మద్యంమత్తులో నేరాలకు పాల్పడుతున్నవారిసంఖ్య దేశీయంగా ఇంతలంతలవుతోంది. బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలు మద్యనిషేధాన్ని తలకెత్తుకున్నా అమలులో ప్రణాళికారాహిత్యంతో అసలు లక్ష్యం నీరుగారిపోతోంది. నాటుసారా, కల్తీ మద్యం పరవళ్లతో పలురాష్ట్రాల్లో పేదల ప్రాణదీపాలు కొడిగడుతున్నాయి.*



మన్నారం నాగరాజు

భారతదేశం సర్వసత్తాక సార్వభౌమ దేశంగా ఆవిర్భవించి 75ఏళ్లు అవుతున్న సందర్భం. ఆ నేపథ్యంలో ఆజాదీకా అమృతోత్సవాలు జరుపుకున్నాం. జాతి చరిత్రలో 75 సంవత్సరాలు తక్కువేమికాదు. మరి ఈ 75ఏళ్లలో మనం ఏమి సాధించాం అన్నది సమీక్షించుకొంటే మిగిలేది నిరాశ, నిర్వేదమే. తెల్లదొరలను తరిమికొట్టి స్వయం పరిపాలన తెచ్చుకొన్న దేశప్రజల ఆకాంక్షలు ఈ 75 ఏళ్లలో నెరవేరాయా? భారత జాతి సమున్నత జాతిగా ప్రపంచంలో తలెత్తుకొని నిలబడే పరిస్థితులు భారతదేశంలో ఉన్నాయా? విలువల పతనం, అవినీతి, అక్రమాలు, కుల,మత, ప్రాంత వైషమ్యాలు ఈ 75ఏళ్లలో ఎందుకింతగా పెరిగిపోయాయి? ఇందుకు కారణం ఎవ్వరు? ప్రధాన లోపం ప్రజల్లోనే ఉంది. సమాజంలో ఏమి జరిగినా, మనకెందుకులే, మనం బాగుంటే చాలు, నాలుగు రాళ్లు వెనకేసుకోగలిగితే, ఎవరెటుపోయినా, దేశం, రాష్ట్రం ఏమైనా పర్వాలేదనే ధోరణి ప్రజల్లో ప్రబలడం వల్లనే దేశానికి, జాతికి ఈ దుస్థితి పట్టింది. ఒకప్పుడు అవినీతిపరుల ముఖం కూడా చూడటానికి సమాజం ఇష్టపడేది కాదు. నేడు నిజాయితీగా ఉండేవారిని అసమర్థుడు, చేతకానివాడిలా చూసే పరిస్థితి ఏర్పడింది. లక్షల కోట్లు దోచుకొన్నా అడిగేవారు, ప్రశ్నించేవారు లేరు. విద్యావంతులు, మేధావులు కూడా అవినీతిని సాధారణ విషయంగా తేల్చేయడం విషాదకరం. ఇంటిపెద్దల తాగుడు వ్యసనం దేశవ్యాప్తంగా లక్షల కుటుంబాలను పేదరికం ఊబిలోకి నెట్టివేస్తోంది. తండ్రుల హఠాన్మరణంతో కుటుంబ పోషణ భారాన్ని తలకెత్తుకుంటున్న పిల్లలు అనివార్యంగా దూరమవుతున్నారు. వారిలో అత్యధికులు క్రమేణా మత్తుకు బానిసలుగా మారి, చదువులకు దూరమవుతున్నారు. పరిధులు దాటిన సురాసేవనంతో తీవ్ర అనారోగ్యం పాలై కట్టుకున్న భార్యలు, కడుపున పుట్టిన బిడ్డలను అనాథలుగా మిగిల్చి యుక్తవయసులోనే కన్నుమూస్తున్నారు. మద్యంకారణంగా ఇండియాలో సంవత్సరానికి 2.60లక్షల ప్రాణాలు అర్థాంతరంగా కడతేరిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్యసంస్థ 2018లో ప్రకటించింది. ఆ మహమ్మారితో వచ్చేరోగాలు, దాని మూలంగా చోటుచేసుకునే రహదారి ప్రమాదాలు, ఆత్మహత్యలు, వంటివాటితో భారతదేశంలో యేటా అయిదు లక్షల మందికిపైగా అసువులు బాస్తున్నారని అంతర్జాతీయ వ్యాధిభార (జిబిడిఆర్) నివేదిక లోగడ లెక్కకట్టింది. దేశవ్యాప్తంగా అమ్ముడవుతున్న లిక్కర్లో 45శాతం వాటా ఎపి, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళలదేనని పలు అధ్యయనాలు స్పష్టీకరిస్తున్నాయి. ప్రజారోగ్యాన్ని పణంగాపెట్టి మరీ ప్రభుత్వాలు మద్యాదాయమత్తులో జోగుతున్నాయి. 2018-19లో ఎక్సైజ్ రాబడులు రూపేణా జనావళి నుంచి రూ.1.50 లక్షల కోట్లను పిండుకున్న రాష్ట్రాలు 2019-20లో అంతకు 16 శాతానికిపైగా ఆర్జించాయి. ఉభయ తెలుగురాష్ట్రాల్లో నిరుడు సుమారు యాభై వేల కోట్ల రూపాయల మేరకు మద్యం అమ్మకాలు పోటెత్తాయి. తెలంగాణలో గడచిన ఆరేళ్లలో మద్యపానప్రియులు వెచ్చించిన మొత్తం అక్షరాలా రూ.1.24లక్షల కోట్లు. నిరుడు మొదటి ఎనిమిది నెలల్లోనే ఎపిసర్కారు మద్యం ద్వారా రూ.14వేల కోట్ల ఆదాయాన్ని రాబట్టుకొన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. లిక్కర్‌వినియోగం, అక్రమ రవాణాలను అరికట్టేందుకంటూ రాష్ట్రప్రభుత్వం ఇటీవలధరలను తగ్గించిన దరిమిలా విక్రయాలు ఇరవై శాతం ఎగబాకినట్లు కథనాలు వెలుగుచూశాయి. దేశవ్యాప్తంగా 15ఏళ్లకు పైబడిన



స్త్రీ,పురుషుల్లో 20 శాతం దాకా మద్యానికి బానిసలైనట్లు నిర్ధారిస్తున్న అయిదో జాతీయ కుటుంబ ఆరోగ్యసర్వే ఫలితాలు ఆందోళన కలిగిస్తున్నాయి. తాగుడుతో కుటుంబాల వైద్యవ్యయ భారం ఇబ్బడిముబ్బడి అయి, ఉత్పాదకత కోల్పోయి 2011-50 మధ్య ఇండియా రూ.97.89 లక్షల కోట్లను కోల్పోనుందని అంతర్జాతీయ అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. సరదాగా అలవాటై వ్యసనంగా పరిణమిస్తున్న మద్యపానం యువశక్తులను నిర్వీర్యం చేస్తోంది. మద్యంమత్తులో నేరాలకు పాల్పడుతున్నవారి సంఖ్య దేశీయంగా ఇంతలంతలవుతోంది. బీహార్, గుజరాత్ వంటి రాష్ట్రాలు మద్యనిషేధాన్ని తలకెత్తుకున్నా అమలులో ప్రణాళికారాహిత్యంతో అసలు లక్ష్యం నీరుగారిపోతోంది. నాటుసారా, కల్తీ మద్యం పరవళ్లతో పలురాష్ట్రాల్లో పేదల ప్రాణదీపాలు కొడిగడుతున్నాయి. దేశ భవిష్యత్ బాగుండాలంటే ఆదేశంలో యువత జనాభాఎక్కువగా ఉండడంతోపాటు వారు ఆరోగ్యంగా ఉండాల్సిన అవసరం ఎంతోఉంది. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో యువత మద్యంమత్తులో చిత్తు అవుతోంది. మద్యంతోపాటు ధూమపానం, గంజాయి సేవించడం వంటి ఇతర వ్యసనాల ఊబిలో కూరుకుపోయింది. తాజాగా 15-24 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న యువతపై చెడు మద్యం, డ్రగ్స్, ధూమపానం తదితరవ్యసనాల ప్రభావం ఏమేరకు ఉందో వివరిస్తూ ప్రపంచ ఆరోగ్యసంస్థ తాజాగా గణాంకాలను విడుదల చేసింది. డబ్ల్యూహెచ్‌వి లెక్కల ప్రకారం 15-19 మధ్య వయసులో ఉన్న యువత ప్రతి నలుగురిలో ఒకరు మద్యం సేవిస్తున్నారు. ఇదే వయసు గ్రూపులో ప్రతి ఏడుగురిలో ఒకరు అధికంగా మద్యం తాగుతున్నారు. 15-19 ఏళ్ల మధ్య వయస్సుల్లో డ్రగ్స్ తీసుకునేవారిలో ఎక్కువగా గంజాయిని సేవిస్తున్నారు. 15-16వయస్సులో ప్రతి 20 మందిలో ఒకరు అంటే ఐదు శాతం మేర గంజాయి సేవిస్తున్నారు. 13-15 ఏళ్ల వయసు వారిలో 10 మందిలో ఒకరు ధూమపానం చేస్తున్నారు. అనేక ఆరోగ్యసమస్యల బారినపడి 14-19 మధ్యఅమ్మాయిల్లో ప్రతి వెయ్యి మందిలో 41 మంది గర్భం దాలుస్తున్నారు. ఆ వయసులో గర్భం దాల్చడంతో అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. చిన్న వయసులో పిల్లలకు జన్మనివ్వడంతో పుట్టిన పిల్లల పెంపకం సరిగా ఉండడం లేదు. ఇక యువతలో ఎక్కువ మంది ఆత్మహత్యలు, రోడ్డు ప్రమాదాలు, ఈతరాక నీటిలో పడిచనిపోతున్నారని డబ్ల్యూహెచ్‌వో పేర్కొంది. ఇక అబ్కారీ ఆదాయమే లక్ష్యంగా సర్కారు ముందుకుపోతున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ఏడేళ్లలో నాలుగుసార్లు మద్యం రేట్లను పెంచింది. 2015లో ఎనిమిది శాతం, 2017లో 10 శాతం వరకు పెంచింది. 2019 డిసెంబర్‌లో 20 శాతం, ఆ తర్వాత 2021 మేలో కరోనా సమయంలో మరో 22 శాతం దాకా పెంచింది. కరోనా సమయంలో అన్ని రాష్ట్రాల్లో పెంచిన సెస్సు ఆ తర్వాత తీసేసినా మన రాష్ట్రంలో మాత్రం కంటిన్యూ చేస్తున్నారు. దీన్ని కరోనా సెస్ అని చూపకుండా ఇతర పన్నుల్లో కలిపేశారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మద్యంపై మన రాష్ట్రంలో ఎక్కువగా వసూలు చేస్తున్నారు. చీప్ లిక్కర్ ధర విషయంలో మన రాష్ట్రానికి, కర్ణాటక రాష్ట్రానికి నలభై, యాభై రూపాయల తేడా ఉంది. లిక్కర్ టాక్స్‌లు, లైసెన్స్‌ఫీజులు, అప్లికేషన్ ఫీజులు, డిస్టలరీస్ లైసెన్స్ ఫీజులు కూడా మనదగ్గర ఎక్కువగా ఉన్నాయి. తెలంగాణ వచ్చాక లైసెన్స్, అప్లికేషన్ ఫీజు డబుల్, ట్రిపుల్ చేశారు. దాంతోపాటు అర్థరాత్రి దాకా అమ్ముతున్నారు. ఖజానాకు మద్యంతో మస్తు ఆమ్దనీ వస్తున్నా ఇంకా పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్లు పెడుతున్నది. వైన్ షాపులకు అర్థరాత్రివరకు అనుమతి ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి రెండేళ్లకోసారి ఎక్సైజ్ పాలసీ మారుతుంది. 2019 నవంబర్ నుంచి 2021 అక్టోబర్ వరకు ఉన్న పాలసీని కరోనా, ఇతర కారణాలతో నవంబర్ ఆఖరి వరకు పొడిగించారు. ప్రస్తుత రాష్ట్రవ్యాప్తంగా 2,216వైన్ షాపులు నడుస్తున్నాయి. ఈ రెండేళ్లల్లో రూ.54,583 కోట్ల విలువైన లిక్కర్ సేల్ అయింది. రెండేళ్లలో లిక్కర్‌పై ట్యాక్సుల రూపంలో ప్రభుత్వానికి ఇంచుమించుగా రూ.38,200 కోట్ల రెవెన్యూ సమకూరింది. ఇది కాకుండా వైన్‌షాపుల లైసెన్స్‌ఫీజు, అప్లికేషన్ల ఫీజుతో మరోమూడువేల కోట్ల దాకా వచ్చింది. స్వరాష్ట్రంలో విద్యా, వైద్యంపై ఖర్చు పెరగాల్సిన నేపథ్యంలో ఈ విధంగా లిక్కర్ను ప్రోత్సహించడం దురదృష్టకరం. ●

# నీటి పరిరక్షణ సామాజిక బాధ్యత

రామ కిష్టయ్య సంగనభట్ల

నీరు ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు ప్రాణాధారం. ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం మనిషి జీవించడానికి గాలి ఎంత అవసరమో నీరూ అంతేఅవసరం. నీరే లేకపోతే పచ్చని చెట్లు, పారే నదులు, జీవులు, మహాసముద్రాలు ఏమీ ఉండవు. ఇవేమీ లేకుండా ఎండిపోయిన మట్టిగడ్డలా ఉంటుంది భూమి. భూమి మీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. నీరు మూడు రూపాలలో ఉంటుంది. ఘనరూపం అంటే మంచుగడ్డల రూపంలోను, ద్రవ రూపం సముద్రాలు, నదులు, తాటకములు మొదలగునవి. వాయు రూపంలో భూమండలంపై 71శాతానికిపైగా ఆవరించి ఉంది. కొత్త కొత్త సమ్మేళన పదార్థాలతోను, విషపూరిత రసాయన పదార్థాలతోను నీరు కలుషితమవుతున్నది. అలా కలుషితమైన జలము, జలచక్రము ద్వారా తిరిగి ఆవిరి రూపం ధరిస్తుంది. ఈ క్రమంలో ఆ జలం తనలోని ఇతర కలుషిత పదార్థాలను, అనగా రసాయన పదార్థాలను కూడా కలుపుకొని వాయురూపంలో మేఘాలుగా మారి అక్కడి వాతావరణం అనుకూలించగానే ద్రవించి తిరిగి వర్షరూపంలో తిరిగి భూమిని చేరుతున్నది. ఆ కలుషిత మేఘాలు వర్షించినప్పుడు రంగులలో వర్షం కురవడం, ఆమ్లవర్షాలు కురవడం సర్వసాధారణం. దాంతో ప్రకృతికి అపార నష్టం జరుగుతున్నది. జీవ వ్యవస్థలో నీరు మంచి ద్రావణి. ఇందులో చాలా వరకు లవణాలు కరుగుతాయి. అందుకే దాన్ని విశ్వవ్యాప్త ద్రావణి అంటారు. ఇంచుమించు అన్ని జీవరసాయనాలు నీటిలో కరుగుతాయి. ఇందువల్ల నీరు జీవ పదార్థాల రవాణాకు తోడ్పడుతుంది. నీటి ఎద్దడిని ప్రపంచంలో 80 దేశాలు ఎదుర్కొంటున్నాయి. గొంతు తడుపుకునే చుక్క నీటికోసం మైళ్లకు మైళ్ల నడిచిపోవాల్సిన పరిస్థితిలో కూడా ప్రజలు ఉన్నారు. మంచినీళ్ల దొరకక కుంటల్లో, గుంటల్లో అడుగు బొడుగు మురికి నీటినే తాగాల్సిన దుస్థితిలో ఎంతో మంది ఉన్నారు. వేసవిలో చాలా చోట్ల నీటి కొరత మూలంగా, కనీసం తాగునీరు దొరకక ఎంతో మంది బిందెలతో బహుదూరం కిలోమీటర్ల వరకు నడిచి వెళ్లి తాగునీటిని తెచ్చు



కునే అనివార్య పరిస్థితులను చూస్తూనే ఉన్నాం. మంచినీటి కంటే సముద్రపు నీరు చాలా ఎక్కువ పరిమాణంలో ఉంది. మనం నివసించే భూగోళంలో ఉన్న నీటివనరులలో 99 శాతం ఉన్నది ఉప్పునీరే. ఇది 97శాతం సముద్రాల్లోనే ఉంది. మిగతాది నదులు, చెరువుల్లో ఉంది. తాగడానికి పనికొచ్చే నీరు ఒకశాతం మాత్రమే. ఇందులో చెరువుల్లో 0.86 శాతం, నదుల్లో 0.02 శాతం ఉండగా మిగిలినవి భూగర్భజలాలు. ప్రపంచవ్యాప్తంగా తాగడానికి ఉపయోగపడే నీరు 0.3శాతం మాత్రమే. నీటితో జీవం అంకురించింది. ప్రకృతి మనుగడ నీటితోనే కొనసాగుతోంది. జీవవైవిధ్య పరిరక్షణ జీవం జలంతోనే సాధ్యమవుతుంది. ఇవన్నీ తెలిసినా నీటిని వృథా చేస్తున్నాం. నీటి వనరుల్ని వ్యర్థాలతో కలుషితం చేస్తున్నాం. ప్రపంచంలో కోట్లాది మంది తాగడానికి నీరు లేక దాహంతో అల్లాడిపోతుంటే మనకు అందుబాటులో ఉన్న నీటిని వృథా చేస్తున్నాం. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2050 నాటికి ఈ భూమ్మీద తాగడానికి పుష్కలమైన నీరు ఉండనే ఉండదని, ప్రజలు స్నానాలు చేయడం మానేసి శరీరానికి రసాయనిక లేపనాలు రాసుకుంటారనీ (కెమికల్ బాత్), వాటితోనే స్నానాలు చేస్తారనీ, దేశ సరిహద్దుల్లో కాపలా కాయాల్సిన సైనికులు నీటి వనరుల చుట్టూ కాపలా కాసే పరిస్థితి ఉంటుందని, తలంటుకోవడానికి నీరు సరిపోక ప్రజలందరూ బోడిగుండుతో జీవిస్తారనీ, స్త్రీ,పురుషులందరూ రోజూ తల షేవ్ చేసుకునే పరిస్థితి వస్తుందని దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వ్యాఖ్యానించారంటే పరిస్థితి ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు. భారత్‌లో సింధునాగరికత, ఈజిప్టు లో నైలునది నాగరికత ఇలా ప్రపంచ నాగరికతలు నదీతీరాలు, నీటి వనరులకు సమీప ప్రాంతంలో విలసిల్లాయి. భారత చరిత్రంతా జలవనరులతోనే ముడిపడి ఉంది. నీటిని పరిరక్షించుకోవాలనే నినాదాన్ని ప్రాచీన నాగరికతలు వెల్లడించాయి. భారతీయులకు నీటి నిలువ తెలుసుకనుకే నదులను పూజించే ఆచారం ఉంది. నీటిని పూజించి, నదులకు, చెరువులకు, జలాశయాలకు హారుతలిస్తారు. నీటిని వృథా చేయడం సృష్టికి, భగవత్తత్వానికి, సమస్త ప్రాణకోటికి వ్యతిరేకమని పురాణాలు, ప్రాచీన గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవడం, వృథాను అరికట్టడం, పొదుపుగా వాడటం, పునర్వినియోగం తదితరాలన్నింటికీ ప్రాధాన్యం ఇవ్వాలి. ●

# ఆ 11 మంది ఖైదీల విడుదల అమానవీయం

మామిండ్ల రమేష్‌రాజా

ఇది నాది అన్న చోట నమ్మకం, విశ్వాసం కోల్పోవాల్సి వస్తుంది. న్యాయం జరిగింది అనుకొని మనసు కుదుటపడేలోపే అన్యాయం జరుగుతూపోతుంది. దోషులు నిర్దోషులవుతున్నారు. బాధితురాలికేమో తాను దోషిగా మారటం, భయం, అభద్రతా, మనోవ్యధతో కూడిన జీవిత కాలం శిక్ష కానుకగా అందుతుంది. ఆమెకు అండగా నిలబడినోళ్ల ఊచలు లెక్కించాల్సి వస్తుంది. ఇది 75ఏళ్ల స్వతంత్ర భారతంలో ఘనంగా జరుపుకుంటున్న ఆజాదీకా అమృత్ ఉత్సవాల వేళ అమలైన శాసనం. గుజరాత్‌కు చెందిన బిల్కిస్ బానో సామూహిక లైంగికదాడి, హత్యలు, హత్యాచారం కేసుల్లో జీవిత ఖైదు అనుభవిస్తున్న 11 మందిని ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15న క్షమాభిక్ష పెట్టి విడుదల చేసింది. 2002లో దేశవ్యాప్తంగా గుజరాత్‌లో జరిగిన మారణహోమం గురించి తెలియనివారుండరు. ఒకే కుటుంబంలో ఏడుగురిని క్రూరంగా చంపేశారు. తల్లిని, బిడ్డని లైంగిక దాడి చేసి హత్య చేశారు. అదే ఘటనలో లైంగిక దాడికి గురైన ఐదు నెలల గర్భవతి బిల్కిస్ బానో చనిపోయింది అనుకుని వదిలేసి వెళ్లారు. ఆమె మూడేళ్ల పాప తలను రాళ్లతో పగులకొట్టిచంపారు. ఈ అమానవీయ ఘటన ఆనాడు యావత్ ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ కేసు విషయంలో జాతీయ మానవ హక్కుల సంఘం స్పందించింది. సుప్రీంకోర్టు జోక్యం చేసుకుంది. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా గుజరాత్ నుంచి మహారాష్ట్రకు కేసు బదిలీచేయబడింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కోర్టు ఆరేళ్ల విచారణ తర్వాత నేరనిర్ధారణ చేసి జనవరి 21, 2008న 11 మందికి జీవిత ఖైదు విధించింది. దీనిని ముంబై హైకోర్టు, సుప్రీంకోర్టు సమర్థించాయి. గోద్రా ఘటన సమయంలో నరేంద్రమోడీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఇప్పుడు వారిని విడుదల చేసే సమయంలో నరేంద్రమోడీ ప్రధానమంత్రిగా ఉండటం గమనార్హం. వచ్చే ఏడాది ఆ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో వీరిని విడుదల చేసినట్లు స్పష్టంగా అర్థమవుతుంది. 1992 యాక్ట్ ప్రకారం విడుదల చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం 2012 సుప్రీంకోర్టు సూచనలు పట్టించుకోలేదు. సిబిఐని సంప్రదించలేదు. సలహాలు తీసుకోలేదు. సిబిఐ విచారణ జరిగిన నేరస్తుల విషయంలో ఖైదీలను విడుదల చేయరు. కానీ ఆ రాష్ట్ర



కాషాయ పాలకుల సత్ప్రవర్తన పేరుతో ఖైదీలకు రెమిషన్ను కల్పించారు. దానిని తక్షణమే రద్దు చేయాలని దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా మూకదాడులు చేసే విచ్చిన్నకర, ఉన్మాదశక్తులకు బలాన్ని, భరోసా కల్పించే చర్యల్లో భాగంగా దీనిని చూడొచ్చు. వచ్చే ఎన్నికల్లో మైనార్టీలుగా ఉన్న ప్రజానీకానికి వీరి విడుదల హెచ్చరిక లాంటిదే. నయానోభయానో లొంగదీసి అధికారాన్ని చేజిక్కించుకునే కుట్రలు ప్రారంభమయ్యాయి. జైలు నుంచి విడుదలైన ఉన్మాద మూకను విశ్వహిందూ పరిషత్, మనువాదులు పూలమాలలతో స్వాగతించారు. సన్మానాలు చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మహిళలతో రాఖీలు కట్టించారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవం అంటూ నవ్విపోదురు కాగా నాకేటి సిగ్గు అన్నట్లు వారి ప్రవర్తన వికాట్టహాసం చేస్తోంది. సభ్య సమాజం తలదించుకునేలా ఈ మృగాల విడుదల చేసే సమయంలో ఎర్రకోట నుంచి ఏలికలు నారీశక్తి గురించి ప్రగల్భాలు పలికారు. ఇప్పటికే ఆరువేల మంది పౌరులు, మహిళా సంఘాలు, హక్కుల కార్యకర్తలు సుప్రీం కోర్టుకు లేఖరాశారు. న్యాయంపట్ల మహిళల విశ్వాసాన్ని పెంపొందించాలని, 11 మంది దోషులకు రెమిషన్ రద్దుచేయాలని, వారిని శిక్ష అనుభవించేందుకు తిరిగి జైలుకు పంపాలని ఆ లేఖలో డిమాండ్ చేశారు. ఇలాంటి రోజు వస్తుందని బిల్కిస్‌బానో కలలో కూడా ఊహించి ఉండరు. ఇప్పుడు ఆమె భద్రత ప్రశ్నార్థకంగా మారుతుంది. ఆమె కండ్లముందు ఖైదీలు తమ అధికారాన్ని, కండకావరాన్ని ప్రదర్శించక ఉండరు. అందుకే మనువాదులొస్తున్నారు జాగ్రత్త! వారి నుంచి తప్పించుకోండి. ఒక్కో ఊరు ఉన్నావో అవుతుంది. మరో ఊరు కథువాగా మారుతుంది. హత్రాస్ లాంటి ఘటనలు మనల్ని చుట్టుమేట్టేస్తాయి. మనువాదుల వికృత రాక్షసక్రీడలు నవ భారతంలో నిత్యం నాట్యం చేస్తాయి. అధికారానికి ధర్మం కొత్త భాష్యం చెబుతుంది. బిల్కిస్ బానో నోట జవాబు దొరకని మిలియన్ డాలర్ల ప్రశ్న? 'నా ఒక్క దాని కోసమే కాదు, న్యాయస్థానాల్లో న్యాయం కోసం పోరాడుతున్న మహిళలందరికోసం. ప్రశాంతంగా, నిర్భయంగా జీవించే నా హక్కును తిరిగి ఇవ్వాలి అంటుంది ఆమె. ప్రశ్నించే గొంతుకలపై ఉపా లాంటి నల్లచట్టాలు ప్రయోగించి వ్యవస్థీకృత హత్యలకు పాల్పడుతున్న వారి నుంచి బిల్కిస్ బానో అడుగుతున్న న్యాయాన్ని తిరిగి ఆశించడం అత్యాశ అవుతుందేమో! ●

(రచయిత: రాష్ట్రకార్యదర్శి, సీపీఐ(యం.యల్) లిబరేషన్ తెలంగాణ)

# ఢిల్లీ ఎయిమ్స్ ఉద్యోగులపై మనీలాండరింగ్ కేసు

## 2.9 కోట్ల బ్యాంకు డిపాజిట్లు, స్థిరాస్తులు జప్తు

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు మంగళవారం ఢిల్లీలోని ఎయిమ్స్ ఆప్తమాలజి విభాగంలో జరిగిన అవకతవకలపై ఇద్దరు ఉద్యోగులకు చెందినరూ.3.68 కోట్ల రూపాయల బ్యాంకు డిపాజిట్లు, ఇతర స్థిరాస్తులను జప్తుచేసింది. కొవిడ్ వ్యాప్తిసందర్భంగా ఎయిమ్స్‌లోని అప్తమాలజీ కేంద్రంలో పలు లోపాలు వెలుగులోకి వచ్చాయని ఇడి నిగ్గుతేల్చింది.



మహమ్మారి వ్యాప్తి సమయంలో ఒక కంపెనీకి చెల్లింపులు విడుదలయ్యాయని అయితే ఆ కంపెనీ లినెన్ ఇతర నిల్వ ఉత్పత్తులేవీకూడా సరఫరా చేయకుండానే చెల్లింపులు జరిపారని గుర్తించింది. ఎయిమ్స్‌లోని డా.రాజేంద్రప్రసాద్ సెంటర్ ఫర్ ఆప్తాల్మిక్ సైన్సెస్‌లో ఈ లోపాలు కనిపించాయి. ఢిల్లీపోలీసులు దాఖలుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి అధికారులు మనీలాండరింగ్‌కేసులు దాఖలుచేసారు. ఇందుకు సంబంధించి ఎయిమ్స్ ఉద్యోగి బిజేందర్‌కుమార్ మరికొందరిపై కేసులునమోదుచేసారు. కరోనాకాలంలో స్నేహ ఎంటర్‌ప్రైజెస్‌కు ఎలాంటి ఉత్పత్తులు సరఫరాలేకుండానే చెల్లింపులుజరిపారని ఎఫ్ఐఆర్‌లో పొందుపరిచారు. బిజేంద్రకుమార్ ఈ విభాగంలో అడ్మిన్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. ఆర్‌పిసి చీఫ్ డా.అతుల్‌కుమార్‌కు అసిస్టెంట్‌గాపనిచేస్తున్న వ్యక్తి సాయంతో బోగస్ ఇండెంట్లు సృష్టించారు. అలాగే బోగస్ సరఫరా ఉత్తర్వులు కూడా సృష్టించి స్నేహ ఎంటర్‌ప్రైజెస్‌కు చెల్లింపులు జరిపినట్లు తేలింది.

ఈ వ్యవహారంలో కుమార్ నకిలీ డెలివరీ చలాన్లు సృష్టించాడు. వాటిలో తనిఖీ నోట్లు కూడా ఉన్నాయి. తద్వారా 13.43 కోట్లు సంస్థకు విడుదలయ్యే విధంగా కృషిచేసాడు. ఇందులో కొంతమొత్తం వెచ్చించి 70 లక్షలతో రెండు స్థిరాస్తులను కూడా కొనుగోలుచేసాడు. స్నేహ ఎంటర్‌ప్రైజెస్ యజమాని స్నేహారాణి ఈ మొత్తా లను తన సొంతఖాతాలకు మళ్లించి ఈ వ్యవహారంలో కుమ్మక్కయిన వారికి చెల్లింపులు జరిపినట్లు ఇడి వెల్లడించింది. స్థిరాస్తులతోపాటు 2.98 కోట్లవరకూ ఉన్న స్నేహ ఎంటర్‌ప్రైజెస్ బ్యాంకు డిపాజిట్లుకూడా జప్తుచేసిన ఇడి మనీలాండరింగ్ కింద కేసునమోదుచేసి దర్యాప్తులుజరుపుతోంది.

# సకాలంలో నిర్ణయాలు తీసుకోని ప్రభుత్వం



## నాట్కాన్ సదస్సులో కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** దేశంలో మౌలికవనరులన్నీ ఉన్నాయని, అందుకు తగిన టెక్నాలజీ కూడా అందుబాటులో ఉందని, భారత్‌లో భవిష్యత్తు మౌలికవనరులరంగం అత్యంత పటిష్టంగా ఉందని, ప్రభుత్వం సకాలంలో నిర్ణయం తీసుకుంటే అద్భుతాలు చేయవచ్చని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ప్రభుత్వం సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడమే ఒక సమస్య అని గడ్కరీ పేర్కొన్నారు. ఇటీవలికాలంలో గడ్కరీ కేంద్ర ప్రభుత్వంపై పరోక్షంగా చురకలు అంటిస్తున్న సంగతి తెలిసిందే. తాను పాల్గొనే ప్రతి వేదికపైనా ప్రభుత్వ యంత్రాంగంపై చురకలు వేస్తూనే ఉన్నారు. నితిన్ గడ్కరీకి, ప్రధానిమోడీమధ్య అంతరాలు పెరుగుతున్నట్లు ఈ వ్యాఖ్యలు స్పష్టంచేస్తున్నాయి. రెండు రోజుల క్రితమే ప్రధానిమోడీ దేశంలో ఇపుడు అన్నింటా విజయవంతం అవుతున్నామని, అనేక మైలురాళ్లు దాటుకుని వస్తున్నామని, ఇపుడు అమృతకాలం నడుస్తోందని అంటే స్వర్ణయుగం కొనసాగుతోందని వెల్లడించిన సంగతి తెలిసిందే. ఇందుకు భిన్నంగా కేంద్ర మంత్రి గడ్కరీ నాట్కాన్2022 సదస్సులో పాల్గొనిచేసిన వ్యాఖ్యలు ఇపుడు ఇద్దరిమధ్య అంతరాలను స్పష్టంచేస్తున్నాయి. కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్ల సంఘం నిర్వహించిన సదస్సులో గడ్కరీ పాల్గొని చేసిన వ్యాఖ్యలు ఇపుడు ఎన్‌డిఎ నేతల్లో ఆలోచనలను పెంచాయి. బిజెపి నేతలు మాత్రం ఏ ఒక్కప్రభుత్వంపైనా గడ్కరీ ఈ వ్యాఖ్యలు చేయలేదని, సహజధోరణిలో ప్రభుత్వాలపై చేసారని సమర్థిస్తున్నారు. గత వారం లోనే గడ్కరీని బిజెపి పార్లమెంటరీ బోర్డునుంచి తప్పించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి బిజెపి జాతీయ అధ్యక్షులుగా పనిచేసిన వారు ఈ శక్తివంతమైన బోర్డులో కొనసాగుతున్నారు. రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా వంటి వారు ఉన్న బోర్డులో గడ్కరీని తప్పించడం కొంత ఆయనకు నచ్చకపోయినప్పటికీ ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. బిజెపి సైద్ధాంతిక గురువు ఆర్ఎస్ఎస్ నుంచి వచ్చిన బలమైన నాయకునిగా గుర్తింపు పొందిన గడ్కరీ ఇటీవలికాలంలో చేస్తున్న వ్యాఖ్యలు అధికార బిజెపికి చురకలు అంటిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలే నాగ్‌పూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో నేటి రాజకీయాలు ఎక్కువగా పవర్‌ప్లేతో కూడుకుంటున్నాయని, కొన్ని సందర్భాల్లో రాజకీయాలనుంచి నిష్క్రమించాలన్న ఆలోచనలు కూడా వస్తుంటాయని అన్నారు. బిజెపి అధికారంలోకి రావడానికి దివంగత ప్రధాని వాజ్‌పేయి, ఎల్‌కె అధ్వాని, దీన్‌దయాల్ ఉపాధ్యయలే కారణమని వారి కృషివల్లనే నేడు దేశంలోను, కొన్ని రాష్ట్రాల్లోను బిజెపి అధికారంలోకి రాగలిగిందని చెప్పారు. 1980లో ముంబయిలో జరిగిన బిజెపి సదస్సులో వాజ్‌పేయి వ్యాఖ్యలను ప్రస్తావించారు. అంధకారం అదృశ్యం అవుతుందని, రవి ఉదయిస్తాడని, కమలం ప్రకాశిస్తుందని ఆరోజు వస్తుందని చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. ఆసదస్సులో తాను కూడా ఉన్నానని, ప్రతి ఒక్కరు ఆ ప్రసంగం విన్నారని ఆరోజు అటల్‌జీ, అధ్వానిజీ, దీన్‌దయాల్‌జీ చేసిన కృషి కారణంగానే ప్రధాని మోడీ నాయకత్వంలో దేశంలోని కొన్ని రాష్ట్రాల్లోను, కేంద్రంలోను బిజెపి అధికారంలో ఉందన్నారు.

# రాజ్యాంగ ధర్మాసనానికి శివసేన వైరివర్గాల పిటిషన్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** మహారాష్ట్రలో సంభవించిన రాజకీయ పరిణామాలు తదనంతరం రెండుగ్రూపులు సుప్రీంకోర్టులో పలు పిటిషన్లను దాఖలుచేయడంతో సుప్రీంకోర్టు మంగళవారం రెండువర్గాల వాదనలను విచారించేందుకు పూర్తిస్థాయి రాజ్యాంగధర్మాసనానికి నివేదించింది. ఐదుగురుసభ్యులున్న రాజ్యాంగ ధర్మాసనం శివసేన వైరివర్గాలపిటిషన్లను విచారించాల్సి ఉంది. పార్టీ ఫిరాయింపు, విలీనం, అనర్హతలపై పిటిషన్లు దాఖలయిన సంగతి తెలిసిందే. రాజ్యాంగధర్మాసనం విచారణకు గురువారం ఈ పిటిషన్లను జాబితాచేయాలని, అలాగే ఎన్నికల సంఘం కూడా ఈలోపు ఎలాంటి ఉత్తర్వుల జారీచేయవద్దని ఆదేశాలు జారీచేసింది. వైరి వర్గం ఏక్‌నాథ్‌షిండే తమదే అసలైన శివసేన అని పార్టీ గుర్తు తమకే కేటాయించాలని కోరుతూ పిటిషన్ దాఖలుచేసింది.



చీఫ్‌జస్టిస్ ఎన్వీరమణ ఆధ్వర్యంలోని బెంచ్ ఈ పిటిషన్లను అన్నీ రాజ్యాంగపరమైన అంశాలతో ముడి పడి ఉందని, రాజ్యాంగంలోని పదో అధికరణానికి సంబంధించినవి కావడంతో స్పీకర్, గవర్నర్, న్యాయవ్యవస్థ సమీక్షకు అవసరమవుతున్నందున రాజ్యాంగ ధర్మాసనం విచారణ అనివార్యమని వెల్లడించారు. నబామ్ రెబియా కేసుకు సంబంధించి రాజ్యాంగంలోని పదో అధికరణం వివాదాస్పదం అయిందని, అందువల్లనే పూర్తిస్థాయి విచారణకు సంబంధించి రాజ్యాంగధర్మాసనం విచారణ అవసరం అవుతున్నదని పేర్కొన్నారు. ఎన్వీరమణ అధ్యక్షతన ఉన్న బెంచ్‌లో కృష్ణ మురారి, హిమాకోహ్లీలు కూడా ఉన్నారు. రాజ్యాంగదర్మాసనానికి నివేదించిన తర్వాతనేఎన్నికల సంఘం పార్టీ గుర్తుకేటాయింపు, ఎవరికి పార్టీ చెందుతుందన్న అంశాలపై బెంచ్‌నిర్ణయిస్తుందని న్యాయమూర్తులు పేర్కొన్నారు. స్పీకర్ తొలగించడంవల్ల అనర్హత పిటిషన్ల విచారణకు అడ్డంకులు కల్పించినట్లవుతుందా అనే అంశంపై విచారణచేయాల్సి ఉందనిసూచించారు. రాజ్యాంగ అధికరణం 32, 226 ప్రకారం చూస్తే అనర్హత విచారణలక్రమంలో ఒక వ్యక్తి లేదా ఎన్నికైన ప్రజాప్రతినిధి చర్యల కారణంగా కోర్టు ఆతడిపై అనర్హత వేటు వేస్తుందా అనేది పరిశీలనచేయాలిసన ఉందని బెంచ్ వెల్లడించింది. అలాగే సభలో ప్రస్తుతం అనర్హత పిటిషన్లు ఏదశలో ఉన్నాయన్న అంశంకూడా పరిగణనలోనికి తీసుకోవాలన్నారు. మహారాష్ట్రలోని ఇటీవల తలెత్తిన రాజకీయ సంక్షోభానికి సంబంధించి దాఖలయిన పెండింగ్ పిటిషన్లను కూడా విచారిస్తుందని సుప్రీం బెంచ్ వెల్లడించింది.



# హర్యానా బిజెపినేత సోనాలి ఫొగట్ గుండెపోటుతో మృతి

**ఛండీఘర్,ఆగస్టు 23:** హర్యానా రాష్ట్ర బిజెపి నాయకురాలు, నటి సోనాలి ఫొగట్ తీవ్ర గుండెపోటు కారణంగా సోమవారం రాత్రి పొద్దుపోయాక హఠాన్మరణం చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తన సిబ్బందితోకలిసి గోవాకువెళ్లిన సమయంలోనే ఈ విషాదంచోటుచేసుకుంది. బిగ్‌బాస్ 14 కంటెస్టెంట్‌గా ఆమెనుప్రేక్షకులు ఇప్పటికీ గుర్తుంచుకుంటారు. ఆ తర్వాత ఆమెకు ఎంతోప్రజాదరణ లభించింది. టిక్‌టాక్‌లోనూ ఆమె ఎంతో పాపులర్‌స్టార్. 2019 హర్యానా ఎన్నికల్లో అదంపూర్‌నుంచి బిజెపి టికెట్‌పై ఆమె రాష్ట్ర శాసనసభకు పోటీచేసి ఓటమి చెందారు. ఇటీవలే కాంగ్రెస్‌నుంచి బిజెపిలో చేరిన ఆమె కులదీప్ బిష్ణోయ్‌పై ఆమె అప్పట్లో పోటీచేసారు. ఏక్ మా జో లాఖన్‌కే లియే బనీ అమ్మ అనే టివిసీరియన్‌లో 2016లో మొట్టమొదటిసారి సోనాలి నటించింది. తర్వాతకూడా పలుచిత్రాల్లో కనిపించింది. 2016 డిసెంబరులో 42 ఏళ్ల భర్త సంజయ్ ఫొగట్‌ను కోల్పోయింది. వ్యవసాయ క్షేత్రంలో అనుమానాస్పద రీతిలో ఆయన మరణించారు. సోనాలికి ఒక కుమార్తె ఉంది. కాగా ఫొగట్ మృతిపై సోదరి సంచలన వ్యాఖ్యలు చేసారు. తన సోదరి మృతి అనుమానాస్పదంగా ఉందని, ఫుడ్‌పాయిజన్‌వల్లే సోనాలి తీవ్ర అనారోగ్యానికి గురయ్యా రన్నారు.

# అధ్యక్ష పదవిపై రాహుల్‌ను ఒత్తిడిచేయకూడదు

## మధ్యప్రదేశ్ మాజీ సిఎం దిగ్విజయ్‌సింగ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించాలని రాహుల్ గాంధీపై ఒత్తిడి తీసుకురావడం మంచిది కాదని పార్టీ సీనియర్‌నేత మధ్యప్రదేశహ మాజీసిఎం దిగ్విజయ్‌సింగ్ పేర్కొన్నారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ముందురోజే కాంగ్రెస్ అధ్యక్షబాధ్యతల స్వీకరణపై రాహుల్ తన మనసు మార్చుకోవాలని చేసిన విజ్ఞప్తిపై దిగ్విజయ్‌స్పందించారు. కాంగ్రెస్ అధ్యక్షబాధ్యతలు స్వీకరించేందుకు రాహుల్ గాంధీకి ఇష్టం లేకుంటే మనం ఒత్తిడి చేయకూడదని అన్నారు. అయితే రాహుల్‌గాంధీ భారత్‌జోడో యాత్ర నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. అయితే 2019 ఎన్నికల తర్వాత ఆయన కాంగ్రెస్ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు తిరస్కరించడంతో అప్పటినుంచి అధ్యక్షపదవిపై సందిగ్ధత అలుముకుంటూనే ఉంది. వచ్చే నెల 20వ తేదీలోపు కాంగ్రెస్ పార్టీ కొత్త చీఫ్‌ను ఎన్నుకోవాల్సి ఉండగా పార్టీశ్రేణులు మాత్రం రాహుల్ గాంధీయే మళ్లీ బాధ్యతలుచేపట్టాలన్న డిమాండ్ అత్యధికంగా వినిపిస్తోంది. రాహుల్‌గాంధీ బాధ్యతలుచేపట్టాలన్న అభ్యర్థన దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిందేనని అయితే ఆ నిర్ణయం రాహుల్‌గాంధీ వైఖరిపై ఆధారపడి ఉందని, ఎవ్వరినీ ఎలా ఒత్తిడచేయగలమని మేం అందరినీ ఇందుకు సంబంధించి సమాన ప్రాతినిధ్యం కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. పార్టీ భవిష్యత్తు ప్రకాశించాలన్నదే మా అభిమతమని ఆయన అన్నారు. ముందురోజే అశోక్ గెహ్లోత్ రాహుల్‌ను పార్టీ అధ్యక్ష బాధ్యతలుచేపట్టాలని విజ్ఞప్తిచేసిన సంగతి తెలిసిందే. రాహుల్‌గాంధీ పార్టీ అధ్యక్షుడుగా రానిపక్షంలో దేశంలోని కాంగ్రెస్ వాదులకు నిరాశేనని ఆయన అనేకమంది నేతలు, కార్యకర్తలు ఇళ్లకే పరిమితం అవుతారని, పార్టీపరంగా అందరూ బాధపడాల్సి ఉంటుందన్నారు.



తనంత తానుగానే రాహుల్ ఈ పదవికి అంగీకారం తెలపాలని దేశవ్యాప్తంగా ఉన్న కాంగ్రెస్‌కార్యకర్తల సెంటిమెంట్‌ను పరిగణనలోనికి తీసుకుని రాహుల్ ముందడుగువేయాలని సూచించారు. గెహ్లోత్‌సైతం ఇదే భావన వ్యక్తంచేసారు. రాహుల్ పార్టీ అధ్యక్షుడు కావాలన్నదే ఏకాభిప్రాయమని మరో నిర్ణయానికి తావులేదని అన్నారు. అందువల్ల ఆయన అంగీకరించాల్సిందేనని అన్నారు. గాంధీ లేక గాంధీయేతర కుటుంబ వాదన ఇపుడు అనవసరమని పార్టీపరమైన బాధ్యతలకు ఈ భావన అవసరం లేదన్నారు. గాంధీయేతర కుటుంబాలనుంచి పార్టీ అధ్యక్షబాధ్యతలుచేపట్టాలన్న ప్రతిపాదనలపై రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లోత్ పేరు కూడా ఇపుడు చక్కర్లు కొడుతోంది.

# భారత విద్యార్థులకు గుడ్‌న్యూస్..

## వీసాల జారీపై చైనా కీలక ప్రకటన

**బీజింగ్, ఆగస్టు 23:** కరోనా మహమ్మారి కారణంగా విధించిన లాక్‌డౌన్‌తో చైనా నుంచి వందల మంది భారత విద్యార్థులు స్వదేశానికి తిరిగి వచ్చారు. కొవిడ్ ఆంక్షలు కొనసాగుతున్న నేపథ్యంలో దాదాపు రెండేళ్లుగా ఇక్కడే ఉండిపోయారు. తాజాగా వీసాలపై నిరీక్షణకు తెరదించుతూ భారత విద్యార్థులకు చైనా శుభవార్త అందించింది. దాదాపు రెండేళ్ల తర్వాత తిరిగి చైనాకు వెళ్లేందుకు వీసాలు జారీచేసే ప్రణాళిక చేస్తున్నట్లు ప్రకటించింది. స్టూడెంట్ వీసాలతో పాటు బిజినెస్ వంటి వివిధ కేటగిరీల వీసాలుకూడా జారీచేయనున్నట్లు చైనా విదేశాంగ శాఖ ట్వీట్‌చేసింది. 'భారత విద్యార్థులకు శుభాకాంక్షలు. మీ సహనం విలువైనదని రుజువైంది. నేను నిజంగా మీ ఉత్సాహాన్ని, సంతోషాన్ని పంచుకోగలను. తిరిగి చైనాకు వచ్చేందుకు స్వాగతం' అంటూ ట్వీట్ చేశారు చైనా విదేశాంగ శాఖ ఆసియా వ్యవహారాల కౌన్సెలర్ జి రోంగ్. భారత విద్యార్థులు, వ్యాపారవేత్తలు, కుటుంబాలకు వర్కింగ్ వీసాల జారీపై న్యూఢిల్లీలోని చైనా ఎంబసీ వివరణాత్మక ప్రకటనను ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఈ ప్రకటన ప్రకారం చైనాలో ఉన్నత విద్య చదవాలనుకుంటున్న కొత్త విద్యార్థులు, చైనా నుంచి తిరిగి వచ్చిన విద్యార్థులకు ఎక్స్1 వీసాలు జారీచేయనున్నారు. కొత్తగా వెళ్లే విద్యార్థులు ఒరిజినల్ అడ్మిషన్ లెటర్‌ను అందించాల్సి ఉంటుంది. మిగిలిన వారు చైనా యూనివర్సిటీల నుంచి అనుమతి పత్రాలను అందించాలి. చైనాలో కరోనా ఆంక్షలతో స్వదేశానికి తిరిగి వచ్చి సుమారు 23వేల మంది విద్యార్థులు చిక్కుకుపోయారు. రెండేళ్లుగా తిరిగి వెళ్లేందుకు వీసాల కోసం నిరీక్షిస్తున్నారు. చైనాకు తిరిగి వచ్చే విద్యార్థుల వివరాలను అందించాలని ఇటీవల చైనా కోరింది. దీంతో వందల మంది విద్యార్థుల జాబితాను చైనాకు అందించింది భారత్. మరోవైపు ఇరు దేశాల మధ్య నేరుగా విమాన రాకపోకలు లేకపోవడం విద్యార్థులకు ఇబ్బంది కలిగించనుంది. కొద్ది వారాల క్రితం శ్రీలంక, పాకిస్థాన్, రష్యా సహా పలు దేశాలకు చెందిన విద్యార్థులు చార్టెడ్ ఫ్లైట్స్ ద్వారా చైనాకు చేరుకున్నారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 8586, మృతులు 48

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,43,57,546

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్‌ఆగస్టు23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 8586కేసులు నమోదయ్యాయి.48మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,57,546కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,33,624మంది కోలుకోగా 96,506మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,416కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.59 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,85,566కి చేరగా,79,25,645మంది వరకు కోలుకున్నారు.1,48,196మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,45,310కి చేరింది.అందులో 66,66,731మంది కోలుకున్నారు.70,719మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,42,099కి చేరింది.అందులో 39,91,342మంది కోలుకున్నారు.40,216మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,63,913కి చేరింది.అందులో 35,20,038మంది కోలుకున్నారు.38,033మంది మరణించారు.

# శ్రీలంకకు వస్తే రాజపక్షకు పూర్తి భద్రత కల్పించండి

## ప్రస్తుత అధ్యక్షుడికి మానవహక్కుల కమిషన్ లేఖ

**కొలంబో,ఆగస్టు 23:** శ్రీలంకలోని అత్యున్నత స్థాయి మానవహక్కుల సంస్థ పరారీలో ఉన్న గోటబయ రాజపక్షకు దేశంలోకి వస్తే పూర్తి భద్రత కల్పించాలని ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింగేకు విజ్ఞప్తిచేసింది. సంక్షోభంలో ఉన్న శ్రీలంకకకు విదేశాల్లో తలదాచుకుంటున్న మాజీ అధ్యక్షుడిని దేశంలోకి అనుమతించి ఆయనకు పూర్తిభద్రత కల్పించాలని విజ్ఞప్తిచేసింది. ఎలంక మానవహక్కులకమిషన్ఇందుకు సంబంధించి దేశ అధ్యక్షుడికి లేఖరాసింది. బెదిరింపులతో బలవంతంగా రాజపక్ష రాజీనామాచేయాల్సి వచ్చింది. ప్రభుత్వంకూడా ఆయనకు సరైన భద్రత కల్పించడంలో విఫలం అయినందువల్లనే ఆయన దేశం వీడాల్సి వచ్చిందని వివరించింది. ఇపుడు మాజీ అధ్యక్షుడు ఆయన కుటుంబం దేశానికి రావాలని భావిస్తున్నారని, అయితే దేశంలో నెలకొన్న పరిస్థితులవల్ల మాజీ అధ్యక్షుడు ఆయన కుటుంబం దేశానికి రాకపోవడమే మంచిదన్న సూచనలు కూడా ప్రభుత్వంనుంచి వెళ్లాయని మానవహక్కుల కమిషన్ వివరించింది. అయితే ఈ విధానం రాజ్యాంగంలో ప్రతి పౌరునికి ఉన్న ప్రాథమిక హక్కుల హామీని విస్మరించినట్లవుతుందని రాజ్యాంగంలోని 14వ అధికరణం (1)(ఐ) కింద ప్రతి పౌరుడికి శ్రీలంకకు తిరిగివచ్చే స్వేచ్ఛ ఉన్నదని వివరించింది. వారికి ప్రాణ హాని ఉన్నందువల్లనే రాజపక్ష కుటుంబం దేశానికి తిరిగి రాలేకపోతున్నదని, శ్రీలంక ప్రభుత్వం ఇందుకు సంబంధించి మాజీ అధ్యక్షుడి కుటుంబానికి పూర్తి భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరింది. అయితే రాజపక్ష దేశానికి ఎప్పుడు తిరిగి వస్తారన్న అంశంపై స్పష్టత ఏదీ లేదు. ఆయన సోదరుడు ఉదయంగ వీరతుంగా గత వారంలో చెప్పినట్లు బుధవారం దేశానికి వస్తారన్న సమాచారం ప్రభుత్వానికి ఏదీ లేదని తేలింది. 73 ఏళ్ల రాజపక్ష దేశంనుంచి మాల్దీవులు ఆపై సింగపూర్ అటుగా ప్రస్తుతం బ్యాంకాక్‌లోని ఒక హోటల్‌లో నివసిస్తున్నారు. హోటల్ గదికే పరిమితం అయి ఉండటం అనేది నరకంగా ఉందని దేశానికి తిరిగివెళ్లాలని భావిస్తున్నట్లు రాజపక్ష వర్గీయులు చెపుతున్నారు. రాజపక్ష దేశంలోకి వచ్చే హక్కు కలిగి ఉన్నారని, అయితే ఆయన అధికార దుర్వినియోగంపై పూర్తిస్థాయి విచారణ ఎదుర్కొనాల్సి ఉంటుందని ప్రతిపక్షం ఎస్‌జెబి స్పష్టంచేసింది. మాజీ అధ్యక్షులకు ఉన్న హక్కులు వినియోగించుకోవచ్చని శ్రీలంక రాజ్యాంగం చెపుతోంది. వందకోట్ల డాలర్ల రుణసౌకర్యాన్ని కూడా రాజపక్ష ప్రభుత్వం దుర్వినియోగంచేసిందని ఎస్‌జెబి ఆరోపించింది.

# భారీ కుట్ర విఫలం!



## ప్రధాని మోడీ పర్యటనకు ముందు

## పంజాబ్‌లో భారీగా ఆయుధాలు లభ్యం

**ఛండీగఢ్, ఆగస్టు 23:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పంజాబ్ పర్యటన ఏర్పాట్లను అధికారులు శరవేగంగా పూర్తి చేస్తున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా భద్రతాదళాలు భారత్-పాక్ పరిహద్దుల వద్దచేపట్టిన తనిఖీల్లో భారీ ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స (బిఎస్ఎఫ్) పంజాబ్ పోలీస్ కౌంటర్ ఇంటెలిజెన్స్ విభాగం మంగళవారం అత్యాధునిక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ పాకిస్థాన్ నుంచి భారత్‌లోకి అక్ర మంగా తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సరిహద్దు భద్రతా దళం పంజాబ్ లోని భారత్-పాకిస్థాన్ సరిహద్దులో పెట్రోలింగ్ చేస్తున్న సమయంలో సరిహద్దు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఆయుధాలను స్వాధీనం చేసుకుంది. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సిబ్బంది తెల్లవారుజామున, సీమా బాల్ సిబ్బంది ఫిరోజ్ పూర్ సెక్టార్ నుంచి ఆరు మ్యాగజైన్‌లతో కూడిన మూడు ఎకె సిరీస్ రైఫిల్స్, నాలుగు మ్యాగజైన్‌లతో కూడిన రెండు ఎం3 సబ్-మెషిన్ గన్‌లు, రెండు మ్యాగజైన్‌లతో రెండు మ్యాగ జైన్‌లను తెల్లవారుజామున స్వాధీనం చేసు కున్నారు. ఈ ఆయుధాలు పాకిస్థానన నుంచి అక్రమంగా తరలిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ పంజాబ్ పర్యటన సందర్భంగా రాష్ట్రంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రధాని మోడీ మొహాలీ పర్యటన పంజాబ్ పోలీసులు ఆదివారం భద్రతను కట్టుదిట్టం చేయడంతో పాటు వాహనాల తనిఖీలు చేశారు. ఆగస్టు 24న మొహాలీలోని ముల్లన్‌పూర్‌లో హోమీ భాభా కేన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌ను ప్రధాని ప్రారంభించనున్నారు.

# ఒక్కరోజులో 4.43 లక్షల కొత్త కేసులు

**జెనీవా, ఆగస్టు 23:** ప్రపంచదేశాల్లో కరోనా కొత్తకేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గడచిన 24 గంటల్లోనే 4.43 లక్షలమందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,219 మందికి కరోనాసోకి వరాఇలో 831 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా మంగళ వారం నాటికి 61.19 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 64.74 లక్షలమంది చని పోయారు. మరో 43,756 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 57.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.89 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.96 లక్షలమంది చనిపోయారు. మరో 9337 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.32కోట్లకుపైగా నమోదు అయ్యాయి. మరో 49.19 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.33 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.17 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 10.67 కోట్లకుపైగా నమోదుకాగా మరో 50.63 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొ త్తం 18. 05 కోట్ల మందికి కరోనా సోకి 14.61 లక్షలమంది చనిపోయారు. 13,092 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.17 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.75 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవు తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.33 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.23 లక్షలమంది చనిపోయారు. మరో 10,549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.12 కోట్లకుపైనే.

**ప్రపంచంలో 61.19 కోట్లకు పెరిగిన కరోనా కేసులు**

**64.74కు చేరుకున్న మరణాలు**



# మసీదుల్లో లౌడ్ స్పీకర్లను నిషేధించలేం

## కర్ణాటక హైకోర్టు కీలక తీర్పు

**బెంగళూరు, ఆగస్టు 23:** ముస్లింల మసీదుల్లో లౌడ్ స్పీకర్ల నుంచి వచ్చే శబ్దంపై యుపి, కర్ణాటకల్లో బిజెపి ప్రభుత్వాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం కర్ణాటక హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. లౌడ్ స్పీకర్ల వల్ల వచ్చే శబ్దకాల్యుష్యం, ఇతర మతాల ప్రాథమిక హక్కులకు భంగం వంటి విమర్శల నేపథ్యంలో హైకోర్టు తీర్పు ప్రాధాన్యం సంతరించుకుంది. మసీదులలో అజాన్, అందులో కంటెంట్‌పై అభ్యంతరాలు లేవనెత్తిన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని కర్ణాటక హైకోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ఇది భారత రాజ్యాంగంలో పొందుపరచబడిన మత స్వేచ్ఛ హక్కని పేర్కొంది. అయితే రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు అనుమతించదగిన డెసిబుల్ స్థాయిల కంటే ఎక్కువ లౌడ్‌స్పీకర్లు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్‌లను ఉపయోగితంచకూడదని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. కర్ణాటకలోని మసీదుల్లో అభ్యంతరకర పదాలను ఉపయోగించారని, ప్రార్థనల కోసం ఉపయోగించే లౌడ్‌స్పీకర్‌లు, యాంప్లిఫైయర్లను స్వాధీనం చేసుకున్నారని పేర్కొంటూ మసీదుల్లో అజాన్‌ను నిలిపివేయాలని కోరుతూ బెంగళూరు పౌరుడు చంద్రశేఖర్ ఈ పిల్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన కర్ణాటక హైకోర్టు, కీలక ఆదేశాలు ఇచ్చింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 (1) వారి స్వంత మతన్ని స్వేచ్ఛగా ప్రకటించడానికి, ఆచరించడానికి, ప్రచారం చేయడానికి వ్యక్తులందరికీ ప్రాథమిక హక్కును అందిస్తుందని హైకోర్టు పేర్కొంది. అయితే పైన పేర్కొన్న హక్కు సంపూర్ణ హక్కు కాదు కానీ పబ్లిక్ ఆర్డర్, నైతికత, ఆరోగ్యం ఆధారంగా పరిమితులకు లోబడి ఉంటుందని తెలిపింది. అలాగే రాజ్యాంగంలోని పార్ట్111లోని ఇతర నిబంధనలకు లోబడి ఉంటుందని బెంచ్ పేర్కొంది. నిస్సందేహంగా, పిటిషనర్‌తో పాటు ఇతర విశ్వాసాల విశ్వాసులకు వారి మతాన్ని ఆచరించే హక్కు ఉందని పేర్కొంది. అజాన్ లేదా అధాన్ అనేది ప్రార్థనలు చేయడానికి పిలువు. అయితే అజాన్ లేదా అధాన్‌లోని అంశాలు పిటిషనర్‌తో పాటు ఇతర మతాలకు చెందిన వ్యక్తులకు హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కును ఉల్లంఘిస్తున్నాయనే వాదనను అంగీకరించలేమని కోర్టు పేర్కొంది. తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే మరియు జస్టిస్ ఎస్ విశ్వజిత్ శెట్టితో కూడిన డివిజన్ బెంచ్ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25, 26 భారతీయ నాగరికత లక్షణమైన మత సహనం యొక్క సూత్రాన్ని కలిగి ఉందని గుర్తుచేసింది.

# యాసిన్‌మాలిక్ హాజరుకు జమ్ముకోర్టు నో!

**శ్రీనగర్,ఆగస్టు 23:** కేంద్ర మాజీ మంత్రి కుమార్తె కిడ్నాప్‌కేసులో సాక్షులందరినీ క్రాస్ ఎగ్జామినేషన్ చేసేందుకు తనను కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యేందుకు అనుమతించాలని కాశ్మీర్ వేర్పాటువాద నాయకుడు యాసిన్ మాలిక్ చేసిన అభ్యర్థనను జమ్ముకోర్టు తోసిపుచ్చింది. కేంద్ర మాజీ మంత్రి ముఫ్తీ మహ్మద్‌సయీద్ కుమార్తె రుబైయా సయీద్‌ను 1989లో కిడ్నాప్‌చేసిన సంగతి తెలిసిందే. ఈ కిడ్నాప్‌చేసిన నిందితుల్లో యాసిన్ మాలిక్ కూడా ఉన్నారని రుబైయా సయీద్ కోర్టుకు తెలిపింది. ఈమేరకు ఆమె కోర్టులో వాంగ్మూలం ఇచ్చింది. అయితే ఆమెను క్రాస్ ఎగ్జామినేషన్‌చేసేందుకు కోర్టుకు హాజరయ్యేందుకు తనను అనుమతించాలన్న యాసిన్ విజ్ఞప్తిని కోర్టు అంగీకరించలేదు. అంతేకాకుండా సయీద్‌కు కోర్టుకు హాజరుకావాలని బెయిలబుల్ వారంట్ జారీచేసింది. గత నెలలో జరిగిన విచారణలోనే మాలిక్‌ను తనను కిడ్నాప్‌చేసిన వారిలో ఉన్నారని గుర్తించింది. సిబిఐ కౌన్సెల్ వివరాలప్రకారం జమ్ముకోర్టు మాలిక్ అభ్యర్థనను తోసిపుచ్చింది.



ఇందుకు సంబంధించి హైకోర్టు ఈ కేసులో ఉన్న నిందితులందరినీ వర్చువల్ విధానంలోనే విచారణచేయాలంది. ఈ ఆదేశాలకు యాసిన్‌కు అనుమతివ్వలేమని జమ్ము కోర్టు వెల్లడించింది. వచ్చే వాయిదా సెప్టెంబరు 21వ తేదీన హాజరుకావాలని రుంబైయ్యా సయీద్‌కు వారంట్ జారీచేసింది.

ఎమ్మెల్సీ కవిత ఇంటిపై దాడి ఘటనలో

## 26 మంది బిజెపి నేతలపై కేసు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత ఇంటిపై దాడికి సంబంధించిన ఘటనలో బిజెపి నేతలు, కార్యకర్తలపై బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మొత్తం 26 మందిపై ఐపిసి 341, 147, 148, 353, 332, 509రెడ్‌విత్ 149 సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 14లోని ఎమ్మెల్సీ కవిత నివాసం వద్ద సోమవారం బిజెపి నేతలు ఆందోళన నిర్వహించారు. బిజెపి, బిజెవైఎం, మహిళామోర్చా కార్యకర్తలు ఎమ్మెల్సీ కవిత ఇంటిని ముట్టడించేందుకు ప్రయత్నించారు. అయితే అక్కడే ఉన్న టిఆర్ఎస్ కార్యకర్తలకు, బిజెపి నేతలకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ ఘటనలో కొంతమందికి గాయాలయ్యాయి. పోలీసులు బిజెపి కార్యకర్తలను వ్యాన్‌లలో ఎక్కిం చుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో 41 సిఆర్‌పిసి కింద నోటీసులు జారీచేసి, అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపే అవకాశం ఉందని చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన పోలీస్ అధికారి తెలిపారు.

## ముగిసిన దోస్త్ ఫేజ్-2 దరఖాస్తు గడువు

రిజిస్ట్రేషన్ చేసుకున్న 27,264 మంది

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)లో ఫేజ్-2 రిజిస్ట్రేషన్ల గడువు సోమవారంతో ముగిసింది. ఫేజ్-2 ముగిసే సరికి 27,264 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా.. వారిలో 26,848 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేశారని తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, దోస్త్-2022 కన్వీనర్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి తెలిపారు. ఫేజ్-2లో రాష్ట్ర వ్యాప్తంగా 52,670 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారని తెలిపారు. ఫేజ్-1 లో సీట్లు పొందిన విద్యార్థుల్లో గడువు ముగిసే సరికి 86,185 మంది ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేశారని తెలిపారు. ఫేజ్-2లో సీట్ల కేటాయింపును ఈ నెల 27న చేపట్టనున్నట్టు చెప్పారు. ఫేజ్-2లో సీటును పొందిన విద్యార్థులు ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 10 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఫేజ్-3 రిజిస్ట్రేషన్లకు ఈ నెల 29 నుంచి సెప్టెంబర్ 12 వరకు అవకాశం కల్పించినట్టు లింబాద్రి తెలిపారు.



గాయపడిన ప్రయాణికులను ఆసుపత్రికి తరలిస్తున్న దృశ్యం

## అదుపుతప్పి ఆటో బోల్తా

20 మందికి గాయాలు

**యాచారం, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని సెకండ్‌హాస్ హోటల్ ముందు ప్రయాణికులతో వెళ్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడడంతో ఆటోలో ప్రయాణిస్తున్న సుమారు 20 మంది ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. మేడిపల్లి గ్రామానికి చెందిన గౌర అంజయ్య తీవ్రంగా గాయపడడంతో కాలు, చేయి విరిగిపోయింది. ఆయనతో పాటు మరికొంత మంది కూడా తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్పందించిన స్థానికులు, పోలీసులు బోల్తా పడిన ఆటోను పక్కకు జరిపి గాయపడిన ప్రయాణికులను 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

## సంక్షేమ హాస్టళ్ల నిర్వహణను విస్మరించిన టిఆర్ఎస్

టిజెఎస్ అధ్యక్షుడు కోదండరామ్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువుల కోసం వచ్చే సంక్షేమ హాస్టళ్ల నిర్వహణ బాధ్యతను టీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందని టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ.కోదండరామ్ విమర్శించారు. మంగళవారం విద్యార్థి జన సమితి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏర్పాటు చేసిన సంక్షేమ హాస్టళ్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ హాస్టల్ మొజంజాహి మార్కెట్‌ను కోదండరామ్ సందర్శించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లలో చాలా రకాలుగా సమస్యలు ఉన్నాయనీ, మెస్ చార్జీలు ప్రభుత్వం చాలా తక్కువగా ఇవ్వడం వల్ల పౌష్టికాహారానికి దూరంగా ఉంటూ శారీరక సమస్యలతో మానసికంగా కుంగిపోయి చదువుకు దూరం అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే బియ్యం అస్సలు బాగోలేకపోవడంతో వంటానికి చాలా ఇబ్బంది అవుతున్నదని ఆరోపించారు. వెంటనే సంక్షేమ, గురుకుల హాస్టళ్లకు ఇచ్చే బియ్యాన్ని మార్చి మంచి బియ్యం అందించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాబు మహాజన్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల సందర్శన కార్యక్రమంతో హాస్టళ్ల సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి జన సమితి ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ సలీం పాషా తదితరులు పాల్గొన్నారు.

## రేపటి నుండి సినిమా షూటింగ్‌లకు క్లాప్

ప్రొడ్యూసర్స్ గిల్డ్ నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** తెలుగు చలన చిత్ర పరిశ్రమలో షూటింగ్‌లకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఈ నెల 25వ తేదీ నుండి షూటింగ్‌లను తిరిగి ప్రారంభించనున్నట్లు ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రకటించింది. ఈ మేరకు దీనికి సంబంధించి మంగళవారం ఈ విషయాన్ని తెలిపింది. సినిమా షూటింగ్‌లను ప్రాధాన్యతా క్రమంలో అనుమతించనున్నట్లు వెల్లడించింది. కరోనా వైరస్ మహమ్మారి నేపథ్యంలో మారిన పరిస్థితులు, భారీగా పెరిగిన చిత్ర నిర్మాణ వ్యయం, హీరోలు, డైరక్టర్ల భారీ పారిదోషికాలతో సహా, కనీస వేతనాలు పెంచాలని టెక్నీషియన్స్, జూనియర్ ఆర్టిస్టులు సమ్మెకు దిగడం, మరోపక్క ప్రధానంగా భారీ బడ్జెట్ సినిమాలు సైతం థియేటర్లలో ప్రారంభమైన దరుణంలో ఓటీటీల్లో కూడా విడుదల కావడం వంటి పరిణామాల నేపథ్యంలో నిర్మాతలు ఆర్థిక నష్టాలను చవిచూడాల్సి న పరిస్థితి ఏర్పడిందని ప్రొడ్యూసర్స్ గిల్డ్ భావించింది. సినీ నిర్మాణ వ్యయాన్ని నియంత్రించే విషయమ ఈ నెల 1వ తేదీ నుండి షూటింగ్‌లను నిలిపివేస్తూ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ నిర్ణయానికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సైతం తన పూర్తి మద్దతు ప్రకటించింది. చిత్ర నిర్మాణ సమస్యలకు పరిష్కారం నిమిత్తం కమిటీలను ఏర్పాటు చేసింది. ఒక్కో సమస్య పరిష్కారానికి ఒక్కో కమిటీకి బాధ్యతలు అప్పగించ వాటితో చర్చలు జరిపారు. అలాగే కొందరు స్టార్ హీరోలతో సంప్రదింపులు జరిపి వారి పారితోషికాన్ని తగ్గించుకునేందుకు ఒప్పించారు. అలాగే సినిమా థియేటర్లలో విడుదలైన 8 వారాల తర్వాతే ఓటీటీలోకి తీసుకు రావాలని నిర్ణయించారు. అలాగే థియేటర్లు, మల్టీప్లెక్స్‌లలో టికెట్ ధరలు, తిను బండారాల ధరలను ప్రేక్షకులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో వీటన్నింటి నుండి వచ్చిన అభిప్రాయాలు, సూచనలను పరిగణలోకి తీసుకుని ప్రొడ్యూసర్స్ గిల్డ్ సినిమా షూటింగ్‌లను పున:ప్రారంభించాలని నిర్ణయించింది.

## నల్ల చట్టాలు మీవి.. సంక్షేమ పథకాలు మావి!

కేంద్రమంత్రి అమిత్‌షా మాటలు హేయం: మంత్రి హరీశ్‌రావు



బీడీ కార్మికులకు పింఛన్ల మంజూరు పత్రాలు అందిస్తున్న మంత్రి హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి తీరు సామాన్య ప్రజ లను ఇబ్బందులు పెట్టేలా ఉన్నాయని.. నల్ల చట్టాలు అమలు చేసిన ప్రభుత్వం బిజెపని..రైతు ప్రజా సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వామని..ప్రజలను తప్పుదారి పట్టించేలా చూస్తున్న కేంద్ర ప్రభుత్వంపై ప్రతి ఒక్కరూ అలోచన చేయాలని రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు కోరారు. జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ల మంగళవారం నిర్వహించిన కృతజ్ఞత సభలో అయన పాల్గొని మాట్లాడారు. ఉపాధి హామీ పథకం డబ్బులు మంజూరు చేయడంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఉపాధి హామీ పథకంలో అనేక అంక్షలు పెట్టి రూ.1.12 కోట్లు ఉపాధి కూలీలను ఇబ్బందులు చేసే విధంగా కేంద్రం కొత్త జీవో తెచ్చిందని అరోపించారు. బడా బడా వ్యాపారులపైన ఉన్న ప్రేమ ఉపాధి హామీ పథకం కూలీల మీద లేదని ఉపాధి హామీలో 10 వేల కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు. దేశ వ్యాప్తంగా వేలాది కోట్ల రూపాయలు ఉపాధి హామీ పథకం కింద పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలన్నారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. కోడి గుడ్డు మీద ఈకలుపీకే ప్రయత్నం కేంద్రం చేస్తుందన్నారు.

**బీడీ కార్మికులకు ఫించన్ల మంజూరు పత్రాల అందజేత**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు రద్దు చేయాలని కేంద్రంలోన బిజెపి చెబుతుందని ఉచితాలు రద్దు కాదు బిజెపి పార్టీని మనం రద్దు చేయాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం 218 మంది బీడీ కార్మికులకు ఫించన్ల మంజూరు పత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. బీడీ కార్మికుల కోసం అలోచించిన నాయకుడు ఒక్క సిఎం కెసిఆర్ మాత్రమేనని రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల మందికి బీడీ పింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో ఎక్కడ కూడా బీడీ కార్మికులకు పింఛన్ ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మరో 2,896 దేవాలయాల్లో ధూపదీప నైవేద్యం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాలలో అమలు చేస్తున్న దూపదీప నైవేద్యం పథకం కింద కొత్తగా మరో 2896 దేవాలయాలు చేరనున్నాయి. ప్రస్తుతం ఈ పథకం కింద 3645 దేవాలయాలకు నిధులు అందుతుండగా, కొత్తగా ప్రతిపాదనలు అందిన దేవాలయాలతో కలిపి మొత్తంగా ఆ సంఖ్య 6541కి చేరనుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వేల సంఖ్యలో దేవాలయాలు ఉన్నాయి. అయితే, వాటిలో చాలా వరకు నిధుల కొరతతో ఎలాంటి పూజాదికాలు లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. వివిధ బ్రాహ్మణ సంఘాల విజ్ఞప్తి మేరకు అప్పటి ప్రభుత్వాలు ధూప దీప నైవేద్యాల కోసం ప్రతీ దేవాలయానికి రూ.2500 కేటాయించేవి. 8 ఏళ్ల క్రితం తెలంగాణ రాష్ట్రం ఏర్పడటంతో టీఆర్ఎస్ ప్రభుత్వం నిరాదరణకు గురైన దేవాలయాలపై దృష్టి సారించింది. ఎలాంటి కనీస వసతులు లేని దేవాలయాల్లో దూపదీప నైవేద్యాల కోసం ప్రభుత్వం ప్రతీ నెలా విడుదల చేస్తున్న రూ.2500ను భారీగా పెంచింది. ఈ మొత్తాన్ని రూ.6000 గా నిర్ణయించింది. అప్పటి నుంచీ ప్రతీ ఏడాది బడ్జెట్‌లో ఇందుకోసం ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3645 దూపదీప నైవేద్యం పథకం అమలవుతుండగా, ప్రతీ నెలా ఒక్కో దేవాలయానికి రూ. 6000 విడుదల చేస్తున్నారు. ఇందుకు గాను ప్రభుత్వం ఏటా రూ.26.24 లక్షలను విడుదల చేస్తున్నది. కాగా, రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల సంఖ్య పెరగడంతో ప్రస్తుత సంవత్సరం మరికొన్ని దేవాలయాలకు ఈ పథకాన్ని విస్తరింపజేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఆయా దేవాలయాల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా, కొత్తగా 2896 దరఖాస్తులు దేవాదాయ శాఖకు అందాయి. వీటిలో జిహెచ్‌ఎంసి బయట నుంచి 1160 దరఖాస్తులు అందగా, జిహెచ్‌ఎంసి పరిధిలో 1736 దరఖాస్తులు దేవాదాయ శాఖకు అందాయి. ఈ దరఖాస్తులకు ప్రభుత్వం ఆమోదం తెలిపితే ఇకపై దూపదీప నైవేద్యం పథకం కింద మొత్తం 6541 దేవాలయాలకు నిధులు అందనున్నాయి. ఇందులో భాగంగా 47.09 కోట్లు ప్రభుత్వం వ్యయం చేయనుంది. కాగా, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్ రెడ్డి చొరవతో దేవాలయాలలో ధూపదీప నైవేద్యం పథకం కింద ప్రతీ ఏటా ప్రభుత్వం నిధులు విడుదల చేసే దేవాలయాల సంఖ్య పెరుగుతున్నది.

## నరేంద్రమోడీ పాలనలో ప్రజలకు కన్నీళ్లు, కష్టాలు

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్రమోడీ పాలనలో ప్రజాస్వామ్యం లోటు, మతోన్మాదం, అవినీతి, అక్రమాలు, ఆర్థిక కష్టాలు రోజురోజుకు పెచ్చుమీరుతున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలివేసిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలను కార్పోరేట్ శక్తులకు దోచి పెడుతున్నదని ధ్వజమెత్తారు. సిపిఐ హైదరాబాద్ జిల్లా 23వ మహా సభలు మంగళవారం షాలీమార్ ఫంక్షన్ హాల్‌లో ప్రారంభమైన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ఉపాధి లేక నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో అసలే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతుంటే పట్టించుకోకుండా మోదీ ప్రభుత్వం వైవిధ్య భరితమైన సుసంపన్నమైన సంస్కృతి, సాంప్రదాయాలు కలిగిన భారత దేశాన్ని మతతత్వ దేశంగా మార్చే కుట్ర జరుగుతున్నదని ఆరోపించారు. దేశంలో దళితులు, ముస్లింలు లక్ష్యంగా దాడులు పెరిగాయని మతోన్మాదుల అరాచకాలను అడ్డుకునే శక్తి ఒక్క ఎర్ర జెండాకు మాత్రమే ఉందన్నారు. ఈ సభకు సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఇ.టి.నర్సింహ్మా అధ్యక్షత వహించగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు సయ్యద్ అజీజ్‌పాషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.ఎస్.బోస్, స్టాలిన్ పల్లా నరసింహారెడ్డి, ప్రముఖ సంఘ సేవకులు మోటూరి కృష్ణప్రసాద్, నాయకులు ఎం.నర్సింహా, ఆర్.శంకర్ నాయక్, జి.చంద్ర మోహన్‌గౌడ్, చాయాదేవి, పడాల నళిని, ఆర్.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు వందలాది మంది కార్యకర్తలు ఎర్ర జెండాలను చేబూని, ఎర్ర టి షర్టులను ధరించి హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి షాలిమార్ ఫంక్షన్ హాల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.



సభలో ప్రసంగిస్తున్న చాడ వెంకట్‌రెడ్డి

## ఆలస్యానికి కారణం, విశ్లేషణ అవసరం

- సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది రతన్ కె సింగ్
- మధ్యవర్తిత్వం కేసులకు సంబంధించి పురపాలక శాఖ అధికారులకు అవగాహన

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** నిర్మాణ పనుల ఆలస్యానికి కారణమైన కారణాలను గుర్తించడానికి చట్టంపై అవగాహన, తగిన శ్రద్ధ, సరైన జాప్యం విశ్లేషణ కోసం నిపుణుల నియామకం అవసరం అని భారత సుప్రింకోర్టు సీనియర్ న్యాయవాది రతన్ కె సింగ్ అన్నారు. తెలంగాణ పురపాలక శాఖకు చెందిన వివిధ విభాగాలకు ఇంజనీరింగ్, ఎగ్జిక్యూటివ్ అధికారులకు సిడిఎంఎ కార్యాలయంలో సీనియర్ న్యాయవాది రతన్ కె సింగ్ మద్యవర్తిత్వ సమస్యలపై సెషన్ నిర్వహించారు. ప్రదానంగా నిర్మాణం, ఇంజనీరింగ్, మౌలికసదుపాయాలు, గనుల రంగంలో దేశీయ, అంతర్జాతీయ మద్యవర్తిత్వాలకు సంబంధించిన అంశాలను వివరించారు.

ఆలస్యం జరిగినప్పుడు బేస్‌లైన్ ప్రోగ్రామ్‌లను సిద్దం చేయడం, నవీకరించడం, సంభావ్య వివాదాలపై తగ్గించడం కోసం సమకాలీన రికార్డు కీపింగ్, ఆలస్యం విశ్లేషణ ఆవశ్యకతపై గురించి వివరించారు. యజమాని, కాంట్రాక్టర్ మధ్య ఒప్పందంలో ఒక నిబంధనగా అదేవిధంగా ఆలస్యం విశ్లేషణను అందించడానికి ఒక నిర్దిష్ట ఫార్మాట్‌లో బేస్‌లైన్ కార్యక్రమాల తయారీ, ఆవశ్యకత గురించి వివరించారు. ప్రోటోకాల్ ప్రకారం ఆలస్యం విశ్లేషణకు సంబంధించి ఆరు పద్ధతుల గురించి వివరించారు. ప్రాజెక్టులను పర్యవేక్షిస్తున్న అధికారులలో మార్పు, ఇతర వాటిని సరైన ఫార్మాట్‌లో డేటాను తయారు చేయాలన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన మొత్తం డాటాను ఎలక్ట్రానిక్‌గా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 100 మందికి పైగా అధికారులు హాజరు అయ్యారు. ప్రత్యేక ప్రధాన కార్యదిర్శ అరవింద్‌కుమార్, జలమండలి ఎండి దానకిశోర్, జిహెచ్‌ఎంసి కమిషనర్ లోకేష్‌కుమార్, సిడిఎంఎ డా.ఎన్.సత్యనారాయణ, ఎంఎయుడి సెక్రటరీ సుదర్శన్‌రెడ్డి, హెచ్‌జిసిఎల్ ఎండది సంతోష్‌తో పాటు పురపాలకకు సంబంధించిన అధికారులు హాజరు అయ్యారు.



## మాజీ మేయర్‌పై ఘట్‌కేసర్‌లో కేసు

కోర్టు ఆదేశాలతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి సెక్షన్



మాజీ మేయర్ రామ్మోహన్

**ఘట్‌కేసర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** దళితుల భూముల్లో జోక్యం చేసుకొని బెదిరింపులకు పాల్పడిన హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌పై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని సర్వేనంబర్ 89లోని 11-28 ఎకరాల దళితులకు చెందిన భూములలో రాజకీయ పలుకుబడితో తల దూర్చి సెటిల్‌మెంట్ చేస్తూ భయపెట్టించి మోసానికి పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఈ భూమి వ్యవహారంలో భాదితుడు బోడుప్పల్‌కు చెందిన బొమ్మకు మురళీ తనను రామ్మోహన్ బెదిరించి మోసానికి పాల్పడ్డారంటూ ఎల్‌బినగర్ కోర్టును ఆశ్రయించారు. ఈమేరకు ఈనెల 20న రామ్మోహన్ (49)పై 120బి, 384, 406, 420 ఐపిసీ, 3(ఎఫ్)(జి)(యు)(జెడ్), ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సిఆర్‌పిసి 156(3) సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. రామ్మోహన్‌తో పాటు ఈకేసులో సంబంధం ఉన్న మహాలక్ష్మి కన్‌స్ట్రక్షన్స్ ఎండి మరియాల తిరుమలరెడ్డిపై కూడా ఆయా సెక్షన్ కింద కేసు పెట్టారు. ఈమేరకు కోర్టు ఆదేశాలతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును మల్కాజ్‌గిరి ఏసీపీ గణేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ జరుగుతుందని ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టన్ ఎన్.చంద్రబాబు తెలిపారు.

## మతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి

దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలి: ఎంపి అసదుద్దీన్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** మతం పేరుతో విద్వేషాలు రెచ్చగొట్టవద్దని, దమ్ముంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపి అస దుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేశారు. ముస్లింలను విమర్శిస్తూ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యల్ని ఎంపి అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. ముస్లింలను విమర్శించడం బిజెపికి అలవాటుగా మారిందన్నారు. ఎర్రకోటపై నిల్చుని పెద్దపెద్ద ప్రసంగం ఇచ్చిన మోడీ.. చిత్తశుద్ధి ఉంటే ముస్లింలపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్న వారిపై చర్యలు తీసు కోవాలన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కల్గించాలని బిజెపి నేతలు చూస్తు న్నారని ఆయన ఆరోపించారు. హైదరాబాద్ అభివృద్ధిని బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్న ఓవైసి.. ఒక ఉపఎన్నిక కోసం ఇంతగా దిగజారుతారా అని ప్రశ్నించారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను అరెస్ట్ చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## రేపు ఫొటోగ్రఫీ పోటీల విజేతలకు బహుమతి ప్రదానం

సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్‌కుమార్



**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** ఫొటోగ్రఫీ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈనెల 25న అమీర్‌పేట గ్రీన్ పార్క్ హోటల్‌లో బహుమతులు, నగదు పురస్కారం అందజేయనున్నట్లు రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ అర్వింద్ కుమార్ తెలిపారు. ఈనెల 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో 5 కేటగిరీలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలచిన వారికి ఈనెల 25న అమీర్‌పేట గ్రీన్ ల్యాండ్స్‌లోని గ్రీన్ పార్క్ హోటల్‌లో ఉదయం 9 గంటలకు బహుమతులు, నగదు పురస్కారాలు అందించనున్నట్లు అర్వింద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో మొత్తం 96 మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారనీ, పోటీలకు అందిన 1200 ఫోటోలను జ్యూరి సభ్యులు పరిశీలించి ప్రతీ కేటగిరి నుంచి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు, ఐదు కన్సోలేషన్ బహుమతులు చొప్పున మొత్తం 40 బహుమతులు ఇవ్వాలని నిర్ణయించామని ఆయన తెలిపారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్‌లు ఫొటోగ్రఫీ పోటీల బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరవుతారని చెప్పారు. అలాగే, ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, రాష్ట్ర చలనచిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ కుర్మాచలం గౌరవ అతిథులుగా పాల్గొంటారని వెల్లడించారు. ఫొటోగ్రఫీ పోటీల బహుమతి గ్రహీతలందరికీ సమాచారం అందించినట్లు తెలిపారు. ఎంపిక అయిన ఫొటోగ్రాఫర్లు అందరూ నేరుగా ఈనెల 25న ఉదయం 9 గంటలకు అమీర్‌పేటలోని గ్రీన్ పార్క్ హోటల్‌కు రావాలని కోరారు. కాగా, ఈ బహుమతి ప్రదానోత్సవం సందర్భంగా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేశారు.

## అన్ని కులాలు, మతాల వారు స్వతంత్రం కోసం పోరాడారు: విహెచ్

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** స్వతంత్ర్యం కోసం అన్ని కులాలు, మతాల వారు పోరాటాలు చేశారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మట్లాడారు. బిజెపి అధికార ప్రతినిధి నుపుర్ శర్మ చేసిన వ్యాఖ్యలు అన్ని దేశాల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. ముస్లిం సోదరులను రెచ్చగొట్టే మాటలు మాట్లాడటం సరికాదన్నారు. తమ మతాన్ని పాటిస్తూ ఇతర మతాల వారిని గౌరవించడం సెక్యురిలజం అన్నారు. ఈ అధికారం ఎవరు ఇచ్చారన్నారు. దేశంలో హిందువులు మాత్రమే ఉండాలని ఆర్ఎస్ఎస్ వాళ్లు అనుకుంటున్నారన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే షకీల్ కూడా మట్లాడారన్నారు. ఇలా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే ఎన్నికల్లో పోటీ చేసే అర్హత ఉండకూడదన్నారు. ఎవరు కూడా ఇతర మతాలకు వ్యతిరేకంగా మాట్లాడితే ఎమ్మెల్యే పదవి కూడా పోవాలన్నారు. కర్ఫ్యూ ఉంటే చిన్న చితక వ్యాపారులు పనిచేసుకునే వారు ఏం కావాలన్నారు. టిఆర్ఎస్ షకీల్ కూడా మాట్లాడటం సరైంది కాదన్నారు. గుజరాత్ ప్రభుత్వం రేప్ చేసిన నేరస్తుల విడుదల చేయటం అంటే బ్లాక్ డే అన్నారు. సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎన్‌వి రమణ పదవి విమరణకుముందు దీని మీద చట్టం తీసుకుని వచ్చి ఇలా మాట్లాడకుండా చూడానల్నారు. ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేయాలన్నారు. రిటైర్డ్ జడ్జితో విచారణ చేపట్టాలన్నారు. అన్ని ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓట్ల రాజకీయాలు చేయవద్దన్నారు.



ఎఆర్ డీఎస్పీ కార్యాలయంలో దాడులు నిర్వహిస్తున్న ఎసిబి అధికారులు

## వికారాబాద్ ఎస్పీ కార్యాలయంలో ఎసిబి దాడులు

- లంచం తీసుకుంటూ పట్టుబడిన ఎఆర్ ఎఎస్ఐ ప్రేమ్‌సింగ్

**వికారాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఎసిబి వలకు జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు చిక్కారు. వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలోని ఆర్మడ్ రిజర్వు క్వాటర్స్‌లో ఏసీబీ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ కింద ప్లంబర్ గా పని చేసేందుకు పట్టణంలోని ఎన్నెపల్లికి చెందిన శ్రీకాంత్‌రెడ్డిని ఆర్మడ్ రిజర్వు అధికారులు ఉద్యోగంలో పెట్టుకున్నారు. ఉద్యోగంలో చేర్చుకునే ముందు ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ శ్రీకాంత్‌రెడ్డికి రూ.50 వేలు డిమాండ్ చేశారని, అందులో రూ.30 వేలు ఇచ్చినట్లు బాధితుడు తెలిపారు. మిగతా రూ.20 వేల కోసం శ్రీకాంత్‌రెడ్డిని తీవ్ర ఇబ్బందులు పెట్టగా..ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. మంగళవారం శ్రీకాంత్‌రెడ్డి మిగతా డబ్బులు ఇస్తానని రూ.15 వేలు ఏఆర్ ఏఎస్ఐ ప్రేమ్‌సింగ్ కి ఇస్తుండగా ఇస్తుండగా, ఏసీబీ అధికారులు ఒక్కసారిగా దాడులు చేసి పట్టుకున్నారు. ఏఎస్ఐ ని విచారించగా..ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ చెబితేనే డబ్బులు తీసుకున్నానని ఏసీబీ అధికారులకు విన్నవించుకున్నాడు. దీంతో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ ను సైతం అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ విషయమై ఏసీబీ డీఎస్పీ సూర్యనారాయణను మీడియా ప్రతినిధులు వివరాలు వెల్లడించాలని కోరగా, ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చేంత వరకు వివరాలు బయటపెట్టలేమని తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లోని రిజర్వాయర్లలో నీటి మట్టం వివరాలు

| రిజర్వాయర్ పేరు | నిల్వసామర్థ్యం (టిఎంసి) | ప్రస్తుత నిల్వ (టిఎంసి) | ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు) | అవుట్‌ఫ్లో (క్యూసెక్కులు) |
|---|---|---|---|---|
| **కృష్ణా పరీవాహకం** | | | | |
| ఆలమట్టి | 129.72 | 128.19 | 73,784 | 73,784 |
| నారాయణపూర్ | 37.64 | 35.36 | 73,818 | 68,884 |
| ఉజ్జయిని | 117.24 | 116.65 | 22,760 | 25,441 |
| జూరాల | 9.66 | 9.34 | 1,28,000 | 1,41,906 |
| తుంగభద్ర | 105.86 | 105.47 | 18,931 | 22,649 |
| శ్రీశైలం | 215.81 | 212.92 | 76,230 | 83,867 |
| నాగార్జునసాగర్ | 312.05 | 306.10 | 57,824 | 54,513 |
| మూసీ | 4.46 | 3.22 | 1,359 | 700 |
| పులిచింతల | 45.77 | 38.22 | 8,400 | 8.400 |
| **గోదావరి పరీవాహకం** | | | | |
| జైక్వాడి | 102.73 | 100.18 | 15,054 | 5,292 |
| సింగూరు | 29.91 | 28.46 | 517 | 590 |
| నిజాంసాగర్ | 17.80 | 16.72 | 1,700 | 1,700 |
| శ్రీరామసాగర్ | 90.31 | 85.36 | 26,840 | 17.062 |
| మధ్యమానేరు | 27.50 | 20.41 | 7,659 | 7,659 |
| దిగువ మానేరు | 24.07 | 20.42 | 9,160 | 2,789 |
| కడెం | 7.60 | 6.47 | 793 | 793 |
| శ్రీపాద ఎల్లంపల్లి | 20.18 | 16.74 | 42,423 | 21,395 |

# ప్రజలను సంఘటితం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

● వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి



**డిండి, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ప్రజలంతా ఐకమత్యంగా ఉండాల్సిన ఆవశ్యకత ఉన్నదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డిండి మండలకేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వజ్రోత్సవ ముగింపు వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈసందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమం వెనక ప్రజలను సంఘటితం చేసే ప్రయత్నం ఉన్నదని,స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో నూతన తరానికి ఆ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాల విలువ తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. స్వాతంత్ర్యానికి ముందు 150 ఏండ్ల ముందు తరాలు వివిధ మార్గాల్లో, వివిధ రూపాల్లో పోరాటం చేశారని, ఆంగ్లేయుల ఆర్థిక మూలాలను దెబ్బకొట్టేందుకు అనేక ఆందోళనలు, సహాయ నిరాకరణ కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలోని త్యాగాలు ప్రస్తుత తరానికి తెలియ జెప్పాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ 2 వారాల పాటు వజ్రోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టారని మంత్రి వివరించారు. రేపటి తరాల భవిష్యత్ కోసం గత చరిత్ర తాలూకు విషయాలను గ్రహించి రేపటికి బాటలు వేయాలని, ఈ మొలకెత్తిన విత్తనాల వెనక నేనున్నా మీకోసం అన్న సందేశం ఉన్నదని, రైతుబంధు,రైతుభీమా, కేసీఆర్ అండ ఉన్నదని తెలపడం దీని ఉద్దేశ్యమన్నారు. సాంకేతికత ద్వారా, భూమి నుండే రావాల్సి వుందని,ప్రపంచంలో 780 కోట్ల జనాభాకు కావాల్సిన ఆహారం ఏదో ఒక దేశం నుండి ఉత్పత్తి కావాల్సిందేనని, ప్రపంచ ఆహార అవసరాలను తీర్చాల్సిన బాధ్యత రైతాంగం మీద ఉన్నదన్నారు. మారుతున్న ఆహార అవసరాలకు అనుగుణంగా రైతులు విభిన్నమైన, వైవిధ్యమైన పంటలు పండించాల్సిన ఆవశ్యకత ఉన్నదని, అత్యాధునిక సాంకేతికత, కొత్త వంగడాలు, సాగు విధానాలను అనుసరించి రైతాంగం పంటల ఉత్పాదకతను పెంచుకోవాల్సిన అవశ్యకత ఉన్నదని, మార్కెట్ డిమాండ్ ను అనుసరించి రైతులు పంటలు పండిస్తే వ్యవసాయం లాభదాయకం అవుతుందన్నారు. దానికి భిన్నంగా సాగు విధానాలు ఉన్నందునే పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొన్నదన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైతులు పంటలు పండించేలా శిక్షణ ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. కేంద్రంలోని ప్రభుత్వానికి ఈ దిశగా చర్యలు తీసుకునే ఆలోచన లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఆకర్షణీయమైన నినాదాలు తప్ప ఆచరణాత్మక విధానాలు లేవన్నారు. అమెరికా తర్వాత మనదేశంలోనే అత్యధిక సాగుభూమి ఉన్నదన్నారు. చైనా మన కన్నా తక్కువ సాగుభూమి ఉన్నా ఎక్కువ ఉత్పాదకత ఉన్నదన్నారు. రూ.3.25 కోట్ల ఎకరాలలో దేశంలో పత్తి సాగు అవుతున్నదని, కానీ కేవలం 80 లక్షల ఎకరాలలో అమెరికా పత్తి సాగు చేస్తూ అత్యధిక ఉత్పత్తి చేస్తున్నదన్నారు. దేశంలో కూలీల కొరత అధిగమించేందుకు మోడీ 2014లో వ్యవసాయానికి ఉపాధిహామీ అనుసంధానం చేస్తామని అన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తే భారత ఆర్థిక వ్యవస్థను నడిపే శక్తి వ్యవసాయ రంగానికి ఉన్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం 9 విడతలలో రైతుబంధు పథకం కింద రూ.58 వేల కోట్లు రైతాంగానికి ఇచ్చారు

-రైతుభీమా, ఉచిత కరంటు, వ్యవసాయ మౌలిక సదుపాయాల కోసం రూ.3.75 లక్షల కోట్లు ఖర్చు పెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దేనన్నారు. రైతు కష్టం సమాజ ఉద్ధరణ కోసమేనని, సంక్షేమాన్ని, అభివృద్ధిని సమతూకం ముందుకు తీసుకెళ్తున్న ఒకే ఒక రాష్ట్రం తెలంగాణ అన్నారు. భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల నేపథ్యంలో దేవరకొండ నియోజకవర్గం డిండి వ్యవసాయ విత్తనోత్పత్తి క్షేత్రంలో విత్తనాలు, మొలకలతో 10 రోజులు శ్రమించి ముఖ్యమంత్రి కేసీఆర్, వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్రాలతో వజ్రోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ రూపొందించిన విత్తనోత్పత్తి క్షేత్రాన్ని సందర్శించి రూపకర్తలను మంత్రి ఈసందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, వ్యవసాయ శాఖ అడిషనల్ డైరెక్టర్ విజయకుమార్, అడిషనల్ కలెక్టర్ రాహుల్‌శర్మ, జిల్లా వ్యవసాయాధికారి సుచరిత, ఎడిఎ హుస్సేన్‌బాబు, రీజనల్ ఎడిఎ బీరప్ప, ఎ. హేమలత, అగ్రికల్చర్ ఫాంఏటలు నాగేశ్వర్, లక్ష్మీపతి, ఎంపిపి మాధవరం సునీతాజనార్ధన్‌రావు, స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మకాశన్న, ఎంపిటిసిలు ఎ.టి.రాధికాకృష్ణ, బూషిపాక వెంకటయ్య,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరంధాసు లక్ష్మమ్మపృథ్వయ్య, రైతుబంధు అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు, పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాసరావు, తూం నాగార్జునరెడ్డి, వైస్‌చైర్మన్, పేర్వాల జంగారెడ్డి,డీసీసీ నాగేశ్వర్, నివాల రవీందర్, పరుశురామ్, ఎస్‌ఐ సురేష్, సిఐ బాలిరెడ్డి, ఎఇ వదమేశ్వర్, వెంకటేష్, సాయిపల్లవి, నాయకులు గుర్రం రాములు, బల్మూల తిరుపతయ్య,మేకల కాశన్న,ఎం.ఏ.కలీమ్ పాల్గొన్నారు.

# సిసోడియాపై ఇడి కేసు

### ఢిల్లీ ఎక్సైజ్ అవినీతి కేసులో బిగుస్తున్న ఉచ్చు

### మిగిలిన 14 మందిపైనా కేసులు నమోదు

### సిబిఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు



**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** ఢిల్లీ ఎక్సైజ్ పాలసీలో అవకతవకలు చోటుచేసుకున్న ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కూడా మనీలాండరింగ్ కేసులు నమోదుచేసింది. డిప్యూటీ ముఖ్య మంత్రి మనీష్ సిసోడియా ఇతరులుపై కేసునమోదుచేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇడి మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎఫ్ఐఆర్‌ను నమోదుచేసింది. అలాగే ఇందుకు ఆధారాలుగా సిబిఐ ఎఫ్ఐఆర్‌ను పరిగణనలోనికి తీసుకుని సిసోడియా మరో 14 మందిపై కేసునమోదుచేసింది. గతవారంలోనే అటే ఈనెల 19వ తేదీ సిబిఐ ఢిల్లీ సిసోడియా నివాసం, ఢిల్లీ ఎక్సైజ్ కమిషనర్ అరవగోపికృష్ణ ఇతరులపై 19 చోట్ల దాడులుసోదాలు నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఏడు రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో ఈ తనిఖీలు నిర్వహించింది. ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్‌ప్రభుత్వంలో అనేక శాఖలు నిర్వహించిన సిసోడియా విద్యాశాఖతోపాటే ఎక్సైజ్‌శాఖను కూడా నిర్వహించారు. ఎక్సైజ్ కొత్తపాలసీ రూపకల్పనలో లోపాలు, అవకతవకలు ఉన్నట్లు రుజువయితే వాటిపైనా ఇడి అధికారులు దర్యాప్తుచేస్తారు. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా గత నెలలోనే ఈ పాలసీపై సిబిఐ దర్యాప్తునకు ఆదేశించారు. అంతేకాకుండా 11 మంది ఎక్సైజ్‌సిబ్బందినిసైతం సస్పెండ్‌చేసారు. అలాగే కేంద్రం కూడా కమిషనర్ ఆరవ గోపీకృష్ణను కూడా సస్పెండ్‌చేసింది. మనీష్ సిసోడియా కూడా గవర్నర్‌చెపుతున్న లోపాలపై సిబిఐ దర్యాప్తుచేయాలని డిమాండ్‌చేసారు. ఇడి తన దర్యాప్తులో వ్యక్తులు, కంపెనీల ప్రమేయంపై ఆరాతీస్తుంది. ఈ కుట్రలోభాగంగా అందిన సొమ్ములు, నగదు పిఎంఎల్ఎ కిందకు వస్తాయని, ఈ సొమ్ముద్వారానే అక్రమంగాను, లేదా బినామీ ఆస్తులు కూడబెట్టారా అన్న అంశంపై దర్యాప్తుచేస్తుంది. అంతేకాకుండా ఇడికి ఆస్తులు జప్తుచేయడం, వ్యక్తులను ప్రశ్నించడం, అరెస్టుచేసి ప్రాసిక్యూట్‌చేసే అధికారాలుకూడా ఉన్నాయి. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నివేదిక ప్రకారం ఎక్సైజ్‌పాలసీలో ప్రాథమిక ఉల్లంఘనలున్నాయి. మద్యంలైసెన్సులకు సంబంధించి అనుచిత లబ్దిని చేకూర్చారని తెలుస్తోంది. టెండర్లు కేటాయించిన తర్వాతకూడా కొన్ని అనుచిత లబ్దిని లైసెన్సీలకు అందించారన్నది సమాచారం. ఎక్సైజ్ శాఖ 144.36 కోట్లరూపాయలు ఈ లైసెన్సుదారులకు రద్దుచేసింది. టెండర్‌లైసెన్స్‌ఫీజురూపంలో కొవిడ్19 కారణంగా లైసెన్సుఫీజులను రద్దుచేసింది. అంతేకాకుండా 30 కోట్లమేర దాఖలయిన ధరావతు సొమ్మును కూడా రీఫండ్‌చేసింది. ఎయిర్‌పోర్టుజోన్‌లో ఇచ్చిన లైసెన్సుఅతితక్కువ మొత్తానికి దాఖలయినా ఎయిర్‌పోర్టు అధికారులనుంచి ఎన్‌ఒసి రాకపోవడంతో రీఫండ్‌చేసింది. ఢిల్లీలోని 32 జోటన్లకుగాను ప్రైవేటు బిడ్డర్లు 849,చోట్ల లైసెన్సులు పొందారు. ఈ పాలసీ అమలులో అనేక అవకతవకలు అవినీతిచోటుచేసుకున్నదని లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదులు అందడంతో అటు సిబిఐ ఇటు ఇడి ముమ్మర దర్యాప్తును ప్రారంభించాయి.

# పోలీసులు జప్తు చేసిన వాహనాల వేలం

### రూ. 64.63 లక్షల ఆదాయం

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** నగర పోలీసులు ఆయా సందర్భాలలో జప్తు చేసిన వాహనాలను వాటి యజమానులు తీసుకువెళ్లకుండా వున్న వాటిని చట్టప రంగా మంగళవారం నాడు పేట్లాబూర్జులోని సిటీ సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో వేలం వేశారు. ఈ సందర్భంగా సర్కారు ఖజానాకు 64 లక్షల 63 వేల 200 రూపాయల ఆదాయం లభించింది. మొత్తం మీద 1150 వాహనాలను వేలం వేయగా ఇందులో 1060 వాహనాలు పూర్తిగా పనికిరాకుండా వుండగా రహదారులపై ప్ర యాణించేందుకు వీలుగావున్న మరో 1141 వాహనాలు వున్నాయి. పనికిరాకుండా వున్న వాహనాల వేలం వల్ల 53 లక్షల ఐదు వేల రూపాయలు, ప్రయాణించేందుకు వీలుగా వున్న వాహనాల వల్ల 11 లక్షల 58 వేల 200 రూపాయల ఆదాయం వచ్చింది. కాగా ఈ మొత్తం నగదును సర్కారు ట్రెజరీలో జమాచేశారు. ఈ వేలం ప్ర క్రియను సాయుధ బలగం జాయింట్ సిపి కార్తికేయ, ట్రాఫిక్ డిసిపి కరుణాకర్, సిటీ పోలీసు శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ మద్దిపాటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపు చర్యలకు కెసిఆర్ సర్కార్

● సంజయ్ యాత్రకు అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకోండి

● గవర్నర్‌ను కోరిన బిజెపి నేతలు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని, శాంతియుతంగా ప్రజాస్వామ్యయుతంగా బండి సంజయ్ పాదయాత్ర చేస్తున్నప్పటికీ ఆంక్షలు, అరెస్టు చేశారని బిజెపి నేతలు మండి పడ్డారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అరెస్టు చేయడం, ఆంక్షలు విధించడాన్ని నిరసిస్తూ మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఓబిసి మోర్చా చైర్మన్, ఎంపి డా.లక్ష్మణ్ ఆధ్వర్యంలో సీనియర్ నేతలు విజయశాంతి, రాజగోపాల్‌రెడ్డి, వివేక్, రఘునందన్‌రావు, డికె అరుణ, కొండావిశ్వేవ్వర్‌రెడ్డిల బృందం గవర్నర్‌ను కలిసారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం ఎంపి డా.లక్ష్మణ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ప్రజాసంగ్రామ యాత్రకు సంబంధించి వివరాలను గవర్నర్ దృష్టికి తీసుకుని వెళ్లామని తెలిపారు.

ప్రజాసంగ్రామ యాత్రకు పోలీసులు అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా బండి సంజయ్ పాదయాత్ర చేస్తున్నారన్నారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పాదయాత్రపై దాడులు చేయిస్తున్నారన్నారు. పాదయాత్రను అడ్డు కోవడం ద్వారా ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కాం ఆరోపణలు నుంచి ప్రజల దృష్టి మరల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సంజయ్ యాత్రను అడ్డుకోవడం, అరెస్టు చేయడం దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. టిఆర్ఎస్ చౌకబారు రాజకీయాలు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని, జరిగిన ఘటనపై విచారణ జరపాలన్నారు.

టిఆర్ఎస్ అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలపై యాత్ర చేస్తున్న బిజెపి కార్యాకర్తలను టిఆర్ఎస్ రెచ్చగొట్టేందుకు ఎంతలా ప్రయత్నించినా, బిజెపి కార్యకర్తలను సంయమనం పాటించారు. రెండో విడత యాత్రలో గద్వాల జిల్లాలో టిఆర్ఎస్ కార్యకర్తలు దాడి చేసినా పోలీసులు మౌన ప్రేక్షకులుగా ఉండిపోయారన్నారు.

# స్కాట్లాండ్‌లో ఇద్దరు తెలుగు విద్యార్థుల దుర్మరణం

### బెంగళూరుకు చెందిన విద్యార్థి కూడా మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 23:** ఉన్నత విద్యాభ్యాసం కోసం స్కాట్లాండ్‌కు వెళ్లిన ఇద్దరు తెలుగు విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో కన్ను మూశారు. ఈనెల 19న స్కాట్లాండ్ హైల్యాండ్ లోని అప్పిన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో నెల్లూరుకు చెందిన 30 ఏళ్ల సుధాకర్,హైదరాబాద్‌కు చెందిన పవన్ బాశెట్టి(23) దుర్మరణం పాలయ్యారు. బెంగుళూరుకు చెందిన గిరీశ్ సుబ్రహ్మణ్యం(23) అనే మరో విద్యార్థి కూడా ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయాడు,హైదరాబాద్‌కు చెందిన సాయివర్మ(24) తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాద ఘటనను ప్రత్యక్షంగా చూసిన వారు తమకు సమాచారం అందించాలని ప్రకటన చేశారు. పవన్ బాశెట్టి,గిరీశ్ సుబ్రహ్మణ్యం లీసెస్టర్ యూనివర్సిటీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ మాస్టర్స్ చేస్తున్నారు. సుధాకర్‌కు మాస్టర్స్ పూర్తయింది,

# కేంద్ర సంక్షేమ పథకాలు అందుతున్నాయా?

### రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ సబ్ కమిటీ పర్యటన

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఎస్సీ, ఎస్టీ పార్లమెంటరీ సబ్ కమిటీ ఛైర్మన్ ప్రొఫెసర్ కిరీట్ ప్రేమ్‌జి బాయ్ సోలంకి తెలిపారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ సబ్ పార్లమెంటరీ సబ్ కమిటీ పర్యటించింది. ఇందులో భాగంగా కమిటీ సభ్యులు రంగారెడ్డి జిల్లాలోని మురళీనగర్‌లో సాంఘిక, గిరిజన వర్గాల అభివృద్ధి గూర్చి పరిశీలించారు. కేంద్ర పథకాలు అమలు జరుగుతున్న తీరు తెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ సోలంకి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఉజ్వల గ్యాస్ యోజన, ప్రధానమంత్రి ఆవాస్ యెజన, ఆయూష్మాన్ భారత్, ఇంటింటికీ మరుగుదొడ్లు, విద్యార్థులకు స్కాలర్ షిప్స్, మహిళలకు స్వయం ఉపాధి, ఉపాధి హామీ తదితర పథకాలు అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలు మీకు అందుతున్నాయా అని ప్రశ్నించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో 8 సంవత్సరాల నుండి రోడ్లు తదితర సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. గ్రామ సమస్యలను పూర్తి స్థాయిలో తెలుసుకుని వాటిని ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళతామని చెప్పారు. దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ కమిషనర్ రాహుల్ బొజ్జను అడిగారు. దీనికి ఆయన వివరణ ఇస్తూ దళితులు స్వయం ఉపాధి పొందేందుకు తెలంగణ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని ప్రవశపెట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ప్రతీ లబ్దిదారునికి 10 లక్షల రూపాయలను మంజూరు చేస్తున్నట్లు వివరించారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికీ తాగు నీరు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ సబ్ కమిటీ సభ్యులు గిరీష్ చంద్ర, సంతోష్ సింఘ్ చౌదరి, గుమాన్ సింగ్ దామో, అనిల్ ఫిరోజియా, తాపిర్ గావ్, రత్తన్ లాక్ కతారియా, అనిల్ ఫిరోజియా, తాపిర్ గావ్, రత్తన్ లాక్ కతారియా, మాధవి, ప్రతిమ మౌండల్, అశోక్ మహదేవ్, విన్సెస్ట్ హేచ్ పాల్, చెంది పాశ్వాన్, రాజ్, ఉపేందర్ సింఘ్ రావత్, సంధ్యారాయ్, జగన్నాథ శంకర్, రాజ్యసభ సభ్యులు బిర్ రంజన్ బిస్వాన్, నీరజ్ దంగల్,కర్దాన్, సమీర్ ఓరాన్, అంతియుర్ పి సెల్వరను, రామ్ షకల్, డాక్టర్ వి శివదాస్ తదితరులు ఉపాల్గొన్నారు.

# వచ్చే నెల మొదటి వారంలో ఉచిత చేపపిల్లల పంపిణీ: మంత్రి తలసాని

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 23:** వచ్చే నెల మొదటి వారంలో ఉచిత చేప పిల్లలు,రొయ్య పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు పశుసంవర్ధక,మంత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మాసాబ్ ట్యాంక్‌లోని మత్స్య శాఖ కార్యాలయం నుంచి పశుసంవర్ధక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అధర్ సిన్హా, మత్స్య శాఖ కమిషనర్ లచ్చిరాం భూక్యాలతో కలిసి అన్ని జిల్లాల మత్స్య శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు,రిజర్వాయర్లు నీటితో కళకళలాడుతున్నాయని పేర్కొన్నారు. ఈ ఏడాది 26,778 నీటి వనరుల్లో రూ.88,53 కోట్ల వ్యయంతో 68 కోట్ల చేప పిల్లలు,24.50 కోట్ల రూపాయల వ్యయంతో 275 నీటి వనరుల్లో 10 కోట్ల రొయ్య పిల్లలను విడుదల చేస్తామని చెప్పారు. సెప్టెంబర్ మొదటి వారం వరకు చేప,రొయ్య పిల్లల సరఫరాకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలకు అనుగుణంగా ఉన్న చేప పిల్లలను మాత్రమే విడుదల చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాటిని తిరస్క రించాలని మంత్రి ఆదేశించారు. తిరస్కరించేందుకు గల కారణాలను కూడా కమిషనర్ కార్యాలయానికి నివేదించాలని సూచించారు.నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. చేప పిల్లల విడుదల సమయంలో మంత్రులు, ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు,ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు,మత్స్య సహకార సొసైటీల సభ్యులను భాగస్వాములను చేయాలని సూచించారు. ఒకరోజు ముందే సంబంధిత సొసైటీ సభ్యులకు,ప్రజాప్రతినిధులకు సమాచారం చేరవేయాలని ఆదేశించారు. చేప పిల్లల విడుదల ప్రక్రియను తప్పనిసరిగా వీడియో చిత్రీకరణ చేయాలని మంత్రి ఆదేశించారు. ఉదయం 9 గంటలలోపే చేప పిల్లల విడుదల ప్రక్రియను పూర్తి చేయాలని, విడుదల చేసిన చేప పిల్లల సంఖ్య,రకాలను వివరించాలని ఆదేశించారు.

# ఇంజినీరింగ్ వెబ్‌ఆప్షన్లపై లేని స్పష్టత

### గుర్తింపు ప్రక్రియను పూర్తిచేయని జెఎన్‌టియు

### ఫీజులపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 23, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్-2022 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ వెబ్ ఆప్షన్లపై స్పష్టత లేకుండా పోయింది. విద్యార్థులు తమకు ఏ కోర్సు.. ఏ కాలేజీలో కావాలో తేల్చుకుంటూ ఇచ్చే వెబ్ ఆప్షన్లలో గందరగోళం నెలకొంది. జేఎన్‌టీయూ పరిధిలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకు సంబంధించి మంగళవారం రాత్రి వరకు యూనివర్సిటీ ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇవ్వాల్సిన అనుబంధ గుర్తింపను ఏ ఒక్క కాలేజీకి కూడా ఇవ్వలేదు. యూనివర్సిటీ పరిధిలోని 145 కాలేజీల తనిఖీలను పూర్తి చేసినప్పటికీ వాటికి సంబంధించిన నివేదికలను పూర్తి కాకపోవడంతో అనుబంధ గుర్తింపును ఇవ్వలేదు. అయితే ఎంసెట్ అధికారులు మాత్రం వెబ్ ఆప్షన్లకు సంబంధించి గత ఏడాదిలో 2021-22 విద్యా సంవత్సరంలో ఎంసెట్ కౌన్సెలింగ్‌లో పెట్టిన కాలేజీల వివరాలనే ఎంసెట్ కౌన్సెలింగ్ వెబ్‌సైట్‌లో పెడతామని చెబుతున్నారు. అయితే వీటిలో ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరంలో ఇప్పటి వరకు జేఎన్‌టీయూ అనుబంధ గుర్తింపును ఇవ్వటి వరకు ఇవ్వలేదు. వెబ్ ఆప్షన్ల సందర్భంలో కాలేజీల్లో బీటెక్ కోర్సుకు ఎంత ఫీజు అనేది కూడా ఈ ఏడాదికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నిర్ణయించలేదు. అయితే ఈ ఏడాది 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి గత ఏడాదిలో ఉన్న ఫీజులనే వసూలు చేయాలని కాలేజీలకు టీఎఎఫ్‌ఆర్‌సీ ఓరల్ సూచించింది. దీనికి సంబంధించి కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు కోర్టును ఆశ్రయించాయి. కోర్టును ఆశ్రయించి 2022-23 నుంచి 2024-25 బ్లాక్ పిరియడ్‌కు తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ(టీఎఎఫ్‌ఆర్‌సీ) తమను ఫీజు నిర్ణయించడానికి పిలిచిన సమయంలో తాము ప్రతిపాదించిన ఫీజు కాకుండా టీఎఎఫ్‌ఆర్‌సీ నిర్ణయించిన ఫీజులను వసూలు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరాయి. కాలేజీల వాదనలు విన్న హైకోర్టు.. ఇప్పటి వరకు ఫీజులపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోలేదు కాబట్టి గత ఏడాదిలో ఉన్న ఫీజులు కాకుండా.. ఈ ఏడాది టీఎఎఫ్‌ఆర్‌సీ నిర్ణయించిన ఫీజులను విద్యార్థుల నుంచి వసూలు చేసుకోవడానికి అవకాశం కల్పించి.. వ్యత్యాసం ఫీజులను ఒక అకౌంట్‌లో ఉంచేలా ఎంసెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోర్టు సూచించింది. విద్యార్థులకు ఇది ఎలా అర్థం అవుతుందో చూడాల్సిన అవసరం ఉంది.

**ఈ యేడాది 65,633 ఇంజనీరింగ్ సీట్లు**

రాష్ట్రంలో ఈ ఏడాది ఇంజనీరింగ్ మొదటి సంవత్సరంలో అన్ని బ్రాంచ్‌ల్లో కలిపి కన్వీనర్ కోటాలో 65,633 సీట్లు అందుబాటులో ఉండనున్నట్టు ఎంసెట్ కౌన్సెలింగ్ అధికారులు ప్రకటించారు. అత్యధికంగా కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్‌లో 17,154 సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ అండ్ డాటాసైన్స్‌లో 1176 సీట్లు, సివిల్ ఇంజనీరింగ్‌లో 4548 సీట్లు, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్(డాటాసైన్స్)లో 3549 సీట్లు, సీఎస్ఈ(సైబర్ సెక్యూరిటీ)లో 1680 సీట్లు, సీఎస్ఈ(ఏఐఎంఎల్)లో 7032 సీట్లు, ఈసీఈలో 11,375 సీట్లు, ఈఈఈలో 5337 సీట్లు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐటీ)లో 4692 సీట్లు, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 4284 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

**సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 8409 మంది హాజరు**

ఎంసెట్ ఇంజనీరింగ్ వెబ్ కౌన్సెలింగ్ ఆదివారం నుంచి ప్రారంభమయిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 51,488 మంది ఫీజు చెల్లించి.. స్లాట్ బుక్ చేసుకున్నారు. వారిలో మంగళవారం 8409 మంది సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు హాజరయ్యారు. 29 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం ఉంది.

# ఉద్యమానికి ద్రోహం చేస్తే ప్రజాకోర్టులో శిక్ష తప్పదు

● జీవన్‌ను మానవతా దృక్పథంతో వదిలేసాం

● మావోయిస్టు చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ

**చర్ల, ప్రభాతవార్త :** మావోయిస్టు ఉద్యమానికి ద్రోహం చేయాలని చూసే వారికి ప్రజాకోర్టులో శిక్ష తప్పదని మావోయిస్టు చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి అరుణ అన్నారు. మంగళవారం పత్రికలకు లేఖ విడుదల చేసారు. లేఖలోని సారాంశం.. అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం జగ్గారం గ్రామానికి చెందిన జీవన్ 2019 లో మావోయిస్టుల ఉద్యమాల పట్ల ఆకర్షితుడై పార్టీలో పూర్తి కాలం పనిచేసే విధంగా జాయిన్ అయ్యాడని గత కొంత కాలం క్రితం తన వ్యక్తి గత బలహీనతలను పార్టీ గుర్తించడంతో కామ్రేడ్ గంగిని తీసుకొని ఉద్యమం నుండి బయటకు వెళ్లిపోయాడని వెల్లడించారు.

2022 ఫిబ్రవరిలో స్వచ్ఛందంగా పోలీసులకు సరెండర్ అయ్యాడని అప్పటినుండి పోలీసులు జీవన్‌ను పలు విధాలుగా ఇబ్బందులకు గురి చేసారని లేఖలో పేర్కొన్నారు. పోలీసులు జీవన్‌ను తమ ఆధీనంలో ఉంచుకొని దళాల సమచారం ఇవ్వాలని ఇస్తే డబ్బులు ఇస్తామని అన్నారని తెలిపారు. మావోయిస్టుల సమాచారం చేరవేస్తున్నాడని క్రిష్టారంపాడులో ఉన్న జీవన్‌ను కిడ్నాప్ చేసి తాను చేసిన తప్పులను ఒప్పుకున్నాక



ప్రజాకోర్టులో హాజరు పరిచామని ప్రజల సమక్షంలో జీవన్ చేసిన తప్పిదాలు తానే స్వయంగా ఒప్పుకున్నాడని ఇకనుండి ఎటువంటి తప్పులు చేయనని నేను నాభార్య గంగితో కలిసి ప్రజా జీవితం గడుపుతామని అనడంతో క్షమించడం జరిగిందని లేఖలో తెలిపారు. దానికి సంబంధించిన వీడియోలను పత్రికలకు విడుదల చేసారు. ప్రజాకోర్టులో మావోయిస్టుల అగ్ర నేతలు అజాద్, అరుణ, మధు, రజితలు పాల్గొన్నట్లు సమాచారం. మావోయిస్టు ఉద్యమాన్ని నీరు గార్చేందుకు పోలీసులు నయానో భయానో ఆదివాసి ప్రజలను మాజీ మావోయిస్టులను లొంగదీసుకున్నారని ఇటువంటి చర్యలకు బయపడి ఎవరూ ఉద్యమానికి హాని తలపెట్టవద్దని అలాకాదని ఎవరైనా ఉద్యమానికి ద్రోహం చేస్తే ప్రజల సమక్షంలో శిక్ష తప్పదని పత్రికలకు విడుదల చేసిన లేఖ ద్వారా హెచ్చరించారు.

కాగా జీవన్ గంగితో కలిసి క్రిష్టారంపాడులో జీవిస్తుండగా మావోయిస్టులు నాలుగు రోజుల క్రితం అపహరించి తీసుకువెళ్లినట్లు తెలుస్తుంది. మారు మూల ఆదివాసి గ్రామం కావడంతో బాహ్యప్రపంచానికి ఆలస్యంగా విషయం తెలిసింది.

మావోయిస్టుల చేరలో బందీగా ఉన్న జీవన్ నాలుగు రోజుల తర్వాత క్షేమంగా విడుదల కావడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు. కిడ్నాప్ నుండి విముక్తి అయిన జీవన్ ఇంటికి చేరుకున్నాడని సమాచారం.

# సూపర్‌స్టార్‌చే ట్రైలర్ రిలీజ్‌కు సన్నాహాలు



టాలీవుడ్ 'కింగ్' అక్కినేని నాగార్జున తాజా చిత్రం ' దిఘోస్ట్'. ప్రవీణ్ సత్తారు ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లింగ్ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం తెరకెక్కుతోంది.. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్‌కు, మోషన్ పోస్టర్, టీజర్ మూవీపై అందరిలో బాగా అంచనాలు ఏర్పరచగా, ఆగస్టు 25న ఈచిత్రం ట్రైలర్‌ను రిలీజ్ చేయబోతున్నారు.ట్రైలర్‌ను సూపర్‌స్టార్ మహేష్‌బాబు చేతులమీదుగా విడుదల చేయబోతున్నట్టు యూనిట్ మంగళవారం సాయంత్రం ప్రకటించింది.. నార్త్‌స్టార్ ఎంటుర్‌టైన్‌మెంట్స్, శ్రీ వెంకటేశ్వర సిని మాస్ ఎల్ఎల్‌పి సంస్థలపై ఈచిత్రంలో సోనాల్ చౌహాన్ హీరో యిన్‌గా నటిస్తోంది.. గుల్ పనాగ్,రవివర్మ, మనీష్ చౌదరి, శ్రీకాంత్ అయ్యంగార్, అనేక సురేంద్రన్ ఇతర పాత్రల్లో కన్పించనున్నారు.అక్టోబర్ 5న దసరా పండుగ కానుకగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.

# ఆ ముగ్గురు స్టార్లకు స్పెషల్ థాంక్స్

యంగ్ హీరో నిఖిల్, అనుపమ పరమేశ్వరన్ నటించిన తాజా చిత్రం 'కార్తికేయ2'.. సూపర్ హిట్‌గా నిలిచి బాక్సాఫీసువద్ద భారీ వసూళ్లు అందుకుంటోంది.. ఈసినిమా సక్సెస్‌తో యూనిట్ సంతోషం వ్యక్తం చేసింది.. తాజాగా రెండు సందర్భాల్లో హీరో నిఖిల్ పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్, స్టార్‌హీరో ప్రభాస్‌లకు స్పెషల్ థాంక్స్ చెప్పారు. పవన్‌స్టార్ మా సినిమా ఇండియా మొత్తం దుమ్ము దులిపేస్తుందని చెప్పటం, స్పెషల్‌గా నా పేరు కూడ మెన్షన్ ఏయటం నమ్మలేని విధంగా ఈసినిమా విషయంతో తనకు వచ్చిన బెస్ట్‌కాంప్లిమెంట్‌గా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈచిత్రం హిందీలో ఇంత పెద్ద సక్సెస్ కావటానికి కారణం రాజమౌళి, ప్రభాస్ భయ్యాలే కారణమనిచెబుతూ, అలాగే అల్లు అర్జున్ పుష్ప వీరి వల్లే తెలుగు సినిమాలు ఇతర భాషల్లో కూడ మంచిగా సక్సెస్‌ను కొనసాగిస్తున్నాయని నిఖిల్ పేర్కొన్నారు.



# 'గాడ్‌ఫాదర్' పై అప్‌డేట్



లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న చిత్రాల్లో 'గాడ్ ఫాదర్' ఒకటి.. ఈచిత్రం టీజర్ అంచనాలకు మించి కట్ ఏయటంతో అందరిలో కూడ ఒక ఆసక్తి నెలకొంది. కాగా ఈచిత్రం నుంచి ఈ ఆగస్టులో రెండు ట్రీట్‌లు ఉంటాయని ఇటీవల సంగీత దర్శకుడు తమన్ చెప్పిన సంగతి తెలిసిందే..అయితే తాజాగా టీజర్ విడుదలైన విషయం విదితమే.. కాగా ఫస్ట్ సింగిల్‌పై కూడ తమన్ తాజాగా క్లారిటీ ఇచ్చారు.. అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈచిత్రం మొదటి సాంగ్ అతి త్వరలోనే రాబో తోందని, ప్రస్తుతం ప్రముఖ సింగ్ శ్రీయ ఘోషల్ ఓ సాంగ్‌ను స్టార్ట్ చేసినట్టుగా మరో అప్‌డేట్‌ను ఆయన అందించారు. కాగా ఫస్ట్ సింగిల్ విడుదలకు వెయిట్ చేయాల్సిందే మరి.. కాగా ఈచిత్రం లేడీసూపర్‌స్టార్ నయనతార, సల్మాన్‌ఖాన్ తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. దసరా కానుకగా ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..




# డాక్టర్ రాజశేఖర్ 'మాన్‌స్టర్'

యాంగ్రీ హీరో రాజశేఖర్ హీరోగా, యంగ్ అండ్ స్కిల్‌ఫుల్ డైరెక్టర్ పవన్ సాదినేని దర్శకత్వంలో సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ నిర్మించనున్న ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు మాన్‌స్టర్ అనే డైనమిక్ టైటిల్‌ను ఖరారుచేశారు. ఈ టైటిల్ కథానాయకుడి పవర్‌ఫుల్ పాత్రను ఎస్టాబ్లిష్ చేసింది.. పవన్ సాదినేని ఈసినిమా కోసం పవర్‌ఫుల్ స్క్రిప్టును రెడీ చేశారు.. తన లక్ష్యానిన నెరవేర్చుకోవటానికి ప్రయత్నిస్తున్న క్రమంలో పోలీసులు,



గ్యాంగ్‌స్టర్ల మధ్య ఇరుక్కున్న మాన్‌స్టర్ కథ ఇది. మంగళవారం ముహూర్తం కార్య క్రమంతో ప్రారంబమైన ఈసినిమాలో రాజశేఖర్ ఓ మాన్‌స్టర్ పాత్రలో కన్పించనున్నారు.. హీరో రాజశేఖర్, బెక్కం వేణుగోపాల్, శివకుమార్‌లతో కలిసి దర్శకుడికి స్క్రిప్టును అందించారు. దామో దర్‌ప్రసాద్, ప్రసన్నకుమార్‌కలిసి కెమెరా స్విచ్చాన్ చేశారు. ప్రవీణ్ సత్తారు క్లాప్‌బోర్డును కొట్టారు. ప్రశాంత్ వర్మ ఫస్టల షాట్‌కు దర్శకత్వం వహించారు.. ఈచిత్రం కోసం ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఎం.జిబ్రాన్ సంగీతం అందించగా, వివేక్ కాలేపు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన ఇతర నటీనటులు,సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'నా వెంట పడుతున్న చిన్నాడెవడమ్మా'

జివిఆర్ ఫిల్మ్ మేకర్స్ సమర్పణలో రాజధాని ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై తేజ్ కూరపాటి, అఖిల జంటగా నటిస్తున్న చిత్రం'నా వెంటపడుతున్న చిన్నవాడెవడమ్మా'..వెంకట్ వందెల దర్శకత్వం వహిస్తున్నారు. ముల్లేటి నాగేశ్వరరావు నిర్మాణ సారథ్యంలో ముల్లేలి కమలాక్షి, గుబ్బల వెంకటేశ్వరరావు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు మంచి స్పందన వచ్చింది.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసుకుని సెప్టెంబర్ 2న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ఈచిత్రం ట్రైలర్‌ను ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ విడుదల చేశారు. కార్యక్రమంలో దర్శకుడు సాగర్, ప్రస్నకుమార్, ఎంఆర్‌సి వడ్లపాటి చౌదరి, పద్మిని నాగులపల్లి,



సంగీత దర్శకుడు శశిప్రీతమ్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.. ట్రైలర్ విడుదల అనంతరం ముఖ్యఅతిథి బి.గోపాల్ మాట్లాడారు. ఈసినిమా టైటిల్,సాంగ్స్, ట్రైలర్ అన్నీబాగున్నాయని అన్నారు. ఈసినిమాకు నటీనటులు, టెక్నీషియన్లు అందరూ హార్డ్‌వర్క్ చేశారని అన్నారు. ఈ కథపై ఉన్న నమ్మకంతో దర్శకుడు వెంకట్ చాలా కాన్ఫిడెంట్‌గా తీశారన్నారు. అలాగే ఈసినిమా కథను, దర్శకుడిని నమ్మి తీసిన నిర్మాతలకు ఈసినిమా బిగ్‌హిట్‌అవ్వాలి అని అన్నారు. కార్యక్రమంలో ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్నకుమార్, ఎంఆర్‌సి వడ్లపాటి చౌదరి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ముల్లేటి నాగేశ్వరరావు, చిత్ర నిర్మాత ముల్లేటి కమలాక్షి, చిత్ర దర్శకుడు వెంకట్ వందెల, చిత్ర హీరోయిన్ అఖిల, హీరోతేజ్ కూరపాటి, పద్మిని నాగులపల్లి, సంగీత దర్శకుడు శశిప్రీతమ్ మాట్లాడారు.

# వాస్తవ చరిత్రకు దగ్గరగా 'కాశీనగర్' 1947'



ఆర్‌ఆర్ మూవీ క్రియేషన్స్ బ్యానర్ పై శ్రీమతి రాయదుర్గం రమాదేవి రెడ్డి నిర్మాగా, కథ, మాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం చిత్తజల్లు ప్రసాద్ నిర్వహిస్తున్న చిత్రం 'కాశీనగర్' 1947' వాస్తవ చరిత్రకు దగ్గరగా కీలకమైన కథతో తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. ఈచిత్రంలో విలక్షణ నటుడు కెవిఎల్ నరసింహారావు నటిస్తున్నారు. జెన్నీ పొట్టి చిట్టిబాబు, సుమన్‌శెట్టి, జబర్దస్త్ అప్పారావు, హీరోయిన్‌గా నందినీ శ్రీనివాస్, హీరోగా వర్ధమాన నటుడు, విలన్‌గా చెన్నకేశవనాయుడు, డాక్టర్ కృష్ణమూర్తి, మారంరెడ్డి కొండారెడ్డి, డాన్సర్‌గా అరవిందా, కరుణాకర్, భీమరాజ్ ఇరిగే రమేష్, ప్రశాంత్, విష్ణు, స్వర్ణలత, అనురాధ యాదవ్ తదితరులు నటిస్తున్నారు.

# 'కీడా కోలా' ప్రారంభం

యంగ్ టాలెంటెడ్ దర్శకుడు తరుణ్‌భాస్కర్ .. యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ సినిమాలను తీయటంలో ఆయనకో ప్రత్యేకత ఉంది.. ఈసారి సరికొత్త క్రైమ్ కామెడీ మూవీ 'కీడా కోలా' ను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.. విజి సైన్మా బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం1గా తెరకెక్కబోతున్న ఈచిత్రం



మంగళవారం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది.. ఈ కార్యక్రామనికి ప్రముఖ నిర్మాత సురేష్‌బాబు, హీరోలు సిద్ధార్థ్, తేజ సజ్జా, నందు, పలువురు యువదర్శకులు హాజరై చిత్ర యూనిట్‌కు బెస్ట్ విషెస్ తెలిపారు. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది.. శ్రీపాద్ నందిరాజ్, సాయికృష్ణ గద్వాల్, ఉపేంద్ర వర్మ, వివేక్ సుదాంషు, కౌశిక్ నందూరి నిర్మిస్తున్న ఈచిత్రం వచ్చే ఏడాదిలో పాన్‌ఇండియా థియేట్రికల్ రిలీజ్ కానుంది.. ఈచిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# 'ఆకాశ వీధుల్లో' ట్రైలర్ విడుదల



గౌతమ్ కృష్ణ, పూజితా పొన్నాడ జంటగా నటించిన చిత్రం ఆకాశ వీధుల్లో. గౌతమ్ కృష్ణ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రాన్ని మనోజ్ జేడీ, డాక్టర్ డీజె మణికంఠ నిర్మిస్తున్నారు. ఈచిత్రంలోని శిలగా ఇలా నేనే మిగిలానుగా.. జతగా నువ్వులేని ఏకాకిగా.. అనే పాటలను విడుదల విడుదల చేశారు.. ఈపాటకు చైతన్య ప్రసాద్ లిరిక్స్ అందించారు. కాలభైరవ ఆలపించారు. జూడా శాండీ ఈసినిమాకు సంగీతం అందిస్తున్నారు.. మంగళవారం ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు.. అనంతరం చిత్ర నిర్మాత మనోజ్ మాట్లా డుతూ, సెప్టెంబర్ 2న సినిమా విడుదల కానుందని తెలిపారు. మా అబ్బాయే హీరోగా పరిచయం చేశామని, అందరూ ఆదరించాలని కోరారు.. కార్యక్రమంలో కథా రచయిత, హీరో, దర్శకుడు గౌతమ్ కృష్ణ, నటుడు అక్షయ్, మరో నటుడు ఆనంద్, రచయిత పరశురామ్, సంగీత దర్శకుడు జూడా శాండీ తదితరులు మాట్లాడారు.

# ఓటిటిలోకి రాబోతున్న కొత్త చిత్రం



హాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మార్వెల్స్ నుంచి ఈఏడాది భారీగా విడుదలైన చిత్రం 'థోర్'.. లవ్ అండ్ థండర్ ..వరల్డ్ వైడ్‌గా మంచి పాపులారిటీ ఉన్న సూపర్‌హీరో మూవీ ఇది.. భారీ అంచనాల మధ్య ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. అంతే కాదు బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లు కొల్లగొట్టింది.. కాగా మనదేశంలో కూడ మంచి వసూళ్లను సాధించి మార్వెల్స్ సినిమాల్లో బెస్ట్ వసూళ్లు చేసిన సినిమాగా పేరొందింది.. ఇపుడు ఈచిత్రానికి అన్ని భాషల్లో ఓటిటి స్ట్రీమింగ్ డేట్‌ను ఫిక్స్‌చేశారు.. ఈచిత్రాన్ని ప్రపంచ ఓటిటి దిగ్గజ సంస్థ డిస్నీప్లస్ హాట్‌స్టార్ ఈ ఏడాది సెప్టెంబర్8 నుంచి వరల్డ్ ప్రీమియర్‌గా తీసురాబోతున్నట్టు అధికారికంగా మార్వెల్ స్టూడియోస్ ప్రకటించింది.. దీంతో ఈసినిమా స్ట్రీమింగ్ కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# తేజ సజ్జా బర్త్‌డే స్పెషల్

కెరీర్ ప్రారంభం నుంచి కథల ఎంపికలో సర్‌ప్రైజ్ చేస్తున్న ప్రామిసింగ్ యంగ్ హీరో తేజ సజ్జా మంగళవారం తన పుట్టినరోజువేడుకను జరుపుకున్నారు.. ప్రస్తుతం క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంతన వర్మ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తన పాన్ ఇండియా సూపర్ హీరో మూవీ హను-మాన్ విడుదల కోసం ఎదురుచూస్తున్నారు.. పుట్టినరోజు స్పెషల్‌గా తేజ సజ్జా బ్రాండ్ న్యూస్పెషల్ పోస్టర్‌ను విడుదల చేశారు.. ఈ పోస్టర్‌లో తేజ సజ్జా సంప్రదాయ వస్త్రధారణలో తలపాగ



చుట్టుకుని , ఎడ్లబండిని నడుపుతూ చాలా ఉల్లాసంగా కన్పిస్తున్నారు.. ప్రత్యేక శక్తులతో సూపం హీరోగా కన్పించనున్న ఈ చిత్రంలో తేజ పొడవాటి జట్టు, గడ్డంతో కన్పించనున్నారు.. అమృత అయ్యర్ హీరోగా నటిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఈచిత్రాన్ని భారీస్థాయిలోనిర్మిస్తోంది.. బిగ్‌స్టార్స్, టాప్‌గ్రేడ్ టెక్నీషియన్లు ఈచిత్రానికి పనిచేస్తున్నారు.. ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు.కె.నిరంజన్‌రెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రాన్ని శ్రీమతి చైతన్య సమర్పిస్తున్నారు. ఈచిత్రానికి అస్రిన్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్, వెంకట్ కుమార్ జెట్టి లైన్ ప్రొడ్యూసర్, కుశాల్ రెడ్డి అసోసియేట్ ప్రొడ్యూసర్. దాశరధి శివేంద్ర సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.. నలుగురు టాలెంటెడ్ సంగీత దర్శకులు అనుదీప్ దేవ్, హరి గౌరా, జైక్రిష్, కృష్ణసౌరభ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.

# 'శాకిని డాకిని' టీజర్ రిలీజ్

సురేష్ ప్రొడక్షన్స్, గురు ఫిలిమ్స్, క్రాస్ పిక్చర్స్ బ్యానర్లపై సౌత్‌కొరియా యాక్షన్ కామెడీ చిత్రం'మిడ్‌నైట్ రన్నర్స్'కు అధికారిక రీమేక్‌గా నిర్మాతలు డి.సురేష్‌బాబు, సునత తాటి, హ్యున్వూ థామస్ కిమ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం శాకిని డాకిని.. విడుదలకు సిద్ధమవుతుంది.. రెజీనా కసాండ్రా, నివేదాథామస్ ప్రధానపాత్రలు పోషిస్తున్న ఈచిత్రాన్ని టాలెంటెడ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.. రెజీనా, నివేదాలను పోలీసు అకాడమీలో ట్రైనీలుగా పరిచయం చేస్తూ



శాకిని డాకిని టీజర్‌ను విడుదల చేశారు. టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. నివేద భోజన ప్రియురాలు కాగా, రెజీనా ఓసీడి సమస్య ఉంది.. అలాగే ట్రైనింగ్‌లో వీరిద్దరూ వెనుకబడ్డారు.. పైగా అనవసరమైన గొడవల జోలికి వెళ్తున్నారు.. టీజర్‌లో ఒక క్రిమినల్ అమ్మాయి తలపై రాడ్డుతో కొట్టటం, తర్వాత రెజీనా నివేద చేసిన కొన్నియాక్షన్ స్టంట్స్ అసలు కథపై ఆసక్తిని పెంచాయి.. టీజర్‌ను బట్టి చూస్తే శాకిని డాకిని ఎంటర్‌టైన్‌మెంట్ , యాక్షన్ , బలమైన కథ, డ్రామా కూడిన సినిమా అని అర్ధమవుతుంది.. రెజీనా, నివేదా పాత్రలు బ్రిలియంట్‌గా ఉన్నాయి.కొన్ని సన్నివేశాల్లో డేర్ డెవిల్స్‌గా కన్పించటం ఆకట్టుకుంది.. థ్రిల్లర్‌లను హ్యాండిల్ చేయటంలో దిట్ట అయిన దర్శకుడు సుధీర్‌వర్మ, ఈసబ్జెక్టును డీల్ చేయటంలో తనదైన మార్క్ చూపించారు. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 16న థియేటర్లలో విడుదల చేయనున్నారు..

# 'రంగ రంగ వైభవంగా'

యంగ్ హీరో పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రం ఎల్ ఎల్‌పి బ్యానర్‌పై బాపినీడు.బి సమర్పణలో డైరెక్టర్ గిరీశాయ దర్శకుడిగా ప్రముఖ నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న చిత్రం రంగ రంగ వైభవంగా... కేతికాశర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసినిమాను సెప్టెంబర్ 2న విడుదల చేయబోతున్నారు. మంగళవారం ఈచిత్రం ట్రైలర్‌ను యూని ట్ విడుదల చేసింది.. నిర్మాత బివిఎస్‌ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, వైష్ణవ్‌తేజ్ , కేతికాశర్మ పెయిర్ చక్కగా ఉందన్నారు. సినిమా చాలా పెద్ద హిట్ అవుతుందని భావిస్తున్నానని అన్నారు. వైష్ణవ్ తేజ్ మాట్లాడుతూ, ట్రైలర్ ఎంత రంగరంగ వైభవంగా ఉందో రేపు సెప్టెంబర్ 2న థియేటర్లలో సినిమా కూడ అంతే వైభవంగా ఉంటుందన్నారు.. నిర్మాత వల్లే ఓ మంచి టీం కలిసి మంచి సినిమాను మీ ముందుకు తీసుకొస్తున్నామని అన్నారు.



# వృద్ధాప్యఛాయలకు దూరంగా..



**మహిళలకు నలభై నిండాయో లేదో.. నోటి పక్కన సన్నని గీతలు, నవ్వుతుంటే కళ్లకిరువైపులా ఏర్పడుతున్న ముడతలు ఆమెను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ముందస్తుగా వచ్చే వీటిని రాకుండా చేయాలంటే..**

**సహజసిద్ధంగా...** ఎండబారిన పడినప్పుడు చర్మంలో మార్పులు చోటు చేసుకుండా ఉండాలంటే సన్‌స్క్రీన్ తప్పనిసరి. ఆహారంలో రోజూ క్యారెట్, చాక్లెట్ ఉండాలి. గ్రీన్ టీ చర్మానికి లైకోపిన్ అందించి ఆరోగ్యంగా ఉంచుతుంది. కాలుష్యం నుంచి తనను తాను రక్షించుకునే శక్తిని చర్మానికిస్తుంది.

**వ్యాయామం..** రోజూ అరగంట వ్యాయామం చర్మాన్ని తాజాగా ఉంచుతుంది. స్నానానికి ముందు ముఖానికి చేసే మసాజ్ చర్మకణాలను ఉత్తేజపరిచి రక్తప్రసరణ సవ్యంగా జరిగేలా చేస్తుంది. చర్మానికి సాగే గుణాన్ని అందించి ముడతలకు దూరంగా ఉంచుతుంది. నిద్రపోయే ముందు మేకప్‌ను తొలగించి, శుభ్రపరచాలి. తర్వాత బాదం లేదా ఆలివ్‌నూనె మర్దన చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

**ద్రవ రూపంలో..** అయిదు లీటర్ల నీటిని రోజూ శరీరానికి అందించాలి. దీంతో చర్మంలో మురికి బయటకుపోయి తేమగా మారుతుంది. పండ్ల రసాలు, కొబ్బరినీళ్లు, ఆకుపచ్చని కూరగాయల రసాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఉప్పు, చక్కెరకు దూరంగా ఉండాలి. నిద్రలేచిన తర్వాత లేదా నిద్రపోయే ముందు ఫేషియల్ యోగా ముఖ కండరాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఎనిమిది గంటల నిద్రతో ఒత్తిడి దూరమైన చర్మం ఆరోగ్యంగా మారి, మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలను త్వరగా దరికి చేరనివ్వదు. ❑

# మహిళా హక్కులు, సాధికారతే లక్ష్యంగా..



**'అందరూ నా పిల్లలే'.. అనుకోవడానికి మంచి మనసు ఉంటే చాలు.. కానీ సొంత పిల్లలని వద్దను కొనేంత త్యాగం చేయాలంటే ఎంత విశాల దృక్పథం ఉండాలి? తోటివారికి సేవ చేయడం కోసం ఇంత కఠినమైన నిర్ణయాన్ని తీసుకున్న నడింపల్లి యమునాపాఠక్ తను అనుకున్న దారిలో ఎంతవరకూ విజయవంతమయ్యారో చూద్దాం..**

నన్ను, తమ్ముడిని పోషించడం కోసం అమ్మ రాణీ పద్మావతి.. పడిన కష్టాలు నా మనసులో బలంగా నాటుకుపోయాయి. దీనికి తోడు పదకొండేళ్ల వయసులో చదివిన భగవద్గీత నన్ను ఆధ్యాత్మిక, సేవా మార్గాలవైపు నడిపించింది. ఆ పుస్తకం నన్ను ఎంతగా మార్చిందంటే. ఒంటిపై నగలన్నీ తీసేసి కాషాయ దుస్తులు ధరించి,సన్యాసం తీసుకుందామా అనంతగా, నేనెక్కడికైనా వెళ్లిపోతానేమోనని అమ్మ భయపడేది. అలా చేయలేదు కానీ పెళ్లి, పిల్లలు వద్దనుకున్నా. అమ్మ నాకిచ్చిన పాకెట్‌మనీ నుంచే కొంత తీసి.. బడి నుంచి వస్తూ వస్తూ అనాథాశ్రమంలో ఉండేవాళ్లకి ఎవరు తినిపిస్తారు? ఇలా ప్రేమకు అలవాటు పడితే కష్టం. వాళ్ల అనాథలు, అలానే పెరగాలి' అంది. ఆ మాటల ప్రభావంతో పెళ్లేకాదు. పిల్లలు కూడా వద్దనుకున్నా. అంతకంటే ముందు ఓ ప్రమాదంలో తమ్ముడిని కోల్పోయా. ఇవన్నీ చూసి ఈ నిర్ణయాలకు వచ్చా. కానీ విధి మరోలా తలిచింది. మెహదీపట్నంలోని సెయింట్ ఆన్స్‌లో ఇంటర్మీడియెట్ చదివాక 19 ఏళ్లప్పుడు నాకో పెళ్లి సంబంధం వచ్చింది. పెళ్లికొడుకు బిహార్‌కు చెందిన ప్రవీణ్ పాఠక్. ఆర్మీ కుటుంబానికి చెందిన వ్యక్తి. మా కుటుంబానికి ఉన్నట్లుగానే వాళ్లకే స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న చరిత్ర ఉంది. అవన్నీ వచ్చినా.. చదువు, పెళ్లి, పిల్లల పట్ల నా అభిప్రాయాలు నిర్మొహమాటంగా చెప్పాను. వాటికి అంగీకరించడంతో.. వివాహబంధంలోకి అడు గు పెట్టాను. అలా యమునా పాఠక్ అయ్యాను. పెళ్లి తర్వాత బేగంపేటలోని సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజీలో సైకాలజీ డిగ్రీ పూర్తి చేశా. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పిజి కళాశాలలో మెడికల్ అండ్ సైకియాట్రిక్ సోషల్‌వర్క్‌లో పిజి చేసి యూనివర్సిటీ టాపర్‌గా నిలిచా. ప్రస్తుతం జిరియాట్రిక్స్‌లో పిహెచ్‌డి చేస్తున్నా.

**వాళ్లకోసం...** పాఠశాల బయట ఎవరైనా ఆకలితో ఉన్న పిల్లలు కనిపిస్తే నా టిఫిన్ బాక్స్ వాళ్లకు ఇచ్చేసేదాన్ని. పెద్దయ్యాక మాత్రం అలాంటివారిని ఎలా వదిలేయగలను? మాది స్వాతంత్ర సమరయోధుల కుటుంబం అని చెప్పానుకదా. తాతయ్య డాక్టర్ దత్తు భూగోళ శాస్త్రవేత్తగా పనిచేసి ఎంతో పేరు తెచ్చుకున్నారు. వీరందరి ప్రభావం నాపై ఉండేది. అందుకే దుబాయిలో వ్యాపార రంగంలో స్థిరపడే అవకాశం వచ్చినా సమాజ సేవ చేయాలన్న లక్ష్యంతో అన్నిటినీ వదులుకొని ఇక్కడకు వచ్చేశా. విద్యా, వైద్యం, ఉపాధి, మహిళల హక్కులు, సాధికారతే లక్ష్యంగా అన్నిటినీ వదులుకొని ఇక్కడకు వచ్చేశా. విద్యా, వైద్యం, ఉపాధి, మహిళ హక్కులు. సాధికారతే లక్ష్యంగా పనిచేయాలనుకున్నా. అందుకే ఎక్కడ ప్రకృతి విపత్తులు సంభవించినా వెంటనే అక్కడకు చేరుకోవడం వాళ్లకి దుస్తులు అవసరమైన సాయం అందించడం మొదలుపెట్టా. గ్లోబల్ ఏంజెల్స్‌జై ఛారిటబుల్ ట్రస్టుని స్థాపించి గ్రామాలకు శుద్ధి చేసిన మంచి నీటిని అందించేదాన్ని. అసోం, నాగాలాండ్, మణిపూర్, మేఘాలయ, తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, ఢిల్లీ కేంద్రంగా.. హెచ్ఐవి, యువ పారిశ్రామికవేత్తల అభివృద్ధి, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలపై పని చేశా. ప్రస్తుతం నేను నివసిస్తున్న మల్కాజ్‌గిరి ప్రాంత అభివృద్ధి లక్ష్యంగా సేవా కార్యక్రమాలరు నిర్వహిస్తున్నా. 'సాహసి' పేరుతో మల్కాజ్‌గిరిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు ఆత్మరక్షణలో శిక్షణ అందిస్తున్నా. ఐదేళ్ల కిందట ప్రారంభించి.. ఇప్పటి వరకు 8వేల మందికిపైగా శిక్షణను ఇప్పించా. 'అభయ యజ్ఞ పేరుతో మల్కాజ్‌గిరిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు, సంక్షేమ పాఠశాలలకు సురక్షిత మంచి నీటిని అందిస్తున్నా. 'సఫలం' పేరుతో వయసుమళ్లిన వారికి ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్‌లు చేయించి కళ్లద్దాలను ఉచితంగా అందజేస్తున్నా. మహిళలకు స్వయం ఉపాధిలో ఉచితంగా శిక్షణ ఇప్పించడంతో పాటు పోషకాహారం, మానసిక, శారీరక ఆరోగ్యంపై అవగాహన కలిగిస్తూ పేద మహిళలకు సామూహిక సీమంతాలను నిర్వహిస్తున్నాం. ఇప్పటి వరకు 700 వతుందికి సీమంతాలు చేశాం. ప్రతి సంవత్సరం నవంబర్ 17న క్షేత్రస్థాయిలో పనిచేసే అన్నిరంగాల్లో మహిళలకు 'సేవాదురిణి' అవార్డులు ప్రదానం చేస్తున్నాం. నాకు పిల్లలు లేకపోయినా.. 296 మంది ఆడ పిల్లలను సొంతపిల్లలుగానే భావించి ప్రైవేటు పాఠశాలల్లో చదివించా. దళిత అమ్మాయిలకూ కన్యాదానం చేస్తున్నాం. ఇదంతా చేయడానికి.. దాతలు ఇచ్చిన విరాళాలు సహకరిస్తున్నాయి. అలాగే నేనూ, మా వారు వ్యాపార రంగంలో ఉన్నాం. ఆ ఆదాయాన్ని ఇందుకు వాడుతున్నాం. ఈ క్రమంలో ఎన్నో పురస్కారాలు వరించినా.. సేవలోనే నాకు తృప్తి. ❑

# అశ్వగంధంతో.. ఆరోగ్యం

**ఇల్లు ఆఫీస్ అంటూ పని ఒత్తిడిలో ఆందోళనకు గురయ్యే అతివలకు ఆశ్వగంధ టీ అలసట తీర్చడమే కాదు.. సంపూర్ణ ఆరోగ్యాన్నీ ఇస్తుందంటున్నారు నిపుణులు. అలాగే సౌందర్యాన్నీ పరిరక్షిస్తుందని చెబుతున్నారు.**

పలు రకాల ఔషధగుణాలున్న అశ్వగంధతో ఆరోగ్యకరమైన ప్రయోజనాలెన్నో ఉన్నాయి. కప్పు నీళ్లలో పావుచెంచా తేనె కలిపి టీ తయారుచేసి నిద్రపోయే ముందు తాగితే ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివాటికి దూరంగా ఉండొచ్చు. కంటినిండా నిద్రపోవచ్చు. మానసిక ప్రశాంతత పొందడంతో రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చు. కంటినిండా నిద్రపోవచ్చు. మానసిక ప్రశాంతత పొందడంతో రోజంతా ఉత్సాహంగా ఉండొచ్చు. అంతేకాదు, ఈ టీలోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని జీవక్రియలను వేగవంతం చేస్తాయి. దీంతో కొవ్వు కరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో అధికబరువు సమస్య నుంచి బయటపడొచ్చు. రక్తపోటును అదుపుచేసి, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో మెనోపాజ్ తర్వాత ఎదురయ్యే హృద్రోగ సమస్యకు దూరంగా ఉండొచ్చు.

**మెనోపాజ్‌లో....** అశ్వగంధ టీ మెనోపాజ్ సమయంలో మరిన్ని ప్రయోజనాలను అందిస్తుంది. 45-50 ఏళ్ల మధ్య నిద్రలేమి సమస్య మొదలైనవారు ఈ టీని ప్రతిరోజు తీసుకుంటే బయటపడొచ్చు. తరచూ మతిమరపు అనిపించినప్పుడు కాఫీ, టీలు తగ్గించి ఈ టీకి ప్రాముఖ్యతనిస్తే చాలు. ఇది మెదడులో అసిటిల్‌కోలిన్ స్థాయిలను పెంచి, జ్ఞాపకశక్తిని మెరుగుపడేలా చేస్తుంది. కొంచెం సేపు పనిచేసినా అలసిపోతోంటే కప్పు అశ్వగంధ టీ తాగి చూడండి. ఇది నరాలను శక్తివంతమయ్యేలా మారుస్తుంది. దీంతో తిరిగి ఉత్సాహం దరిచేరుతుంది. ఇది ఫ్రీరాడికల్స్‌తో పోరాడి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. వ్యాధినిరోధక శక్తిని పెంచి జలుబు, దగ్గువంటి సీజనల్ అనారోగ్యాలకు తరచూ గురికాకుండా కాపాడుతుంది.

**అందంలోనూ..** ఒత్తిడిలో కార్టిసోల్ హార్మోన్ విడుదలై, చర్మం ప్రభావితమై, మొటిమలు, మచ్చలు వంటి వాటికి కారణమవుతుంది. ఆ హార్మోన్ ప్రభావాన్ని చర్మంపై పడకుండా ఈ టీ కాపాడుతుంది. ఇద వృద్ధాప్య ఛాయలను అడ్డుకోవడంలో కూడా ఉపయోగపడుతుంది. అశ్వగంధలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు మొటిమలు రాకుండా చేస్తాయి. ఇందులోని యాంటీ



ఆక్సిడెంట్స్ చర్మాన్ని ఒత్తిడికి గురికాకుండా చేసి మృదువుగా మారుస్తాయి. కంటికింద నల్లని వలయాలు, ముడతలను దూరం చేస్తుంది. మెలనిన్ ఉత్పత్తిని తగ్గించి పిగ్మంటేషన్ సమస్యనూ రానివ్వదు. ❑

# పాలకూర పలావ్

**కావలసినవి :** పాలకూర - 300 గ్రా, రైస్ - కప్పు, ఉప్పు-తగినంత, చిన్న టిమాటో-1, పల్లీఉ - అరకప్పు (పొడి చేసుకోవాలి), నూనె-సరిపడా, పసుపు-చిటికెడు, నీళ్లు - సరిపడా.

**తయారీ :** ముందుగా పాలకూర ఆకులను కడిగి, ముక్కలుగా తరిగి దోరగా వేగించి పెట్టుకోవాలి. చల్లారాక మిక్సీలో వేసి, టొమాటోతో కలిపి మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. తరువాత అన్నం వండి, కడాయిలోకి తీసుకోవాలి. అందులో పాలకూర, టొమాటో పేస్టు, ఉప్పువేసి పొయ్యి మీద ఉడికిస్తూ బాగా కలపాలి. అంతే పాలకూర పలావ్ రెడీ, పల్లీపొడి, కూర లేదా రైతాతో తింటే రుచిగా ఉంటుంది.



# పిల్లల్ని బెదరిస్తున్నారా ?

**పిల్లలు దారికి రాకపోతే వాళ్లని హాస్టల్లో వేస్తామని, ఊరికి పంపించేస్తామని ఇలా రకరకాలుగా అమ్మానాన్న బెదిరిస్తుంటారు. అయితే, వీటితో ప్రయోజనం తాత్కాలికమే అంటున్నారు** నిపుణులు. చిన్నారులను సుత్తి మెత్తగా, మంచి మాటలతో దార్లో పెట్టడమే ఉత్తమం అంటు న్నారు. బెదిరింపులూ, భయపట్టడాలూ పిల్లలమీద ఎక్కువ కాలం పనిచేయవు. పనిచేసినా అది వారి భవిష్యత్తుకీ మంచిది కాదు. పిల్లలు మన అధీనంలో ఉంటేనే ఇవి నమ్ముతారు. కానీ కొందరు వీటిని తేలిగ్గా తీసుకుంటారు. పదే పదే ఇలా చెప్పినా విలువ ఉండదు. ఇలాంటివి పిల్లలూ, తల్లిదండ్రుల మధ్య బంధానికీ చేటు చేస్తాయి. వారిచేత ఏదైనా పని చేయించాలంటే ఇలా ప్రయత్నించండి.



- పిల్లలకి ఆసక్తి కలిగించే, ఆటల్లా ఉండే, అవసరమైన పనుల్నే చెప్పండి.
- చెప్పిన పని చేయకుంటే ఎలాంటి పనిష్మెంట్ ఇస్తారన్నది కాకుండా చేస్తే ఎలాంటి లాభాలు ఉంటాయో వివరించండి.
- పొద్దున్నే నిద్రలేవడం, హోమ్‌వర్క్ చేయడం, టిఫిన్ తినడం.. ఇలాంటి వాటి గురించి వివరంగా చేసినప్పుడు ఆ పనులు ఎంత ముఖ్యమో, అవి చేయకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉంటాయో విడమర్చి చెప్పండి.
- కొందరు చిన్న చిన్న విషయాలకే పిల్లల మీద గయ్‌మంటారు. అది పిల్లలకే కాదు మీకూ మంచిది కాదు. చిన్న విషయాల్నీ చూసీ చూడనట్టు వదిలిపెట్టేయండి.
- పిల్లలకు సంబంధించి కాకుండా మీ కోసం, ఇంటి కోసం ఏదైనా పని చెప్పినప్పుడు.. 'ఆ పని కాస్త చేసి పెట్టమ్మా'.. అంటూ బతిమాలు తున్నట్టుగా అడగండి. దాంతో వాళ్లకు చెయ్యాలా, చెయ్యకూడదా అన్న సందేహమే లేకుండా వెంటనే ఆ పనిచేస్తారు. ఇలా చేస్తే క్రమంగా పిల్లల్లో మార్పు వస్తుంది. తద్వారా పెద్దయ్యాకా ఇదే అలవాటవుతుంది. ❑

# ఉప్పు నీటితో జిడ్డు దూరం



**ముఖసౌందర్యాన్ని తగ్గించే జిడ్డును పోగొట్టాలంటే ఉప్పునీటిని ఉపయోగించాలంటున్నారు సౌందర్య నిపుణులు.**

- నాలుగు కప్పుల శుభ్రమైన నీటిలో రెండు చెంచాల నాన్ అయోడైజ్డ్ సాల్ట్‌ను కలిపి ముఖాన్ని కడిగితే చాలు. చర్మంలోని బ్యాక్టీరియాలను పీల్చడమే కాదు, మరిన్ని ప్రయోజనాలను అందిస్తుందని చెబుతున్నారు.
- మచ్చల్లేకుండా.. చర్మాన్ని బిగుతుగా చేసి చర్మ రంధ్రాల్లో కలిగే పలు రకాల సమస్యలను ఉప్పు నీళ్ల దూరం చేస్తాయి. ఈరంధ్రాల్లో చేరే నూనెను పీల్చుకుని జిడ్డు లేకుండా చేస్తాయి. అలాగే చర్మంపై మొటిమలు రావడానికి కారణమయ్యే మృతకణాలను పోగొడతాయి. దీంతో మచ్చలేకుండా ముఖచర్మం ఆరోగ్యంగా ఉంటుంది.
- సమస్యల నుంచి.. ముఖం ఎక్కువగా పొడారిపోవడం లేదా సొరియాసిస్ వంటి సమస్యలుంటే ఉప్పు నీటితో శుభ్రం చేసుకుంటే చాలు. చర్మం మృదువుగా మారుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవాలంటే కనీసం రోజుకొకసారి ముఖాన్ని శుభ్రం చేసిన తర్వాత, కాస్త సీ సాల్ట్ కలిపిన నీటితో కడిగితే, ఇందులోని పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలు చర్మానికి ఆరోగ్యాన్ని అందిస్తాయి. అంతేకాదు, చర్మంలోని వ్యర్థాలను బయటికి పంపుతాయి.
- టోనర్‌గా... ఉప్పునీరు ముఖానికి ఫేషియల్ టోనర్‌గా ఉపయోగపడుతుంది. మేకప్ వేసుకునే ముందు ముఖాన్ని ఉప్పునీటిలో ముంచిన మెత్తని మృదువుగా అద్దుకోవాలి. ఇలా చేస్తే ముఖం మీది జిడ్డు తొలగిపోయి. ఆ తర్వాత వేసే మేకప్ రోజంతా తాజాగా కనిపించేలా చేస్తుంది. 5. లేపనాల్లో ... ముఖానికి వేసే లేపనాల్లో ఉప్పునీటిని కలిపితే చర్మ రంధ్రాల్లో ఉండే నూనెను తొలగిస్తుంది. అంతేకాదు, చర్మాన్ని హైడ్రేట్ చేసి, ఆరోగ్యంగా మారుస్తుంది. మాయిశ్చరైజర్‌గానూ ఉపయోగపడుతుంది. ❑

## చెలి చిట్కా

చపాతీలు మిగిలిపోతే మర్నాడు వాటిని నూనెతో కాకుండా వెన్నతో కొద్దిగా కాల్చితే రుచిగా ఉంటాయి.



# పెద్దల లక్షణాలు

పెద్దలకు పెద్ద పీటవేసింది సనాతన హిందూధర్మం. పెద్దలను గౌరవించి, వారి సలహాను అనుసరించి జీవించమంటుంది. ముఖ్యమైన విషయాలను చర్చించి తగు నిర్ణయం తీసుకోవటానికి 'పెద్దలసభ' అంటూ ఒకటి ఉండటం మనకు తెలుసు. ఇంతకూ పెద్దలు అంటే ఎవరు? జవ సత్వాలుడిగి కాటికి కాలు చాచిన వారా? చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారు ఒకసారి ఇలా చెప్పారు' పెద్దల సభ గురించి ఒక శ్లోకం ప్రసిద్ధంగా ఉంది.

నసాసభా యంత్రన సంతి వృద్ధాః
నతే వృద్ధాః యే నవదంతి ధర్మం
నసధర్మో యత్ర న సత్యమస్తి
న తత్ సత్యం యత్ ఛలేనాను
విత్తం మొత్తం శ్లోకం యొక్క సారాంశం :

పెద్దలు లేనిది సభకాదు. ధర్మం చెప్పలేనివారు పెద్దలు కాలేరు. సత్యరహితమైనది ధర్మం కాలేదు. కపటి చెప్పేది సత్యం కాలేదు. ఇట్టి శ్లోకాన్ని లోక్‌సభలో, శాసన సభలలో సూక్తిగా వ్రాస్తే బాగుండును. అన్ని దేశాలు పాటించవలసిందే. 90 ఏండ్ల వయసున్న వ్యక్తి ఒకడున్నాడనుకొందాం. అతడు కపటి. అయితే శాస్త్రాలను చదివి మంచి పాండిత్యాన్ని గడించినాడు. మసిపూని మారేడుకాయ చేయగల సమర్థుడు. అతడు చెప్పేదాంట్లో సత్యముండదు సత్యం కానిది ఏ విధంగానూ ధర్మం కాదు అది ధర్మంకాదు కాబట్టి అతడు పెద్దవాడుకాదు. వయస్సులో పెద్దవాడైతే సరిపోదు, సత్తయం చెప్పటంలో, ధర్మాన్ని ఆచరించుటలో పెద్దవాడు కావాలి. తెలిసి కొన్ని దానిని ఆచరణలో పెట్టినప్పుడే జీవిత పరమార్థం అని తిరువళ్లువర్ అంటారు.

**- రాచమడుగు శ్రీనివాసులు.**



ఆధ్యాత్మికం

# మట్టిపాత్రలకు రంగులద్దండి..

**ఇంటిని అందంగా తీర్చిదిద్దాలనుకుంటున్నారా? అయితే ఇంటీరియల్ డిజైనర్లు సూచిస్తోన్న అంశాలేంటో చూడండి.. మీకు తప్పకుండా పనికొస్తాయి.**

- ఇంటిని ముస్తాబు చేసే ముందు అనేక ఇళ్ల డిజైన్లు చూడండి. ఎక్కడ ఏవి నచ్చాయో, ఏవి కంటికి ఇంపుగా ఉన్నాయో ఫొటోలు తీసుకోండి. వేటిని అమలు చేయగలరో రాసుకోండి. కుటుంబసభ్యులతోనూ చర్చించి ఒక ప్రణాళిక తయారుచేసి, ఆ ప్రకారం సర్దడానికి సిద్ధమవ్వండి. అందులో మీ సొంత స్టైల్ ప్రతిఫలించాలి.
- ఇంటీరియర్ పుస్తకాల్లో చూసిన వాటికి ముగ్ధులై అవీ ఇవీ కొనాలనుకోవద్దు. నిజంగా అవసరం అనుకుంటేనే కొనండి. లేదంటే ఉన్న ఫర్నిచర్‌తోనే అందంగా అమర్చండి. సోఫాలు చూసీచూసీ బోర్ కొట్టిందని మళ్లీ కొనేకంటే కవర్లు మార్చేయండి. అప్పుడప్పుడూ కుషన్ల కవర్లు మార్చినా కొత్త లుక్ వస్తుంది.
- కొన్ని వస్తువులు ఆకర్షణీయంగా ఉన్నా పెద్దగా ఉపకరించవు. కొందరు అలంకరించిన విధానాలు కూడా భేషుగ్గా అనిపించినా, నడుస్తున్నప్పుడు అడ్డు తగులుతాయి. కనుక అందమే కాదు, సౌకర్యమూ ముఖ్యమని గుర్తుంచుకోండి.
- గోడలకు లేత రంగులైతే గదులు కాంతి వంతంగా ఉంటాయి. ఉల్లాసాన్నీ ఇస్తాయి.
- ఇండోర్ మొక్కలతో బోల్డంత అందం. మీ ఓపికను బట్టి వీలైనన్ని ఏర్పాటు చేసుకోండి. పెంచడం కష్టం అనుకుంటే సహజంగా అనిపించే కృత్రిమ మొక్కలూ తెచ్చుకోవచ్చు. అలాంటి తీగలూ లతల్ని అక్కడక్కడా వేలాడదీస్తే అతిథులు ప్రశంసల్లో ముంచేస్తారు. రెండు పక్షుల బొమ్మల్నీ అమర్చారంటే మీ ఇంటి శోభకి ప్రకృతి సోయగం తోడై మురిపిస్తుంది.
- పెయింటింగులతో ఇంటికి రాజసం వస్తుందంటే అతిశయం కాదు. నైరూప్య చిత్రాలను ఎంచుకున్నారంటే ఎప్పుడు చూసినా కొత్త అర్థాలను వెతుక్కోవచ్చు.
- మార్కెట్లో దొరికే చిన్ని మట్టి పాత్రలు తెచ్చి. రంగులద్ది టీపాయ్ మీద అలంకరిస్తే మనోహరంగా ఉంటుంది. మీ చిన్నారులతో కాగితాలూ అట్టలతో బొమ్మలు చేయించి వాళ్ల గదిలో తగిలించారంటే అదనపు ఆకర్షణే కాదు, వాళ్ల కళ్లల్లో మెరుపులు చూడొచ్చు. ❑






# యుఎఇకి చేరిన ఆసియాకప్ భారత్ జట్టు

## కరోనాతో జట్టుకోచ్ ద్రవిడ్ టోర్నీకి దూరం

## తాత్కాలిక కోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్

## సతీమణితో దుబాయ్‌చేరిన కోహ్లీ

**దుబాయ్:** ఆసియాకప్ 2022 టోర్నీకోసం రోహిత్‌శర్మ నాయకత్వంలోని టీమిండియా యుఎఇకి చేరింది. కెప్టెన్ రోహిత్‌శర్మతోపాటు మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ, రిషబ్‌పంత్, రవిచంద్రన్ అశ్విన్ తదితర ఆటగాళ్లంతా మంగళవారం దుబాయ్ అంతర్జాతీయ విమానంలోప్రత్యక్షం అయ్యారు. కోహ్లీ సతీసమేతంగా యూఎఇకి చేరాడు. సతీమణి అనుష్కశర్మతోపాటు కుమార్తె వామికా ఫోటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వామికా ముఖం కనబడకుండా అనుష్క జాగ్రత్తలుతీసుకుంది. ఇక జింబాబ్వే పర్యటనలో ఉన్న కెఎల్‌రాహుల్, దీపక్ హుడా, దీపక్‌చాహర్, అక్షర్‌పటేల్‌లు అర్థరాత్రికి దుబాయ్‌కు చేరుకుంటారు. 28వ తేదీ పాకిస్థాన్‌తో జరిగే హై ఓల్టేజి మ్యాచ్‌తో భారత్ తన ప్రచారం ప్రారంభిస్తోంది. ఈ క్రమంలోనే వారంరోజులు ముందుగానే యుఎఇ చేరిన టీమిండియా ఆసియాకప్ టైటిల్‌లక్ష్యంగా కసరత్తులుప్రారంభించింది. పాక్‌తో మ్యాచ్‌కు మూడురోజులు భారత్ ఆటగాళ్లు నెట్స్‌లో ప్రాక్టీసుచేయనున్నారు. మరోవైపు పాకిస్థాన్ ఆటగాళ్లకూడాయుఎఇకి చేరారు. నెదర్లాండ్స్‌నుంచి నేరుగా దుబాయ్‌చేరారు. ఆగస్టు 27న శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య జరిగే మ్యాచ్‌తో 15వ ఆసియాకప్‌కు శ్రీకారం చుడతారు. మరుసటిరోజే టీమిండియా తన చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌తో మ్యాచ్ జరుగుతుంది. డిఫెండింగ్ ఛాంపియన్‌హోదాలో భారత్ హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది. ఆసియా కప్‌లోకోహ్లీకి మంచి రికార్డు ఉంది. అందరి కళ్లు కోహ్లీపైనే ఉన్నాయి. అంతర్జాతీయ క్రికెట్‌లో సెంచరీచేసి వెయ్యిరోజులు పూర్తయ్యాయి. ఆసియాకప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌లోనే కోహ్లీ తన 71వ సెంచరీ చేయాలని ఫాన్స్ కోరుతున్నారు. టి20 ఫార్మాట్‌లోసెంచరీచేయడం వీలుకాదని విరాట్‌కీలక ఇన్నింగ్స్ ఆడే అవకాశం ఉంది. ఇక పాక్‌తో ఆడేమ్యాచ్‌కోహ్లీకెరీర్‌లో వందవ మ్యాచ్. ఇప్పటివరకూ కోహ్లీ 99 టి20ల్లో 50 సగటుతో 3308 పరుగులుచేసాడు. కీలక టోర్నీ ప్రారంభానికి ముందు భారత్ ప్రధానకోచ్ ద్రవిడ్‌కు కరోనా సోకింది. అందువల్లనే ఆయన దుబాయ్‌కి రాలేదు. తదుపరి టెస్ట్ తర్వాత తమ నిర్ణయం ప్రకటిస్తామని బిసిసిఐ ప్రకటించింది. మ్యాచ్‌ప్రారంభానికి సమయం ఉన్నందున ద్రవిడ్ కోలుకున్న తర్వాత జట్టులో కలిసే అవకాశం ఉంది. ఒకవేళ ద్రవిడ్‌దూరం అయితే తాత్కాలికకోచ్‌గా వివిఎస్ లక్ష్మణ్ జట్టుకు సేవలందించనున్నాడు.



# వన్డే ర్యాంకింగ్స్‌లో మెరుగుపడిన భారత్

**న్యూఢిల్లీ:** జింబాబ్వే రాజధాని హరారేలో జరిగిన మూడు వన్డేల సీరీస్‌ను క్లీన్‌స్వీప్‌చేయడంతో భారత్ వన్డేర్యాంకింగ్ కొంతపుంజుకుంది. 111 రేటింగ్‌పాయింట్లతోపాటు ఓవరాల్‌గా మూడోస్థానానికి చేరింది. అక్టోబరులో దక్షిణాఫ్రికాతో మూడు వన్డేలకు భారత్ ఆతిథ్యం ఇస్తోంది. భారత్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకోడానికి దక్షిణాఫ్రికా సిరీస్ మరో ఛాన్స్ అనే చెప్పాలి. ఇకపాకిస్థాన్‌కూడా తన ర్యాంకింగ్‌లోమెరుగుపడింది. ఆ జట్టు 107 రేటింగ్‌పాయింట్లతో కొనసాగుతోంది. ప్రస్తుతం భారత్ తర్వాత నాలుగోస్థానంలో ఉంది. నెదర్లాండ్స్‌పై పాక్ 3:0తేడాతో వన్డేసిరీస్ క్లీన్‌స్వీప్‌చేసింది. పాకిస్తాన్‌ను నెదర్లాండ్స్ రెండు మ్యాచ్‌ల్లో వణికించింది. ఇక వెస్టిండీస్‌పై 2:1తో గెలిచి న్యూజిలాండ్ 124 పాయింట్లతో అగ్రస్థానంలో ఉంది. ఇంగ్లండ్ 119 పాయింట్లతోరెండోస్థానంలో ఉంది. ప్రస్తుతం దక్షిణాఫ్రికాతో మూడు టెస్టుల సిరీస్ ఇంగ్లండ్ ఆడుతోంది.

ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ జట్టు 0:1తేడాతో వెనుకంజలో ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన ఓ మ్యాచ్‌లో ఓడటంతో ఆజట్టు నాలుగుపాయింట్లు నష్టపోయింది. ప్రస్తుతం ఐదుపాయింట్ల తేడాతో అస్థానంలో ఉంది. ఇకపోతే ఆస్ట్రేలియాతో మూడు మ్యాచ్‌ల సిరీస్ వచ్చేనెలలో షురూ అవుతుంది. ఆసీస్‌తో సిరీస్ ఓడిపోతే కివీస్‌ర్యాంక్ దిగజారుతుంది. గెలిస్తే మరింత స్థిరపడుతుంది. ఆసీస్ సిరీస్‌గెలిస్తే 101 పాయింట్లతో ఐదోర్యాంక్‌లో ఉన్న ఆసీస్ పాక్‌ను దాటేసి నాలుగోస్థానానికి చేరుతుంది.



# శరవేగంగా కోలుకుంటున్న బుమ్రా

## టి20 ప్రపంచకప్‌కు జస్ప్రీత్ రెడీ

**ముంబయి:** భారత్ నంబర్‌వన్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వేగంగా కోలుకుంటున్నాడు. ఈనెల 27నుంచి ఆరంభం అవుతున్న ఆసియాకప్‌కి దూరం అయిన బుమ్రా అక్టోబరులో జరిగే టి20 ప్రపంచకప్‌లో ఆడటంకూడా సందేహం అన్న వార్తలను పటాపంచలు చేస్తున్నాడు. సెప్టెంబరులోనే భారత్ జట్టుకు రీ ఎంట్రీ ఇచ్చేవిధంగా శరవేగంగా శిక్షణ పొందుతున్నాడు. ఇంగ్లండ్ పర్యటనలో మ్యాచ్ ఆడుతూ జస్‌ప్రీత్‌బుమ్రా గాయపడ్డాడు. దాంతో వరుసగా వెస్టిండీస్, జింబాబ్వే పర్యటనకి దూరం అయిపోయిన జస్‌ప్రీత్‌బుమ్రాకి ఆసియా కప్‌కోసం ఎంపికచేసిన జట్టులో సెలక్టర్లు చోటివ్వలేదు.

వెన్నుగాయంనుంచి కోలుకునేంటుకు బెంగళూరు ఎన్‌సిఎలో బుమ్రా కొద్దిరోజులకే ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. అక్కడి ఫిజియో పర్యవేక్షణలో బుమ్రా ఉత్సాహంగా హార్డిల్‌చేస్తూ కనిపించాడు. ఒక విడియోను కూడా ఫాన్స్‌కు విడుదలచేసాడు. ఆస్ట్రేలియా వేదికగా అక్టోబరు 16 నుంచి నవంబరు 13వరకూ టి20 ప్రపంచకప్ జరగనున్నది. మెగాటోర్నీకిముందు భారత్‌జట్టు సెప్టెంబరు 20 నుంచి 25 వరకూ అక్కడేమూడు టి20 సిరీస్ ఆడుతుంది. వెంటనే సెప్టెంబరు 28నుంచి అక్టోబరు 11వరకూ దక్షిణాఫ్రికా టీమ్‌తో భారత్‌లోమూడు టి20లు, మూడు వన్డేలు ఆడుతుంది. ఈసిరీస్‌సమయానికి బుమ్రా టీమ్‌లోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది.

# యుఎస్ ఓపెన్‌నుంచి వైదొలగిన సానియా మీర్జా



**ముంబయి:** భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా యుఎస్ ఓపెన్ 2022నుంచి వైదొలుగుతున్నట్లుప్రకటించింది హాయ్ గాయ్స్ మీకో అప్‌డేట్ ఇది చెప్పడానికి గొప్ప వార్తేమీకాదు. రెండు వారాలక్రితం కెనడాలో ఆడుతున్నపుడు నా ముంజేయికి, మోచేతికి గాయం అయింది. అయితే నేను పెద్దగా ఈ గాయాలుపట్టించుకోలేదు. నిన్న స్కాన్‌చేయించుకుంటే గాయం తీవ్రత ఎక్కువ ఉందని తేలింది. ఎముకను పట్టి ఉండే కండరభాగం బాగా నలిగిపోయిందని సానియా తన ఇన్‌స్టాలో వెల్లడించింది. ఈగాయం నుంచి కోలుకునేదాకా కొన్ని వారాలు రెస్ట్ అవసరం అని అందువల్లనే యుఎస్ ఓపెన్‌నుంచి వైదొలిగినట్లు తెలిపింది. ఈగాయం వల్లయుఎస్ ఓపెన్ పూర్తయ్యాక టెన్నిస్‌కు రిటైర్మెంట్‌ప్రకటిద్దామనుకున్న నాప్లాన్స్ అన్నీ చెడిపోయాయి. అందువల్ల ఇపుడు రిటైర్ కాలేను. ఇతర విషయాలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్ ఇస్తాను అని సానియా వివరించింది. గతనెలారంభంలోనే సానియా వింబుల్డన్‌లో తన మిక్సెడ్ డబుల్స్ సెమీఫైనల్‌లో ఓటమి పాలయింది. 2009, 2012లో మహేష్‌భూపతితో కలిసి వరుసగా ఆమె ఆస్ట్రేలియన్ ఓపెన్, ఫ్రెంచ్‌ఓపెన్ మిక్సడ్ డబుల్స్ టైటిళ్లను గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ సానియా ఆరుగ్రాండ్‌స్లామ్ టైటిళ్లను గెలిచింది. 2014లో బ్రూనో సోరెన్‌తోకలిసి మిక్సెడ్ డబుల్స్ యుఎస్ ఓపెన్‌టైటిల్‌ను గెలిచింది. ఇకపోతే యుఎస్ ఓపెన్‌తర్వాత రిటైర్ అవుతానని ప్రకటించిన సానియా ఇపుడు ఆనిర్ణయం వాయిదావేసింది.





# జింబాబ్వే పేసర్‌కు గిల్ జెర్సీ గిఫ్ట్!

**హరారే:** మూడు వన్డేల సీరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన భారత్ జింబాబ్వే గడ్డపై మరోసారి తన విక్టరీ నమోదుచేసింది. ముందురోజు మ్యాచ్‌ముగిసిన తర్వాత శుభమన్ గిల్ తన జెర్సీని జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్రాడ్ ఎవాన్స్‌కి బహుమతిగా ఇచ్చాడు. పది ఓవర్లు బౌలింగ్‌చేసిన ఎవాన్స్ 54 పరుగులిచ్చి ఐదు వికెట్లు తీసాడు. ఆతనికి వికెట్లు సమర్పించుకున్నవారిలో శిఖర్‌ధావన్ (40), కెఎల్‌రాహుల్(30) దీపక్‌హుడా(1), శార్దూల్‌ఠాకూర్(9)తోపాటు శుభమన్‌గిల్(130) కూడా ఉన్నాడు. అయినప్పటికీ గిల్ తనక్రీడాస్ఫూర్తి చాటుతూ తన వికెట్ తీసిన బౌలర్‌కే ప్రేమతో జెర్సీని గిఫ్ట్‌గా ఇచ్చాడు. నిజానికి జింబాబ్వే క్రికెట్‌కి ఆర్థికంగా సాయంచేసే లక్ష్యంతో బిసిసిఐ ఈ సిరీస్‌కి ప్లాన్‌చేసింది. మూడు వన్డేల సిరీస్‌లో తొలిరెండుమ్యాచ్‌ల్లోను తేలిపోయిన జింబాబ్వే చివరి వన్డేలోమాత్రం గట్టిపోటీ ఇచ్చింది. జట్టులో సికిందర్‌రజా 115 పరుగులుచేసాడు. 95 బంతుల్లోనే తొమ్మిదిఫోర్లు, మూడు సిక్స్‌లతో ఛేదనలో సెంచరీ బాది అందరికీ ఆశ్చర్యం కలిగించాడు. ఇక 82 బంతుల్లోనే భారత్‌క్రీడాకారుడు శుభమన్‌గిల్ సెంచరీ చేసిన సంగతి తెలిసిందే.

# వాహన అమ్మకాల జోరు: టాప్ గేర్‌లో విడిభాగాలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** వాహనాల విడిభాగాల పరిశ్రమ ఈ ఆర్థిక సంవత్సరం కూడా రెండంకెల శాతం స్థాయిలో వృద్ధి సాధించవచ్చని అంచనావేస్తోంది. ఆటోమోటివ్ విడిభాగాల తయారీ సంస్థల సమాఖ్య (ఎసిఎంఎ) ప్రెసిడెంట్ సంజయ్ కపూర్ ఈ విషయం తెలిపారు. సంకేతాలన్నీ అదే దిశలో కనిపిస్తున్నాయి. డిమాండ్ బాగుంది. తయారీ కార్యకలాపాలు పటిష్టంగా ఉన్నాయి. మహమ్మారి, లాకవుట్‌లు, అంతర్జాతీయంగా మందగమనం నెలకొనడం వంటి మన చేతుల్లో లేని సవాళ్లు తలెత్తితే తప్ప సరైన దిశలోనే పరిశ్రమ సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఎసిఎంఎ ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో పరిశ్రమ టర్నోవర్ 2020-21తో పోలిస్తే 23శాతం పెరిగి రూ.4.2లక్షల కోట్లకు చేరింది. డిమాండ్ పెరగడం, సరఫరా వ్యవస్థలో సమస్యలు కొంత తగ్గడం వంటి అంశాల కారణంగా ప్యాసింజర్ వాహనాల తయారీ 20శాతం, వాణిజ్య వాహనాల ఉత్పత్తి 30శాతం పెరిగాయి. ఆటో విడిభాగాల ఎగుమతులు 43శాతం పెరిగి రూ.1.41 లక్షల కోట్లకు, దిగుమతులు 33శాతం పెరిగి రూ.1.36లక్షల కోట్లకు చేరాయి. ఎసిఎంఎలో 850కిపైగా తయారీ సంస్థలు ఉన్నాయి. సంఘటిత పరిశ్రమ టర్నోవర్‌లో వీటి వాటా 90శాతానికిపైగా ఉంటుంది. కొత్తగా ప్రవేశపెడుతున్న వాహనాల మోడల్స్, ఈ పండుగ సీజన్‌లో అమ్మకాలకు ఊతంగా నిలవగలవని కపూర్ అభిప్రాయపడ్డారు. మార్కెట్లు ఆశావహంగా ఉండడం ఈ ఆర్థిక సంవత్సరమూ కొనసాగవచ్చని, 2022-23లో పరిశ్రమ ఆరోగ్యకరమైన పనితీరు కనపర్చే అవకాశం ఉందని చెప్పారు. అయితే బీమా వ్యయాలు, ఇంధనం ధరలు, రవాణా ఖర్చులు భారీగా పెరిగిపోవడం, ద్విచక్ర వాహనాల అమ్మకాలు తగ్గడం వంటి అంశాలు పరిశ్రమకు ఆందోళన కలిగిస్తున్నాయని, ప్రభుత్వం ఈ అంశాలపై సత్వరం దృష్టిసారించాలని కపూర్ కోరారు. స్థానికీకరణపై ఆటో పరిశ్రమ మరింతగా దృష్టిపెడుతుండడం, ప్రభుత్వం ప్రకటించిన ఉత్పాదకత ఆధారిత ప్రోత్సాహక స్కీముల్లాంటివి భారత్‌ను హై-ఎండ్ ఆటో- విడిభాగాలకు ఆకర్షణీయమైన ప్రత్యామ్నాయ కేంద్రంగా మార్చగలవని కపూర్ తెలిపారు.



# మళ్లీ పెరిగిన గోధుమల ధరలు..

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గోధుమలను దిగుమతి చేసుకుంటుందన్న వార్తలను కొట్టిపారేసినప్పటికీ, దేశీయ మార్కెట్లో గోధుమల ఉత్పత్తి తగ్గిన తర్వాత మళ్లీ ధరలు పెరిగాయి. పండుగల సీజన్ వచ్చేస్తోంది. ఈ నేపథ్యంలో గోధుమ ధరలకు మళ్లీ రెక్కలొస్తున్నాయి. పండుగల సీజన్‌లో గోధుమలకు డిమాండ్ పెరుగుతుంది. అయితే గత వారం రోజులుగా గోధుమల ధరలు 4శాతం మేర పెరిగాయి. డిమాండ్ పెరగడం వల్ల గోధుమల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం గోధుమల దిగుమతిని నిరాకరిస్తోంది. అదేవిధంగా గోధుమల దిగుమతిపై దిగుమతి సుంకాన్ని తగ్గించే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. కానీ ప్రభుత్వం వెంటనే ఈ నివేదికలను ఖండించింది. గోధుమలను దిగుమతి చేసుకునే ఆలోచన లేదని స్పష్టం చేస్తోంది. ఇటీవల వ్యవసాయ మంత్రిత్వ శాఖ గోధుమ ఉత్పత్తికి సంబంధించి నివేదికలు విడుదల చేసింది. 2021-22లో 106.84 మిలియన్ టన్నుల గోధుమల ఉత్పత్తిని అంచనా వేసింది. ఇది మునుపటి అంచనా 111 మిలియన్ టన్నుల కంటే తక్కువగా ఉంది. పార్లమెంటు వర్షాకాల సమావేశంలో వ్యవసాయ మంత్రి మాట్లాడుతూ, జులై1, 2022 వరకు ప్రభుత్వం వద్ద 285.10 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమ స్టాక్ ఉందని, ఇది బఫర్‌స్టాక్ పరిమితి 274.80 లక్షల మెట్రిక్ టన్నుల కంటే ఎక్కువ అని తెలిపింది. ప్రైవేట్ వ్యాపారులు భారీగా కొనుగోళ్లు చేయడంతో ప్రభుత్వ గోధుమల కొనుగోళ్లు తగ్గాయని భావిస్తున్నారు. గతంలో మే నెలలో గోధుమల ఉత్పత్తి తగ్గడంతో ప్రభుత్వం గోధుమల ఎగుమతిపై నిషేధం విధించింది. తద్వారాదేశీయమార్కెట్లో పెరుగుతున్న ధరలను నియంత్రించవచ్చు.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

| | | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 93 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 115 |
| విత్ స్కిన్ | (with skin) | 167 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 190 |

# ముంబై గణేష్ వేడుకలకు రూ.316.4కోట్ల బీమా



**ముంబై, ఆగస్టు 23:** ముంబైలోని కింగ్స్ సర్కిల్‌లో ఉన్న జిఎస్ బీ సేవా మండల్ ఈ విడత వినాయకుడి నవరాత్రి ఉత్సవాలకు రూ.316.4 కోట్ల బీమా కవరేజీ తీసుకుంది. చివరిగా 2016లో జిఎస్ బీ రూ.300 కోట్ల బీమా తీసుకోవడం విశేషం. ఎందుకు అంత భారీ మొత్తానికి ఇన్సూరెన్స్ ప్లాన్‌ను తీసుకోవడం? అన్న సందేహం రావచ్చు. ఇక్కడ ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాల సందర్భంగా స్వామికి 66 కిలోల బంగారు ఆభరణాలను అలంకరింపచేస్తారు. అలాగే295 కిలోల వెండి, ఇతర లోహాలతో చేసినవీ వినియోగిస్తారు. ఇక ఈ యేడాది తీసుకున్న భారీ గురించి జిఎస్ బీ సేవా మండల్ అధికార ప్రతినిధి మాట్లాడుతూ రూ.31,97కోట్ల బీమా బంగారం, వెండి ఆభరణాలకు కవరేజీ కోసం తీసుకున్నది. ఇక 263 కోట్ల బీమా అన్నది సేవా మండల్ వలంటీర్లు, పూజారులు, వంటవారు. పాదరక్షల నిర్వాహకులు, పార్కింగ్, సెక్యూరిటీ సిబ్బంది ప్రమాద బీమా కోసం అని వివరించారు. ఉత్సవాల ప్రారంభానికి ముందు రోజు ఈ నెల 29న కింగ్స్ సర్కిల్‌లో ఉన్న జిఎస్ బీ గణేశ్ ఉత్సవ మండల్ స్వామి విగ్రహాన్ని ఆవిష్కరిస్తుంది. ముంబైలోని వడాలాలో ఉన్న రామ్ మందిర్ వద్ద, జిఎస్ బీ సర్వజనిక్ మండల్ రూ.250 కోట్ల బీమా తీసుకుంది. ఈ పాలసీకి తాము రూ.7-8 లక్షల ప్రీమియం చెల్లించనున్నట్లు ట్రస్టీ ఉల్హాస్ కామత్ తెలిపారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు మంగళవారం లాభాల్లో ముగిసాయి. సెన్సెక్స్ ఇంట్రాడే కనిష్టాల నుంచి కోలుకుని 900 పాయింట్ల మేర లాభపడింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 100 సూచీలు 0.8శాతం మేర పుంజుకున్నాయి. కనిష్టాల వద్ద కొనుగోళ్లు సూచీలకు మద్దతుగా నిలిచాయి. బ్యాంకింగ్, ఆటో రంగాల్లో కొనుగోళ్లు వెల్లువెత్తాయి. ఉదయం అంతర్జాతీయ మార్కెట్ల లోని ప్రతికూల సంకేతాల మధ్య బలహీనంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు మధ్యాహ్నానికి కోలుకున్నాయి. సెన్సెక్స్ చివరికి 257.43 పాయింట్లు పెరిగి 59,031.30 పాయింట్ల స్థిరపడగా, నిఫ్టీ 86.60 పాయింట్లు పుంజుకొని 17,577.50 పాయింట్ల వద్ద ముగిసింది. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ కంపెనీ, టాటా స్టీల్, ఎస్‌బిఐ, కోటక్ మహీంద్రా బ్యాంకు, సన్ ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్ టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టిసిఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, విప్రో, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎల్‌అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




# 3వేల మంది ఉద్యోగులకు ఫోర్డ్ ఉద్వాసన

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** లగ్జరీ కార్ మేకర్, అమెరికాకు చెందిన ఫోర్డ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులపై వేటువేసింది. దాదాపు 3 వేల మందికిపైగా ఉద్యోగులను తొలగించినట్లు అధికారికరంగా ఫోర్డ్ అధికార ప్రతినిధి తెలిపారు. ఎగ్జిక్యూటివ్ చైర్మన్ బిల్ ఫోర్డ్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ జిమ్ ఫార్లీ సంతకం చేసిన ఇ-మెయిల్ పోస్ట్ చేసిందని వాల్‌స్ట్రీట్ జర్నల్ నివేదించింది. 3వేలమంది ఉద్యోగులు, మరికొంతమంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించినట్లు ఫోర్డ్ తెలిపింది. ఈ మేరకు ఫోర్డ్ ఉద్యోగులకు అంతర్గత ఇ-మెయిల్ సమాచారం అందించింది. ఈ కోతలు ప్రధానంగా అమెరికా, కెనడా, ఇండియాలోని ఇబ్బందిని ప్రభావితం చేసింది. ఫోర్డ్‌లో చాలామంది ఉద్యోగులున్నారని, ఎలక్ట్రిక్ కొత్త సాఫ్ట్‌వేర్ వాహనాల పోర్ట్‌ఫోలియోకు మారడానికి అవసరమైన నైపుణ్యం ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకు లేదని ఫార్లే ఇటీవల చెప్పారు. 2026 నాటికి మూడు బిలియన్ డాలర్ల వార్షిక వ్యయాలను తగ్గించుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కూడా వెల్లడించడం విశేషం.

# వాణిజ్యం


# ఐటి ఉద్యోగులకు కష్టకాలమే !

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** దేశంలో రెండో అతిపెద్ద ఐటి సేవల సంస్థ ఇన్ఫోసిస్ వేతనాల విషయంలో పెద్ద బాంబు పేల్చింది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం ఉద్యోగుల జేబులపై పెను ప్రభావం చూపనుంది. జూన్ త్రైమాసికంలో కంపెనీ ఉద్యోగుల సగటు వేరియబుల్ చెల్లింపులను 70శాతానికి తగ్గించింది. ఈ విషయాన్ని కంపనీ ఉద్యోగులకు కూడా తెలియచేసింది. మార్జిన్లు తగ్గడం, ఉద్యోగుల ఖర్చులు ఎక్కువగా ఉండడంతో ఇన్ఫోసిస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విప్రో మార్జిన్లు తగ్గిపోవడం, టెక్నాలజీలో పెట్టుబడి కారణంగా ఉద్యోగుల 'వేరియబుల్ పే'ని కూడా నిలిపివేసింది. మరో ఐటి దిగ్గజం అయిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) కూడా కొంత మంది ఉద్యోగుల త్రైమాసిక వేరియబుల్ వేతనాల చెల్లింపును ఒక నెల వాయిదా వేసింది. గత నెల జూన్ త్రైమాసికంలో పెరుగుతున్న ఖర్చుల మధ్య ఇన్ఫోసిస్ నికర లాభం 3.2 శాతం పెరిగింది. అయితే ఇది కంపెనీ అంచనా వేసిన దాని కంటే తక్కువని తెలుస్తోంది. అధిక ద్రవ్యోల్బణం, ప్రపంచ వ్యాప్తంగా మాంద్యం ఆందోళనలు ఐటి కంపెనీల ఇబ్బందులను పెంచాయి. ఆర్థిక మందగమన భయాల కారణంగా అతిపెద్ద గ్లోబల్ టెక్ కంపెనీలు కూడా ఉద్యోగ నియామకాలు నిలిపివేయగా, ఖర్చులను తగ్గించుకునేందుకు ఉద్యోగుల కోతలను ప్రకటిస్తున్నాయి. గ్లోబల్ ఐటి వ్యయం మెరుగుపడిన నేపథ్యంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధి అంచనా 14-16 శాతానికి పెరిగింది. ఇది చాలా సంతృప్తికరంగా ఉందని ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పరేఖ్ గత వారం వ్యాఖ్యానించారు. అమెరికా, యూరప్ మార్కెట్లలో కంపెనీ బలంగానే ఉందని పరేఖ్ వెల్లడించారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్న నేపథ్యంలో కంపెనీ అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లు, వాటిని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు ఇన్ఫోసిస్ సిఇఒ వెల్లడించారు.



# వడ్డీల భారంతో స్టార్టప్ హ్యాండ్స్ అప్ !

**న్యూఢిల్లీ, ఆగస్టు 23:** వ్యాపార నిర్వహణ లాభసాటిగా లేకపోవడంతో మరో స్టార్టప్ సంస్థ మూతబడింది. టెక్ దిగ్గజం నందన్ నీలేకని ఇన్వెస్ట్ చేసిన షాప్‌ఎక్స్ కార్యకలాపాలు నిలిపివేసింది. బెంగళూరుకు చెందిన షాప్‌ఎక్స్ ఈ మేరకు దివాలా పిటీషన్ దాఖలు చేసింది. దివాలా (ఐబిసి) కోడ్, 2016 సెక్షన్ 10 ప్రకారం దివాలా కోసం దరఖాస్తు చేసినట్లు కంపెనీ కార్పొరేట్ మంత్రిత్వ శాఖ (ఎంసిఎ) ఫైలింగ్‌లో తెలిపింది. అత్యంత స్వల్ప మార్జిన్ల వల్ల వ్యాపార నిర్వహణ లాభసాటిగా లేనందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించింది. ఈ యేడది ఇప్పటికే ఎడ్‌టెక్ స్టార్టప్‌లు క్రెజోడాట్‌ఫన్, సూపర్ లెర్న్, ప్రోటాన్ తదితర స్టార్టప్‌లు మూతపడ్డాయి. కిరాణా స్టోర్స్, ఇతర చిన్న తరహా రిటైలర్లకు లాజిస్టిక్స్, కొనుగోళ్లపరమైన సహకారం అందించేందుకు 2014లో అమిత్ శర్మ, అపూర్వ జోయిస్ కలిసి షాప్‌ఎక్స్ ఏర్పాటు చేశారు. నందన్ నీలేకనితో పాటు ఫంగ్ స్ట్రాటెజిక్ హోల్డింగ్స్, రాజేశ్ రణావత్, కేవల్ నోరియా తదితర ఇన్వెస్టర్ల నుంచి ఈ సంస్థ 2020 నాటికి 60 మిలియన్ డాలర్లు సమీకరించింది. తీవ్రమైన పోటీతో తరచూ వ్యాపార వ్యూహాలను మార్చుకున్నప్పటికీ మార్కెట్లో నిలదొక్కుకోలేక పోయింది. నిధుల కొరత కారణంగా తీసుకున్న రుణాలను చెల్లించడంలో విఫలమైంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.